


ESTD: 1999
www.voodayam.com

# వుదయం

కరీంనగర్ | 08-03-2026 సోమవారం | సంపుటి : 14 | సంచిక :90 | SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY | రూ. 4.00 | పేజీలు : 12 | VOODAYAM Telugu DAily

Simultaneously Published from Karimnagar, Hyderabad, Adilabad, Khammam, Guntur & Warangal | Follow us on




# అద్దంలా హైదరాబాద్

## నగరాన్ని అంతర్జాతీయ స్థాయికి అభివృద్ధి చేస్తాం : మహిళా దినోత్సవ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి

- మెట్రోపాలిటన్ సిటీలు ఎదుర్కొంటున్న సమస్యలు తలెత్తకుండా చర్యలు
- ప్రమాదాలకు నివారణకు పకడ్బందీ ప్రణాళికలు
- సుప్రీంకోర్టు, జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ మార్గదర్శకాల మేరకు మూసీ పునరుద్ధరణ
- గాంధీ సరోవర్ ప్రాజెక్టుపై అనవసర రాద్ధాంతం
- ఈ ప్రాజెక్టు సమగ్ర ప్రణాళికపై ఈ నెల 13న పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- డిసెంబర్ నాటికి వందశాతం ఈవీ బస్సులు
- 2 లక్షల ఆటోలను ఈవీలుగా మార్చబోతున్నాం
- సింగల్ యూజ్ ప్లాస్టిక్ పూర్తిగా నిషేదం



**హైదరాబాద్, మార్చి 8 (వుదయం ప్రతినిధి) :**

హైదరాబాద్ నగరాన్ని ప్రపంచంలోనే మేటి నగరాలతో పోటీ పడే విధంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ప్రణాళికలు రూపొందించామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఇందుకోసం పలు కీలక అంశాలను పరిగణలోకి తీసుకున్ని ముందుకువెళ్తున్నట్లు వివరించారు. ప్రధానంగా దేశంలోని ప్రధాన మెట్రోపాలిటన్ సిటీలు ఎదుర్కొంటున్న ప్రమాదకర పరిస్థితులు సమీప భవిష్యత్తులో హైదరాబాద్‌కు తలెత్తకుండా నివారించేందుకు ప్రత్యే చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఇందులో కీలకమైన కాలుష్య నియంత్రణ కోసం ఈ ఏడాది డిసెంబర్ 9 లోపు హైదరాబాద్‌లో తిరిగే ఆర్టీసీ బస్సులను వంద శాతం ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టబోతున్నట్లు ప్రకటించారు. ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జ్యోతిరావు పూలే భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం మహిళా జర్నలిస్టులను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హైదరాబాద్‌ను కాపాడుకోవడానికి, అంతర్జాతీయ నగరంగా రాణించడానికి, దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వానికి అందరి సహకారం కావాలని కోరారు. దేశంలోని ప్రధాన మెట్రోపాలిటన్ నగరాలు ఎలాంటి ప్రమాదకర పరిస్థితులు ఎదుర్కొంటున్నాయో అందరూ తెలుసుకోవాలన్నారు. వర్షాలొస్తే ముంబయ్ అతలాకుతలమవుతోందని సీఎం తెలిపారు. ఢిల్లీ వాయు కాలుష్యంతో సతమతమవుతోందన్న సీఎం..

మిగతా 2లో..

## మహిళ అండతోనే అభివృద్ధి

### మహిళా జర్నలిస్టుల సహకారంతో రాష్ట్ర ప్రగతి

దేశ జనాభాలో 2.5 శాతం ఉన్న తెలంగాణ జీడీపీలో 5 శాతం మేరకు దోహదపడుతున్న నేపథ్యంలో 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదగాలని లక్ష్యాలను నిర్దేశించుకున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. 2047 నాటికి దేశ జీడీపీలో 10 శాతం తెలంగాణ నుంచి దోహదపడాలన్న ఆయన ఈ లక్ష్యసాధనలో మహిళలు సంపూర్ణంగా సహకరించాలన్నారు. మహిళా జర్నలిస్టులకు ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపునిస్తోందని చెప్పారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాల్లో పనిచేసే చోట మహిళలకు రక్షణ కోసం కమిటీలను ఏర్పాటు చేస్తామని సీఎం ప్రకటించారు. డెస్క్ జర్నలిస్టుల గుర్తింపు విషయంలో ఎవరికీ అన్యాయం జరగదు. మహిళలు ఆర్థికంగా ఎదిగిన కారణంగానే కొన్ని దేశాలు ఆర్థికంగా బలమైన దేశాలుగా నిలబడ్డాయని సీఎం చెప్పారు. సమాజంలో మహిళల పట్ల కొనసాగుతున్న వివక్షకు ముగింపు పలకాలంటే మహిళల శక్తిని గుర్తించి సమాన అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. మహిళల శ్రమకు తగిన గుర్తింపు లభించడం లేదన్న సీఎం... కష్టపడే వారికి గుర్తింపునివ్వాల్సిన బాధ్యత అందరిపైనా, ప్రభుత్వాలపైనా ఉందని చెప్పారు. దేశంలో అగ్రస్థానంలో తెలంగాణను నిలపాలన్న లక్ష్య సాధనలో మహిళా జర్నలిస్టుల సహకారం ఉండాలని సీఎం ఆకాంక్షించారు.. మహిళలకు ప్రాధాన్యత కలిగిన రాష్ట్రంగా తెలంగాణకు గుర్తింపు తెచ్చుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, మహమ్మద్ అజహరుద్దీన్, మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఐ అండ్ పీఆర్ కమిషనర్ సీహెచ్ ప్రియాంకతో పాటు మహిళా జర్నలిస్టులు పాల్గొన్నారు.



# యుద్ధోన్మాదం

## 9వ రోజునా ఆగని దాడులు ప్రతిదాడులు

**హైదరాబాద్, మార్చి 8 (వుదయం ప్రతినిధి) :**

పశ్చిమాసియా యుద్ధం ఇంకా పెరుగుతోంది. ఇరాన్ రాజధాని టెహరాన్‌లోని అయిల్ డిపోపై ఇజ్రాయెల్ బాంబు దాడులు జరిపింది. టెహరాన్ ఉత్తర దక్షిణ ప్రాంతాల్లో ఇజ్రాయెల్ జరిపిన దాడులు ధ్వంసధూళిని సృష్టించాయి. ఇజ్రాయెల్ దాడుల సమాచారాన్ని ఇరాన్ ప్రభుత్వ మీడియా ధ్రువపరిచింది. అలాగే ఇజ్రాయెల్ రాజధాని టెల్ అవీవ్ లో భారి పేళ్లులు సంభవించినట్టు సిబీఎస్ వార్తా సంస్థ వెల్లడించింది. ఇరాన్ తమపై కొత్త క్షిపణులు ప్రయోగించినట్లు ఇజ్రాయెల్ అంగీకరించింది. ఈ దాడిలో ముగ్గురు ఇజ్రాయెలీలు గాయపడినట్లు తెలిసింది. గల్ఫ్ దేశాలన్నింటి మీదా ఇరాన్ క్షిపణి దాడులు కొనసాగుతున్నాయి. దక్షిణ లెబనాన్‌లో జరిగిన ప్రతి దాడుల్లో జరిగిన ప్రతి దాడుల్లో ఇద్దరు ఇజ్రాయెలీలు మరణించినట్లు సమాచారం. యుద్ధం మొదలైనప్పటినుంచి ఇరాన్ లో 1205 మంది పౌరులు మరణించారు. వీరిలో 194 మంది బాలలు ఉన్నారు. ఆదివారం ఉదయం ఇరాన్ రాజధాని టెహరాన్‌లో దట్టమైన నల్లని మేఘాలు వ్యాపించాయి. ఆయిల్ నిల్వలపై దాడుల వల్ల వాతావరణంలో వ్యాపించింది.
అమెరికా స్థావరాలపై దాడుల పేరిట యూఏఈ, సౌదీ అరేబియా, కువైట్, బహ్రెయిన్ దేశాలపైనా ఇరాన్ క్షిపణులు, డ్రోన్లు ప్రయోగిస్తోంది. యుద్ధ పరిణామాల నేపథ్యంలో అక్కడ చిక్కుకుపోయిన భారత పౌరుల భద్రతపై ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ క్రమంలో ఈ నెల మొదటి వారంలో గల్ఫ్ దేశాల నుంచి 52 వేల మందికి పైగా భారతీయులు స్వదేశానికి చేరుకున్నట్లు విదేశాంగ శాఖ ప్రకటించింది. "గల్ఫ్ రీజియన్‌లోని కొన్ని ప్రాంతాల నుంచి విమానాల రాకపోకలను పాక్షికంగా పునరుద్ధరించడంతో ఈ నెల 1 నుంచి 7 మధ్యలో 52 వేల మందికిపైగా భారతీయులు స్వదేశానికి చేరుకున్నారు. వీరిలో సుమారు 32 వేల మంది భారత విమానాల్లో ప్రయాణించారు. రానున్న రోజుల్లో మరిన్ని విమాన సర్వీసులు అందుబాటులోకి రానున్నాయి. విమాన కార్యకలాపాలు ఇంకా అందుబాటులోకి రాని దేశాల్లో ఉన్న భారత పౌరులు.. స్థానిక రాయబార కార్యాలయం లేదా కాన్సులేట్‌ను సంప్రదించాలి" అని విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. విదేశాల్లోని భారత పౌరుల భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని, సాయం అవసరమైన వారందరికీ అండగా నిలిచేందుకు స్థానిక ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తున్నట్లు తెలిపింది. పశ్చిమాసియాలో ఉన్న భారత పౌరులు.. స్థానిక అధికారుల మార్గదర్శకాలను, అక్కడి భారత దౌత్య కార్యాలయాలు జారీ చేసే సలహాలను పాటించాలని విదేశాంగ శాఖ సూచించింది. ఇప్పటికే అవసరమైన అడ్వైజరీలను స్థానిక భారత ఎంబసీ, కాన్సులేట్ జారీ చేశాయని తెలిపింది. అత్యవసర సమయాల్లో హెల్ప్ లైన్ నంబర్లను సంప్రదించాలని తెలిపింది.

# దోమలపై డ్రై డే

## హైదరాబాద్ నగరంలో వారానికి ఒక్కరోజు నీటి నిల్వల తొలగింపు

- చెరువులు కాల్వల్లో ఆయిల్ బాల్స్ విడుదల చేపల లార్వా నియంత్రణ
- దోమల బెడద పై సర్కార్ తక్షణ చర్యలు
- దోమల హాట్ స్పాట్ ప్రాంతాల్లో ఫాగింగ్ నిర్వహిస్తూ దోమలను నివారించాలి
- ఎంటమాలజీ సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేయాలి
- దోమల పెంపక స్థలాల జియోటాగింగ్ చేయాలి రసాయనాలు ద్వారా దోమలను నివారించాలి: హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్, మార్చి 8 (వుదయం ప్రతినిధి) :**

హైదరాబాద్ నగరంలో ప్రతి వారం "డ్రై డే" నిర్వహిస్తూ నీటి నిల్వలు తొలగించాలని హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ ను ఆదేశించారు. టెమెఫోస్ రసాయనాల వినియోగం, చేపల ద్వారా లార్వా నియంత్రణ, చెరువులు, కాలువల్లో ఆయిల్ బాల్స్ విడుదల, హాట్‌స్పాట్ ప్రాంతాల్లో ఫాగింగ్, నిర్మాణ స్థలాలు, ఓవర్ హెడ్ ట్యాంకుల పరిశీలన చేయాలని సూచించారు. హైదరాబాద్ జిల్లా 99 రోజుల కార్యాచరణ లో ప్రధానంగా దోమల బెడద తీవ్రతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రజా ప్రతినిధులు లేవనెత్తిన అంశాలపై వెంటనే దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆధివారం అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఆయన మీడియాకు ప్రకటన విడుదల చేశారు. అందులో అధికారులకు కీలక సూచనలు చేశారు. జీహెచ్ఎంసీ ప్రాంతంలో దోమల సాంద్రతను తగ్గించేలా ఎంటమాలజికల్ సర్వైలెన్స్‌ను బలోపేతం చేయాలని ఆదేశించారు. అధిక దోమల ప్రభావిత ప్రాంతాల్లో వందశాతం జ్వరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. డెంగ్యూ,

మిగతా 2లో..

## సేంద్రియ సాగుకు ప్రోత్సాహం

- తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి సాధిస్తున్నారు
- వ్యవసాయంలో కృషి విజ్ఞాన కేంద్రాల పాత్ర కీలకం
- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్



**హైదరాబాద్, మార్చి 8 (వుదయం ప్రతినిధి) :**

సేంద్రియ వ్యవసాయం వైపు రైతులను ప్రోత్సహించడంలో కృషి విజ్ఞాన కేంద్రాలు ముఖ్య పాత్ర పోషిస్తున్నాయని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఆదివారం

మిగతా 2లో..

# 46 లక్షల మంది మహిళలకు ఆరోగ్య పరీక్షలు

- మహిళా సాధికారత దేశ అభివృద్ధికి పునాది ఇందిరమ్మ మహిళా శక్తికి సర్కార్ శ్రీకారం
- మంత్రి సీతక్కతో కలిసి.. డ్వాక్రా మహిళల హెల్త్ ప్రొఫైలింగ్ కార్యక్రమం ప్రారంభం
- వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ పోర్టల్ ఆవిష్కరణ రాష్ట్రవ్యాప్తంగా హెచ్ పీ వీ వ్యాక్సినేషన్
- ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ



**హైదరాబాద్, మార్చి 8 (వుదయం ప్రతినిధి) :**

మహిళా సాధికారత కేవలం సంక్షేమ నినాదం మాత్రమే కాదని, అది దేశ అభివృద్ధికి పునాది అని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు. ఈ లక్ష్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ మహిళా శక్తి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. మహిళా ప్రయాణికులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, గృహజ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళా శక్తికి గుర్తింపుగా ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ వంటి పథకాలను చిత్తశుద్ధితో అమలు చేస్తున్నామని తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం.. మహిళా సంఘాలకు రికార్డు స్థాయిలో రుణాలు మంజూరు చేయడంతో పాటు, సుమారు రూ.1,200 కోట్ల వడ్డీ రాయితీని అందించిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బంజారాహిల్స్‌లోని ఆదివాసీ భవన్‌లో నిర్వహించిన వేడుకల్లో మంత్రి సీతక్కతో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అక్కడ ఏర్పాటు చేసిన డయాగ్నస్టిక్, హెచ్‌పీవీ వ్యాక్సినేషన్, ఫీడింగ్ కియోస్క్ స్టాళ్లను మంత్రులు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అక్కడున్న మహిళలు, బాలికలతో ముచ్చటించి వారి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఆడిటోరియంలో మహిళల ఆరోగ్య పరీక్షలు, క్యాన్సర్ టీకాలపై రూపొందించిన షార్ట్ వీడియోస్‌ను ప్రదర్శించారు. ఉద్యోగ రీత్యా వేరే ప్రాంతాల్లో ఉండే మహిళల భద్రత, వసతి కోసం ప్రత్యేకంగా రూపొందించిన వర్కింగ్ ఉమెన్స్

మిగతా 2లో..

# 30 నెలల్లో పాలమూరు

- 2027 మార్చి నాటికి కల్వకుర్తి,నెట్టెంపాడు, భీమా,కోయిల్ సాగర్ పూర్తి
- ఉమ్మడి పాలమూరు సాగునీటి ప్రాజెక్టులపై సమీక్షలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హైదరాబాద్, మార్చి 8 (వుదయం ప్రతినిధి) :**

దక్షిణ తెలంగాణకు వరప్రదాయినీగా ఉన్న పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును వచ్చే 30నెలల్లో పూర్తి చేస్తామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నాగర్‌కర్నూల్, వికారాబాద్, నల్గొండ జిల్లాలలోని

మిగతా 2లో..

## తప్పుడు ప్రచారం మానుకోవాలి



- భయాందోళనలు సృష్టికి కాంగ్రెస్ కుట్ర
- ఆయిల్ సరఫరాకు ధోకా లేదు
- వచ్చే ఎన్నికల్లో బీజేపీ ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోదు : బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్‌రావు

హైదరాబాద్, మార్చి 8 (వుదయం ప్రతినిధి) : కాంగ్రెస్ దేశానికి అనుకూలంగా మాట్లాడకపోయినా, కనీసం ప్రజల్లో భయాందోళనలు కలిగించే

మిగతా 2లో..

# మహిళపై వివక్ష ఆగలేదు

- భర్త, తండ్రి, అన్న మహిళలను తక్కువ చేసి చూస్తున్నారు
- మగవాళ్లు ఉంటేనే మహిళలు ముందుకు వెళ్తారనడం దారుణం
- సామాజిక తెలంగాణ సాధనలో మహిళల పాత్రే కీలకం
- గివ్ హర్ స్పేస్‌తో కార్యక్రమాల నిర్వహణ
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కె. కవిత



**హైదరాబాద్, మార్చి 8 (వుదయం ప్రతినిధి) :**

మహిళా లేనిదే సృష్టి లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. తరాలు మారుతోన్న మహిళలు ఇప్పటికీ వివక్షకు గురవుతూనే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ఇంట్లో పుట్టినా అదే పరిస్థితి నెలకొందన్నారు. భర్త, తండ్రి, అన్న అంతా మహిళలను తక్కువ చేసేవారే అని అన్నారు. మగవాళ్లు ఉంటేనే మహిళలు ముందుకు వెళ్తారనడం దారుణమన్నారు. సామాజిక తెలంగాణ

మిగతా 2లో..

# అద్దంలా హైదరాబాద్





**మొదటి పేజీ తరువాయి..**

బెంగుళూరులో ట్రాఫిక్ సమస్యలు, వరదలొచ్చినప్పుడు చెన్నైలో ఏర్పడే ప్రమాదకర పరిస్థితులను గమనిస్తూనే ఉన్నామని చెప్పారు. భవిష్యత్తులో హైదరాబాద్ నివాసయోగ్యం కాని నగరంగా మారే పరిస్థితులు రావొద్దని సీఎం ఆకాంక్షించారు. ఇలాంటి పరిస్థితులు హైదరాబాద్ నగరానికి తలెత్తకూడదనే ప్రణాళికలు రూపొందించామన్నారు. హైదరాబాద్‌లో వాయు నాణ్యత (ఏక్యూఐ) ఇప్పటికే ఆరెంజ్ కేటగిరీలోకి చేరిందనీ మరింత ప్రమాదకంగా జీవించడానికి వీలులేని పరిస్థితులు తెచ్చుకోవద్దని సీఎం కోరారు.

హైదరాబాద్‌లో పేరుకుపోతోన్న చెత్త.. దోమల స్వైర విహారం.. మూసీ కాలుష్యం అత్యంత అవసరమని సీఎం అభిప్రాయపడ్డారు. అందుకు అవసరమైన కార్యాచరణ చేపట్టకుండా అది సాధ్యపడదన్నారు. నదుల్లో కాలుష్య నివారణకు ఢిల్లీలో యమునా రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు, యూపీలో గంగా నది ప్రక్షాళన, గుజరాత్‌లో సబర్మతీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టులు చేపట్టినట్టే, మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు ఎందుకు చేపట్టొద్దని సీఎం చెప్పారు. సుప్రీంకోర్టు, జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ మార్గదర్శకాల మేరకు మూసీ నదికి సంబంధించి బఫర్ జోన్ విషయంలో 2012లో నిబంధనలు రూపొందించినట్లు వివరించారు. నాలా అయితే బఫర్ జోన్ ఎంత ఉండాలి, చెరువులైతే ఎంత ఉండాలి, నదులైతే ఎంత ఉండాలన్నది ఖరారు చేశారు. ఆ మేరకు మూసీ నది వెంట నాలా అయితే 10 మీటర్లు, నదికి 50 మీటర్ల బఫర్ జోన్ ప్రాంతాల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని సీఎం ఆదేశాలు జారీ చేశారు. కాలుష్య కారక మూసీ నది పునరుజ్జీవ కార్యక్రమంలో నిర్వాసితులకు ప్రభుత్వం సరైన సహాయం అందిస్తుందన్న రేవంత్ రెడ్డి... ప్రాజెక్టును అడ్డుకోవడంకన్నా బాధ్యత కలిగిన వారంతా నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించడం, వారికి మరే ఇతర ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై ప్రభుత్వంతో చర్చించవచ్చని చురకలంటించారు.

**గాంధీ సరోవర్ పై పవర్ పాయింట్ ప్రజంటేషన్**

విపక్ష పార్టీలన్నీ కలిసి గాంధీ సరోవర్ ప్రాజెక్టు వద్ద ఒక ఆపార్ట్‌మెంట్‌పై అసవపర రాద్ధాంతం సృష్టిస్తున్నారని సీఎం ఆరోపించారు. ఏడెకరాల ప్రాంతంలో ఉన్న అపార్ట్‌మెంట్‌కు అంతే స్థలమిచ్చి, కొత్తగా నిర్మాణానికి అయ్యే ఖర్చును బ్యాంకులో డిపాజిట్ చేస్తామని నిర్వాసితులకు ముందే చెప్పామన్నారు. లేదంటే నష్టపరిహారం తీసుకుని వేరే ప్రాంతంలో కట్టుకుంటామన్నా ఇబ్బంది లేదని ప్రభుత్వం పలు ప్రత్యామ్నాయాలను సూచించిందని సీఎం అన్నారు. మూసీ రివర్ ఫ్రంట్ ఫేజ్ - 1లో గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం 5 వేల కోట్లు, 10 వేల కోట్లు వెచ్చిస్తున్నారంటూ చిలువలు పలువలు చేసి ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. గాంధీ విగ్రహం కోసం దాదాపు 70 కోట్లు, విజ్ఞాన కేంద్రం, ఆ ప్రాంత అభివృద్ధి మొత్తంగా 200 కోట్లు మాత్రమే ఖర్చవుతుందని తెలిపారు. ఈ వాస్తవాలను ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. అందుకే ఈ ప్రాజెక్టు సమగ్ర ప్రణాళికపై ఈ నెల 13న పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వబోతున్నట్లు వివరించారు.

**డిసెంబర్ లోగా ఎలక్ట్రిక్ బస్సులు**

కాలుష్య నివారణలో భాగంగా ఈ ఏడాది డిసెంబర్ 9 నాటికి హైదరాబాద్‌లో ఆర్టీసీ ద్వారా వంద శాతం ఎలక్ట్రిక్ వాహనాలను ప్రవేశపెడుతున్నట్లు సీఎం ప్రకటించారు. ప్రస్తుతం ఆర్టీసీలో 2800 బస్సులు డీజిల్‌తో నడుస్తున్నాయని చెప్పారు.. కాలుష్య నియంత్రణలో భాగంగా వాటి స్థానంలో 500 ఎలక్ట్రిక్ వాహనాలను ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించారు. డీజిల్ వాహనాలను ఓఆర్ఆర్ అవతలి ప్రాంతానికి తరలించి వాటి స్థానంలో డిసెంబర్ నాటికి నూరుశాతం ఈవీ బస్సులను ప్రవేశపెడుతామని సీఎం చెప్పారు. ఈవీ వాహనాలను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో ఈవీ వాహనాలకు జీరో పన్ను పాలసీ తెచ్చినట్లు వివరించారు. దీంతో పాటు ప్రస్తుతం నగరంలో డీజిల్, పెట్రోల్ ఇతర ఇంధన ఆధారంగా నడుస్తున్న 2 లక్షల ఈ ఆటోలను రెట్రోఫిటింగ్ కింద ఈవీలుగా మార్చాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సీఎం ప్రకటించారు. సింగల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధిస్తున్నామన్న ఆయన నగరంలో కాలుష్య కారక రెడ్, ఆరెంజ్ కేటగిరీ లోని పరిశ్రమలను నగరం అవతలి వైపునకు తరలిస్తున్నట్లు వివరించారు.

# 30 నెలల్లో పాలమూరు



**మొదటి పేజీ తరువాయి..**

కరువు పీడిత, మెట్ట ప్రాంతాలను సస్యశ్యామలం చేస్తూ 12.30లక్షల ఎకరాలకు సాగునీరందించి తీరుతామన్నారు. వచ్చే ఏడాది మార్చి ఆఖరికి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పరిధిలోని కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, కోయిల్ సాగర్ ప్రాజెక్టులను పూర్తి చేసి సాగు,తాగు నీరు అందిస్తామని ఆయన పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల పురోగతిపై ఆదివారం ఆ జిల్లాకు చెందిన సహచర మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నిర్మాణంలో ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయించిందని చెప్పారు. కల్వకుర్తి ప్రాజెక్టుకు రూ. 909 కోట్లు,నెట్టెంపాడు కు రూ. 252 కోట్లు, భీమాకు రూ.200 కోట్లు,కోయిల్‌సాగర్ కు రూ.185 కోట్లు కేటాయించినట్లు వివరించారు. అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్మాణంలో ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ, పునరావాస పనులకు, భూసేకరణకు ప్రాధాన్యత ఇస్తూ ఈ ఏడాది జూన్ 2 నాటికి రూ .5వేల కోట్లు విడుదల చేయాలని నిర్ణయించినట్లు ఆయన వెల్లడించారు.

**బీఆర్ఎస్ హయాంలో ప్రాజెక్టులు నిర్లక్ష్యం**

ఉమ్మడి పాలమూరులోని సాగునీటి ప్రాజెక్టులు గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురయ్యాయని మంత్రి విమర్శించారు. పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లో ఆఫ్‌టేక్ పాయింట్‌ను జూరాల నుంచి శ్రీశైలానికి మార్చడంతో లిఫ్ట్ ఖర్చులు పెరిగి రాష్ట్రానికి నష్టం కలిగిందన్నారు. ఇదే తరహాలో కాళేశ్వరం లిఫ్ట్ ఎత్తిపోతల పథకాన్ని తుమ్మిడి హట్టి నుంచి మేడిగడ్డకు మార్పుతో తెలంగాణ రైతులకు అన్యాయం జరిగిందన్నారు. రైతులకు వాగ్దానం చేసిన సాగునీటి ప్రయోజనాలను అందించడానికి ఈ ప్రాజెక్టులకు అవసరమైన నిధులను ప్రభుత్వం కేటాయిస్తుందని తెలిపారు. అన్ని చర్యలు చట్టబద్ధంగా, పారదర్శకంగా ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. కృష్ణా పరివాహక ప్రాంతంలోని రైతులకు నీటి సరఫరా, అధిక దిగుబడులు, ప్రత్యక్ష ఆర్థిక మద్దతు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

**సాగు ప్రాజెక్టులపై అసత్య ప్రచారం**

సాగు ప్రాజెక్టులపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందని మంత్రి మండిపడ్డారు. పాలమూరు -రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.35,200 కోట్ల పరిపాలన అనుమతి తీసుకున్నప్పటికీ, సుమారు రూ.27వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసి పనులను నిర్లక్ష్యంగా వదిలేసిందని విమర్శించారు. 2023 సెప్టెంబర్‌లో ఈ ప్రాజెక్టులో ఒక పంపును కేవలం ఒక గంట మాత్రమే నడిపి, ఒక్క ఎకరానికి కూడా సమర్థంగా నీరు అందించలేకపోయారన్నారు. ప్రస్తుతం సవరించిన అంచనాల ప్రకారం ఈ ప్రాజెక్టు వ్యయం సుమారు రూ.55,000 కోట్లుగా అంచనా వేస్తున్నట్లు తెలిపారు. డిస్ట్రిబ్యూటరీ నెట్‌వర్క్ నిర్మాణ వ్యయం కలిపితే మొత్తం వ్యయం రూ.80,000 కోట్ల వరకు పెరిగే అవకాశం ఉందని చెప్పారు. అయినప్పటికీ ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. 2023 డిసెంబర్ 7 నుంచి ఇప్పటివరకు పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌పై రూ.7161 కోట్లు ఖర్చు చేసినట్లు ఆయన తెలిపారు. ఇందులో ప్రాజెక్టు పనులకు రూ.6718 కోట్లు, భూసేకరణకు రూ.284.71 కోట్లు, పునరావాసానికి రూ.63.65 కోట్లు, ఇతర ఖర్చులకు రూ.94 కోట్లు వినియోగించినట్లు వెల్లడించారు.

**జూరాల ప్రాజెక్టు డీసిల్టింగ్**

జూరాల (ప్రియదర్శిని జూరాల) ప్రాజెక్టులో వెంటనే డీసిల్టింగ్ పనులు ప్రారంభించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నీటిపారుదల అధికారులకు సూచించారు. ఈ ప్రాజెక్టు రూపకల్పన సమయంలో దాని స్థూల నిల్వ సామర్థ్యం 11.94 టీఎంసీలుగా ఉండగా, మట్టిపోరులు పేరుకుపోవడంతో ప్రస్తుతం ప్రభావవంతమైన సామర్థ్యం సుమారు 9 టీఎంసీలకు తగ్గిందని తెలిపారు. 1995లో ప్రారంభమైన ఈ ప్రాజెక్టులో గత మూడు దశాబ్దాలుగా సహజంగా పేరుకుపోయిన మట్టి కారణంగా ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రాజెక్టు నుంచి తవ్వి తీసే ఇసుకను గోదావరి పరివాహక ప్రాంతంలోని ప్రాజెక్టు పనులకు ఉపయోగించే అవకాశాన్ని కూడా పరిశీలించాలని సూచించారు.

**కృష్ణాపై హక్కులు సాధించుకుంటాం**

తెలంగాణకు కృష్ణా నదిపై ఉన్న హక్కులను సాధించుకోవడం ద్వారా పూర్తిగా వినియోగించుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో కృష్ణా పరివాహక ప్రాంతంలో వ్యవసాయరంగంలో రికార్డు స్థాయి పురోగతి సాధించామని తెలిపారు. గత ఖరీఫ్ సీజన్‌లో 148.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి నమోదు కాగా, కనీస మద్దతు ధర కొనుగోలు ద్వారా సుమారు 72 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో సుమారు రూ.20,000 కోట్లు జమ చేసినట్లు మంత్రి తెలిపారు. ఈ సమీక్షలో నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యా దాస్ నాథ్,ప్రధాన కార్యదర్శి ఈ. శ్రీధర్,ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్,సహాయ కార్యదర్శి కే. శ్రీనివాస్ తో సహా నీటిపారుదల శాఖా ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## మండలి భవనాన్ని ప్రారంభించిన సీఎం

**హైదరాబాద్, మార్చి 8 (వుదయం ప్రతినిధి)** : చారిత్రక శాసనసభ ప్రాంగణంలో పునరుద్ధరించిన శాసనమండలి భవనాన్నిసీఎం రేవంత్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , శాసనసభ స్పీకర్ ప్రసాద్ కుమార్, మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో పాటు మంత్రులతో కలిసి మండలి భవనాన్ని ప్రారంభించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, జూపల్లి కృష్ణా రావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, మహమ్మద్ అజహరుద్దీన్ తో పాటు ప్రభుత్వ సలహాదారులు, పలువురు ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. అలాగే మండలిలో ముఖ్యమంత్రి కార్యాలయంలో రేవంత్ రెడ్డి పూజ నిర్వహించారు.



## 46 లక్షల మంది మహిళలకు ఆరోగ్య పరీక్షలు

**మొదటి పేజీ తరువాయి..**



హాస్టల్ ఆన్‌లైన్ బుకింగ్ పోర్టల్‌ను, సెర్ప్ గతేడాది సాధించిన విజయాలకు సంబంధించిన బుక్‌లెట్‌ను ఆవిష్కరించిన మంత్రులు.. ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళా సంఘాల సభ్యులను సన్మానించారు ఈ సందర్భంగా మంత్రి దామోదర మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా, ఆరోగ్యంగా బలంగా ఉండాలనే ఉద్దేశంతో వారి కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా డ్వాక్రా మహిళల కోసం ఉచిత హెల్త్ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. రాష్ట్రంలోని 32 జిల్లాల్లో ఉన్న 4.37 లక్షల స్వయం సహాయక సంఘాల్లోని దాదాపు 46 లక్షల మంది మహిళలకు సమగ్ర ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తామని మంత్రి వెల్లడించారు. సెర్ప్ సహకారంతో మహిళలను సమీప పీహెచ్‌సీలకు తీసుకెళ్లి బీపీ, షుగర్, థైరాయిడ్ వంటి 30 రకాల కీలక పరీక్షలు ఉచితంగా చేయిస్తున్నామన్నారు. ఆరోగ్య పరీక్షల అనంతరం ప్రతి మహిళకు క్యూఆర్ కోడ్‌తో కూడిన డిజిటల్ హెల్త్ రికార్డును సృష్టించి, ఈహెచ్ఎంఐఎస్ పోర్టల్‌లో భద్రపరుస్తారని మంత్రి వెల్లడించారు. దీంతో భవిష్యత్తులో వారి ఆరోగ్య సమస్యలను సులభంగా గుర్తించి చికిత్స అందించవచ్చని వివరించారు. దేశంలో మహిళల్లో రొమ్ము క్యాన్సర్ తర్వాత అత్యధికంగా వేధిస్తున్న సర్వైకల్ (గర్భాశయ ముఖ ద్వార) క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయని మంత్రి తెలిపారు. తెలంగాణలో ఏటా సుమారు 3,200 సర్వికల్ క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయనీ దీని నివారణకు హెచ్‌పీవీ టీకా పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. 14 ఏళ్లు నిండిన సుమారు 4లక్షల మంది బాలికలకు ఈ టీకా వేయనున్నట్లు వివరించారు. బయట మార్కెట్లో రూ.3 వేల నుంచి రూ.4 వేల విలువ చేసే గార్డాసిల్4 టీకాను ప్రభుత్వ ఆస్పత్రుల్లో కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఉచితంగా అందిస్తున్నట్లు ప్రకటించారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు దృష్ట్యా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంజయ్ కుమార్, ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తూ, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ సంగీత సత్యనారాయణ, మహిళా శిశు సంక్షేమ శాఖ సెక్రటరీ అనితా రామచంద్రన్, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి, వైద్యాధికారులు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## దోమలపై డ్రై డే

**మొదటి పేజీ తరువాయి..**

మలేరియా వంటి వ్యాధుల్లో రాకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తెలిపారు. గత మూడేళ్ల డేటా ఆధారంగా అధిక దోమల ప్రభావిత ప్రాంతాల్లో వచ్చిన వ్యాధుల ఆధారంగా వార్డులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా గుర్తించి అక్కడ ప్రాథమిక లార్వా సర్వేలు నిర్వహించి దోమల సాంద్రతను నియంత్రణ స్థాయిలో ఉంచాలని పేర్కొన్నారు.గత 12 నెలల డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా కేసుల లైన్ లిస్టింగ్ చేసి ప్రధాన ప్రాంతాలైన పాఠశాలలు, నిర్మాణ స్థలాలు, నీటి నిల్వ ప్రాంతాలు, స్లమ్ ప్రాంతాలను గుర్తించి వార్డ్ వారీగా మైక్రో ప్లాన్ సిద్ధం చేయాలని సూచించారు. ఫీల్డ్ సిబ్బందికి ఫాగింగ్, ఐఆర్ఎస్ షెడ్యూల్ నిర్వహించాలన్నారు. అధిక ప్రమాద ప్రాంతాల్లో ఫీవర్ క్యాంపులు నిర్వహణ చేయాలని ఆదేశించిన మంత్రి... రెండు రోజులకు మించి జ్వరం ఉంటే తప్పనిసరిగా పరీక్షలు నిర్వహించాలన్నారు. ఐడీఎస్పీ ద్వారా ప్రతిరోజూ తనకు నివేదికలు అందించాలన్నారు. లార్వా సర్వేలు మళ్లీ నిర్వహించి ప్రాథమిక సర్వేతో పోల్చి మలేరియా ప్రాంతాల్లో ఇండోర్ రెసిడ్యువల్ స్ప్రే చేయాలన్నారు. వారానికొకసారి ఎంటమాలజీ నివేదికలు అందించాలన్నారు. ప్రజల సహకారంతో నీటి తొట్లు తొలగింపు కార్యక్రమాలు చేపట్టాలని, పెద్ద స్థాయిలో ఫాగింగ్ చర్యలు చేపట్టాలన్నారు. ప్రజల భాగస్వామ్యం,పాఠశాలల్లో ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు, ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్‌లు - కాంట్రాక్టర్లు, వాటర్ వర్క్స్ విభాగం సహకారం తీసుకోవాలన్నారు. ప్రతి ఆదివారం “10 నిమిషాలు దోమల నివారణకు” మీడియా ప్రచారం నిర్వహించాలన్నారు. హాట్ స్పాట్ ప్రాంతాల్లో ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగిస్తూ దోమల పెంపక స్థలాలను జియో ట్యాగింగ్ చేయడం, లార్వా సాంద్రత మ్యాపింగ్ ద్వారా పరిస్థితులను నిరంతరం సమీక్ష చేయాలని తెలిపారు. ప్రజలు తమ ఇళ్లలో, పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవడం ద్వారా దోమల నియంత్రణలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# సేంద్రియ సాగుకు ప్రోత్సాహం

**మొదటి పేజీ తరువాయి..**




మెదక్ జిల్లా కౌడిపల్లి మండలంలోని తునికిలోని ఏకలవ్య గ్రామీణ వికాస ఫౌండేషన్ కృషి విజ్ఞాన కేంద్రం(కేవీకే) లో ఫుడ్ ప్రాసెసింగ్ ల్యాబ్, రైతు వసతి గృహాన్ని మెదక్ ఎంపీ రఘునందన్ రావుతో కలిసి ప్రారంభించారు. ల్యాబ్‌లోని పరికరాల పనితీరును తెలుసుకుని, కేవీకేలో ఏర్పాటు చేసిన సేంద్రియ వ్యవసాయ పంటల ప్రదర్శనలు, ఉత్పత్తుల ఎగ్జిబిషన్‌ను పరిశీలించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ రైతుల కోసం కేంద్రం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. రైతులకు సాంకేతిక పరిజ్ఞానం అందించడంలో కేవీకేలు కీలకంగా పనిచేస్తున్నాయని చెప్పారు. రైతుల సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ ముందుండే సంస్థగా కృషి విజ్ఞాన కేంద్రం నిలుస్తోందని తెలిపారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి సాధించే విధానాలను రైతులకు పరిచయం చేస్తున్నారని పేర్కొన్నారు. రైతు కూలీల కొరతను దృష్టిలో పెట్టుకొని డ్రోన్ సాంకేతికతను వ్యవసాయంలో వినియోగిస్తున్నారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కిసాన్ సమ్మాన్ నిధి, భూసార పరీక్షలు, కిసాన్ క్రెడిట్ కార్డులు వంటి పథకాలను అమలు చేస్తోందన్నారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయాలన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లక్ష్యం నెరవేరుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

**సేంద్రియ వ్యవసాయం అవసరం***

మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ మెదక్ జిల్లా మెతుకుసీమగా ప్రసిద్ధి చెందినదని గుర్తు చేశారు. ప్రకృతిని కాపాడుకోవాలంటే సేంద్రియ వ్యవసాయం వైపు రైతులు మళ్లాలని సూచించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలని ప్రజలను కోరారు. ఇంటి వద్దే బయోగ్యాస్ ఉత్పత్తి చేసి వినియోగించుకోవాలని సూచించారు.

**వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత**

భారత వ్యవసాయ పరిశోధనా మండలి డైరెక్టర్ జనరల్ డాక్టర్ మంగీలాల్ జాట్ మాట్లాడుతూ.. వికసిత్ భారత్ లక్ష్య సాధనలో వ్యవసాయ రంగానికి కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. వ్యవసాయంలో సాంకేతికతను గ్రామీణ స్థాయికి తీసుకెళ్లడం అవసరమని పేర్కొన్నారు. అఖిల భారతీయ కార్యవర్గ సభ్యుడు భాగయ్య మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు. సేంద్రియ వ్యవసాయం ద్వారా రైతుల ఆరోగ్యం, ఆదాయం రెండూ మెరుగుపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో , అఖిల భారతీయ కార్యవర్గ సభ్యుడు భాగయ్య, మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, కేవీకే సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ సంబాజీ దత్తాత్రే వల్కర్, ఏవో దేవ్‌కుమార్, కౌడిపల్లి వ్యవసాయ అధికారి స్వప్న, టాటా కెమికల్స్ ముంబై ప్రతినిధి రాజీవ్ రత్న, అటారిఎక్స్ హైదరాబాద్ శాస్త్రవేత్తలు భాస్కరన్, ఏఆర్ రెడ్డి, సి. మల్లారెడ్డి, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# మహిళలపై వివక్ష ఆగలేదు

**మొదటి పేజీ తరువాయి..**

సాధనలో మహిళల పాత్రే కీలకమని చెప్పారు. మహిళలు లేకుండా ఆ ఉద్యమమే లేదన్నారు. వయసుతో సంబంధం లేకుండా మహిళలు రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం హైదరాబాద్ లోని తెలంగాణ జాగృతి ప్రధాన కార్యాలయంలో ఆమె మహిళలతో కలిసి కవిత కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా గివ్ హర్ స్పేస్ పోస్టర్‌ను విడుదల చేసి మాట్లాడారు. మహిళ దినోత్సవం రోజే కాదు.. ప్రతి రోజు మహిళలను గౌరవించేలా పరిస్థితులు మారాలని చెప్పారు. ప్రొ.జయశంకర్, మాజీ సీఎం కేసీఆర్ లాంటి వాళ్లు ఈ నేలపై నడిచారంటే అందుకు వాళ్ల తల్లులే కారణమని చెప్పారు. పెద్ద ఇల్లు, చిన్న ఇల్లు, పెద్ద కులం, చిన్న కులం కాదు. మహిళలమంతా ఒక్కటే కులం అని కవిత అన్నారు. ఇల్లు, స్కూల్, హాస్పిటల్ ఏదీ నడవాలన్న మహిళలు ఉండాల్సిందేనని తేల్చి చెప్పారు. ఆధిపత్యం అనేది ఏ రూపంలో ఉన్న సరే మహిళలు సహించవద్దని పిలుపునిచ్చారు. సామాజిక, పురుషాధిక్యతను ఎట్టి పరిస్థితుల్లో సహించే ప్రసక్తే ఉండొద్దని అభిప్రాయపడ్డారు. వంటింటికి మహారాణి మహిళలే అంటారనీ కానీ వంటింటి పాత్రలపై కూడా పురుషుల పేర్లే ఉంటాయన్నారు.

**‘స్టాండ్ విత్ హర్’తో సీఎం అవమానించారు**

సీఎం రేవంత్ రెడ్డి‘స్టాండ్ విత్ హర్’అనే కార్యక్రమంతో మహిళలను అవమానించారని కవిత విమర్శించారు. మగవాళ్లు ఉంటేనే మహిళలు ముందుకు వెళ్తారనేలా కార్యక్రమం చేయటాన్ని ఖండిస్తున్నామని చెప్పారు. స్టాండ్ విత్ హర్’కాదు.‘గివ్ హర్ స్పేస్’అనేది జాగృతి నినాదం అన్నారు. ఆడవాళ్లు ఎక్సర్ సైజ్, ఎడ్యుకేషన్, ఎంప్లాయి మెంట్ అనే మూడు "ఈ" లను ఫాలో అవ్వాలి అని సూచించారు. మహిళల భద్రత ప్రభుత్వాల బాధ్యత అన్న కవిత.. అది మీరు వేసే భిక్ష కాదనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో మహిళలపై క్రైమ్ రేటు 22 శాతం పెరిగిందని కవిత ఆవేదన వ్యక్తం చేశారు.




# తప్పుడు ప్రచారం మానుకోవాలి

**మొదటి పేజీ తరువాయి..**

తప్పుడు ప్రచారం మానుకోవాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్‌రావు సూచించారు. దేశ రాష్ట్రపతిని గౌరవించకుండా, ప్రోటోకాల్ పాటించకుండా ఆ పార్టీ వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ప్రస్తుతం ఇరాన్-ఇజ్రాయిల్ యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ దేశ ప్రజల్లో అనవసరమైన భయాందోళనలు సృష్టించే ప్రయత్నం చేస్తోందని కాంగ్రెస్ పై మండిపడ్డారు. చైనాతో రహస్య ఒప్పందాలు చేసింది కాంగ్రెస్ పార్టీనేని అటువంటి చర్యలు వారి ఉద్దేశాలపై అనుమానాలు కలిగిస్తున్నాయన్నారు. మహేశ్వరం నియోజకవర్గం నుంచి ఇతర పార్టీలకు చెందిన వందలాది కార్యకర్తలు ఆదివారం నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడారు. 2012లో ఇరాన్ భారత్‌కు ఆయిల్ సరఫరా నిలిపివేసిందని 2005లో యూపీఏ ప్రభుత్వం ఇంటర్నేషనల్ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీలో ఇరాన్‌కు వ్యతిరేకంగా ఓటు వేయడమే కారణమన్నారు. ఆ నిర్ణయం భారత్-ఇరాన్ సంబంధాలను దెబ్బతీసి క్రూడ్ ఆయిల్ దిగుమతులు తీవ్రంగా ప్రభావితమయ్యాయని చెప్పారు. 2012-13లో ఇరాన్‌పై ఆంక్షలు విధించిన తర్వాత భారత్‌కు వచ్చే ఆయిల్ దిగుమతులు సుమారు 26.5 శాతం వరకు పడిపోయాయన్నారు.ఇంధనం విషయంలో ప్రస్తుతం దేశంలో నెలకొన్న అనిశ్చితికి పూర్తి బాధ్యత యూపీఏ ప్రభుత్వానిదే అన్నారు. ఇప్పుడు అదే కాంగ్రెస్ నాయకులు ఇరాన్‌కు అనుకూలంగా మాట్లాడుతున్నట్లు నటిస్తూ, దేశంలో చమురు కొరత ఉందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. యూపీఏ హయాంలో భారత్ కేవలం 16 దేశాల నుంచి మాత్రమే ఆయిల్ దిగుమతి చేసుకునేదన్నారు. మోడీ ప్రధానిగా అధికారం చేపట్టిన తర్వాత ఆ సంఖ్యను 40 దేశాలకు పెరిగిందన్నారు. ఇరాన్, ఇజ్రాయిల్ అమెరికా దేశాల మధ్య యుద్ధంతో మహిళలకు గ్యాస్ సిలిండర్ ధరలపై ఎటువంటి ప్రభావం ఉండబోదని రాంచందర్ రావు స్పష్టం చేశారు. దేశంలో తగినంత బఫర్ స్టాక్ ఉందని ఇంపోర్ట్ కవరేజ్ కూడా పెరిగిందన్నారు. తెలంగాణలో ఖజానా ఖాళీ అయిందంటూ ప్రతిరోజూ కథలు చెబుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం, అదే సమయంలో ప్రజల ధనంతో ఇతర రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారం చేయడం సరికాదన్నారు. కేరళలో జరుగుతున్న ఎన్నికల ప్రచారం కోసం రూ. కోట్ల ప్రజాధనాన్ని దుబారా చేస్తున్నారని మండిపడ్డారు. ఆరు గ్యారెంటీల అమలులో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ , కేరళలో మాత్రం ఆర్భాట ప్రచారం చేయడం తెలంగాణ ప్రజలను అవమానించే చర్యగా ఉందన్నారు. వచ్చే ఏ ఎన్నికల్లోనూ బీజేపీ ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోదని రాంచందర్ రావు స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని పేర్కొన్నారు.



# మాదిగ కులాన్ని సీఎం విస్మరిస్తున్నారు

- పార్లమెంట్ లో అడుగుపెట్టొద్దనే వారికి టిక్కెట్లు ఇవ్వడం లేదు
- అసెంబ్లీ, మండలిలోనూ వివక్ష చూపుతున్నారు
- వంద కార్పొరేషన్లు ఉంటే మాదిగలకు ఒక్కటే ఇచ్చారు
- అపాయింట్ మెంట్ కోసం 200 సార్లు పోన్ చేసినా స్పందించడం లేదు
- సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి మోత్కుపల్లి ఆరోపణలు

**హైదరాబాద్, మార్చి 8 (వుదయం ప్రతినిధి) :**

మాదిగ కులాన్ని రేవంత్ రెడ్డి పట్టించుకోవడం లేదని మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ లో మాదిగలు అడుగు పెట్టవద్దనే వారికి టికెట్లు ఇవ్వలేదని ఆరోపించారు. రాజ్యసభ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీగా సరైన అవకాశం ఇవ్వకుండా మాదిగలు చట్టసభల్లో అడుగే పెట్టవద్దన్నట్లు ప్రభుత్వం వ్యవహరిస్తోందని మండిపడ్డారు. వందల కార్పొరేషన్లు వేస్తే అందులో మాదిగలకు ఒక్కటే ఇచ్చారన్నారన్నారు. మా సమస్యలు పరిష్కరించకుండా మనం కలిసి ఉన్నాం కలిసి దావత్ లు చేసుకుందాం అంటే దానితో ఎవరికి సంతోషం అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డిపై మాకు ఎలాంటి కోపం లేదని కానీ మా సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఆదివారం ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మోత్కుపల్లి.. సీఎం రేవంత్ రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక నేను 200 సార్లు ఫోన్ చేసినా ఆయన తనకు అపాయింట్మెంట్ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు సార్లు ఎమ్మెల్యేగా, ఎన్టీఆర్ కేబినెట్‌లోనే మంత్రిగా చేసిన తాను తన జాతి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్దామంటే తనకు అవకాశం ఇవ్వడం లేదన్నారు. ఎస్సీ వర్గీకరణ వర్గీకరణ కోసం అమరులైన వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం కోసం అడుగుదామని ప్రయత్నిస్తే అపాయింట్ మెంట్ ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదెకరాల భూమి ఇస్తే మాదిగ భవనం నిర్మించుకుంటామన్నారు. ఇటీవల మాదిగ ఎంప్లాయిస్ కో ఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు చేసిన కృతజ్ఞత కమిటీకి తనకు ఆహ్వానించలేదన్నారు. సీఎం పిలవడం లేదు కాబట్టి నిర్వాహకులు కూడా తనను పిలవలేదేమో అని అనుమానం వ్యక్తం చేశారు. తాను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నానని మోత్కుపల్లి గుర్తు చేశారు. ఎంత కాలం సీఎం పదవిలో ఉంటావో ఉండు నిన్ను మా భుజాన మోస్తామని రేవంత్ రెడ్డితో తాను చెప్పానన్నారు. అయినా ఏం పాపం చేశానో తెలియదు వందల సార్లు ఫోన్ చేసినా తనకు అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది చాలా బాధాకరం అన్నారు. రాజ్యాధికారం కోసం మాదిగలు సంఘటితం కావాల్సిన అవసరం ఉందనే ఉద్దేశ్యంతో మాదిగ మహాశక్తి సంస్థను ప్రారంభించినట్లు మోత్కుపల్లి వెల్లడించారు. ఇది రాజకీయ పార్టీ కాదన్న ఆయన కేవలం జాతి ప్రయోజనాల కోసమే అది పని చేస్తుందన్నారు. రాజకీయంగా మాదిగల వద్ద ఓట్లు ఉన్నాయనీ వీటిని సరిగా వాడుకుంటే అధికారంలో ఎవరినైనా ఉంచవచ్చు లేదా దించవచ్చు అన్నారు. మాదిగ మహాశక్తి డిసిషన్ మేకర్‌గా ఉండబోతోందన్నారు. చట్టసభల్లో మా హక్కులను తొలగించి అందరం కలిసి ఉంటామనడం ఏంటని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి తన జీవితంలో చేసిన ఒకే ఒక్క మంచి పని వర్గీకరణ అన్నారు. ఈ నిర్ణయంతో రేవంత్ రెడ్డిపై నాకున్న అభిప్రాయాన్ని మార్చుకుని కాంగ్రెస్ పార్టీకి మాదిగ జాతిని అనుకూలంగా చేయడం కోసం ఈ ఎంఎంఎస్ పెట్టానన్నారు. రేవంత్ రెడ్డి విషయంలో నేను పాజిటివ్ గానే ఉన్నానని కానీ నేను నెగిటివ్ అయ్యేలా ఆయనే చేసుకుంటున్నారని అన్నారు.



# జాతీయం-అంతర్జాతీయం

## ప్రొటోకాల్ ఉల్లంఘనపై కేంద్రం సీరియస్

**వివరణ ఇవ్వాలని ఆదేశం**



**వుదయం డెస్క్:**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటనలో ప్రొటోకాల్ పాటించకపోవడంపై కేంద్ర ప్రభుత్వం, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం మధ్య వివాదం కొనసాగుతోంది. ప్రొటోకాల్ ఉల్లంఘనకు సంబంధించి పూర్తి వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్రం ఆదేశించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందిని చక్రవర్తికి కేంద్ర హోం కార్యదర్శి గోవింద్ మోహన్ లేఖ రాశారు. అందులో కేంద్రం కొన్ని అంశాలను ప్రస్తావించింది. రాష్ట్రపతికి స్వాగతం పలికేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రధాన కార్యదర్శి, పోలీస్ డైరెక్టర్ జనరల్ ఎందుకు హాజరు కాలేదు? రాష్ట్రపతి కోసం ఏర్పాటు చేసిన వాష్ రూమ్‌లో నీళ్లు లేవు.

రాష్ట్రపతి కాన్వాయ్ వెళ్లే దారి చెత్తతో నిండిపోయింది. డార్జిలింగ్ జిల్లా మేజిస్ట్రేట్, సిలిగుడి పోలీస్ కమిషనర్, అదనపు జిల్లా మేజిస్ట్రేట్‌ను బాధ్యులుగా పేర్కొంటూ.. వారిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో తెలియజేయండి.

దీనికి సంబంధించి ఆదివారం సాయంత్రం 5 గంటల వరకు పశ్చిమ బెంగాల్‌కు కేంద్ర ప్రభుత్వం సమయం ఇచ్చింది. అంతర్జాతీయ సంతాల్ సదస్సులో పాల్గొనేందుకు రాష్ట్రపతి ముర్ము శనివారం పశ్చిమ బెంగాల్ వెళ్లారు. అయితే ఆ సదస్సుకు ప్రభుత్వం అనుమతి నిరాకరించడంతో.. చివరి నిమిషంలో మరోచోటికి మార్చారు. దీంతో కొద్దిమంది ప్రతినిధులు మాత్రమే అక్కడికి వచ్చారు. ప్రొటోకాల్ ప్రకారం రాష్ట్రపతిని స్వాగతించేందుకు సీఎం, మంత్రులు రావాల్సి ఉండగా రాలేదు. దీనిపై రాష్ట్రపతి అసహనం వ్యక్తం చేశారు. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం అన్ని హద్దులు దాటిందంటూ ప్రధాని నరేంద్ర మోదీ ఈ వ్యవహారంపై ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే.

## స్వదేశానికి 52 వేల మంది భారతీయులు

**వుదయం డెస్క్:**

అమెరికా, ఇజ్రాయెల్ దాడులు.. ఇరాన్ ప్రతిదాడులతో పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అమెరికా స్థావరాలపై దాడుల పేరిట యూఏఈ, సౌదీ అరేబియా, కువైట్, బహ్రెయిన్ దేశాలపైనా ఇరాన్ క్షిపణులు, డ్రోన్లు ప్రయోగిస్తోంది. దీంతో గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్న, యుద్ధ పరిణామాల నేపథ్యంలో అక్కడ చిక్కుకుపోయిన భారత పౌరుల భద్రతపై ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ క్రమంలో ఈ నెల మొదటి వారంలో గల్ఫ్ దేశాల నుంచి 52 వేల మందికిపైగా భారతీయులు స్వదేశానికి చేరుకున్నట్లు విదేశాంగ శాఖ ప్రకటించింది. పశ్చిమాసియాలోని పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపింది.



"గల్ఫ్ రీజియన్‌లోని కొన్ని ప్రాంతాల నుంచి విమానాల రాకపోకలను పాక్షికంగా పునరుద్ధరించడంతో ఈ నెల 1 నుంచి 7 మధ్యలో 52 వేల మందికిపైగా భారతీయులు స్వదేశానికి చేరుకున్నారు. వీరిలో సుమారు 32 వేల మంది భారత విమానాల్లో ప్రయాణించారు. రానున్న రోజుల్లో మరిన్ని విమాన సర్వీసులు అందుబాటులోకి రానున్నాయి. విమాన కార్యకలాపాలు ఇంకా అందుబాటులోకి రాని దేశాల్లో ఉన్న భారత పౌరులు.. స్థానిక రాయబార కార్యాలయం లేదా కాన్సులేట్‌ను సంప్రదించాలి" అని విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. విదేశాల్లోని భారత పౌరుల భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని, సాయం అవసరమైన వారందరికీ అండగా నిలిచేందుకు స్థానిక ప్రభుత్వాలతో కలసి పనిచేస్తున్నట్లు తెలిపింది. పశ్చిమాసియాలో ఉన్న భారత పౌరులు.. స్థానిక అధికారుల మార్గదర్శకాలను, అక్కడి భారత దౌత్య కార్యాలయాలు జారీ చేసే సలహాలను పాటించాలని విదేశాంగ శాఖ సూచించింది. ఇప్పటికే అవసరమైన అడ్వైజరీలను స్థానిక భారత ఎంబసీ, కాన్సులేట్ జారీ చేశాయని తెలిపింది. అత్యవసర సమయాల్లో హెల్ప్ లైన్ నంబర్లను సంప్రదించాలని తెలిపింది. అదే విధంగా విదేశాంగ శాఖ కార్యాలయంలో ఓ ప్రత్యేక కంట్రోల్ రూంను ఏర్పాటు చేసినట్లు తెలిపింది.

**సంప్రదించాల్సిన నంబర్లు**
1800118797 (టోల్ ఫ్రీ)
+91 11 2301 2113
+91 11 2301 4104
+91 11 2301 7905

## బెంగాల్ ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారు: ప్రధాని మోదీ

**వుదయం డెస్క్:**



రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పర్యటనలో ప్రొటోకాల్ పాటించకపోవడంపై కేంద్ర ప్రభుత్వం, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం మధ్య వివాదం కొనసాగుతోంది. ఈ విషయంపై ప్రధాని మోదీ స్పందిస్తూ.. టీఎంసీ పై మండిపడ్డారు. రాష్ట్రపతి ముర్ము బెంగాల్‌కు వెళ్తే సత్కరించడానికి బదులు..ఆమె పాల్గొనే కార్యక్రమానికి అక్కడి ప్రభుత్వం అనుమతివ్వలేదన్నారు. ఇటువంటి చర్యలతో మమత ప్రభుత్వం రాష్ట్రపతిని మాత్రమే కాకుండా భారత రాజ్యాంగాన్ని కూడా అవమానించిందని అన్నారు.

ద్రౌపదీ ముర్ము ఎంతో కష్టపడి దేశంలోని అత్యున్నత స్థానానికి ఎదిగారని మోదీ పేర్కొన్నారు. మురికి రాజకీయాలు చేసే తృణమూల్‌కు బెంగాల్ ప్రజలు త్వరలోనే తగిన బుద్ధి చెబుతారన్నారు. త్వరలో జరగనున్న బెంగాల్ ఎన్నికల్లో విజయం సాధించేది భాజపానేనని ధీమా వ్యక్తం చేశారు.

## అధిష్ఠానం చెబితే సీఎం కుర్చీ నుంచి దిగిపోతా

**కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్పష్టీకరణ**



**వుదయం డెస్క్:**

ఉగాది తరువాత కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు ఉంటుందని కొనసాగుతున్న ప్రచారంపై ఆ రాష్ట్ర సీఎం సిద్ధరామయ్య స్పందించారు. ముఖ్యమంత్రి పీఠాన్ని వదలాలని పార్టీ అధిష్ఠానం సూచిస్తే.. తనకేమీ అభ్యంతరం లేదని.. తప్పుకొంటానని తేల్చిచెప్పారు. వరుణ నియోజకవర్గం పిల్లాహళ్లి హెలిప్యాడ్ వద్ద విలేకరులతో ఆయన శనివారం మాట్లాడారు. 'కర్ణాటకలో ఎక్కువసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టానన్న సంతృప్తి ఉంది. పార్టీ అధి నాయకత్వం అవకాశం కల్పిస్తే మరో రెండుసార్లు ప్రవేశపెడతా. వారి నిర్ణయానికి నేను అన్ని సమయాల్లోనూ కట్టుబడి ఉన్నా. పార్టీ అధి నాయకత్వంపై విశ్వాసం ఉంది' అని పేర్కొన్నారు.

## భారత్, చైనా ప్రత్యర్థుల్లా చూసుకోకూడదు: వాంగ్‌యీ



**వుదయం డెస్క్:**

భారత్, చైనాలు పరస్పరం ప్రత్యర్థుల్లా కాకుండా భాగస్వాములుగా ఉండాలని చైనా విదేశాంగశాఖ మంత్రి వాంగ్ యీ వ్యాఖ్యానించారు. అదేవిధంగా ఒకరికొకరు ముప్పు అని భావించకుండా.. అభివృద్ధికి తోడ్పడే అవకాశంగా చూడాలన్నారు. వార్షిక మీడియా సమావేశంలో ఆయన ఈమేరకు మాట్లాడారు. అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకోకుండా సంబంధాలను మెరుగుపర్చుకునే విషయానికి ఇరుదేశాలు కట్టుబడి ఉండాలని చెప్పారు.

"2024లో కజాన్ వేదికగా మోదీ, జిన్‌పింగ్‌ల సమావేశం అనంతరం ఇరుదేశాల మధ్య సంబంధాల్లో కొత్త అధ్యాయం మొదలైంది. గతేడాది తియాంజిన్‌లో ఇరునేతలు మరోసారి భేటీ అయిన తర్వాత మరింత మెరుగుదల కనిపించింది. ద్వైపాక్షిక వాణిజ్యం రికార్డు స్థాయికి చేరుకోవడం, ప్రజల మధ్య సంబంధాలు మెరుగుపడటం వంటివి ఇరుదేశాలకూ ప్రయోజనం చేకూర్చాయి" అని వాంగ్ యీ అన్నారు. భారత్, చైనాలు సత్సంబంధాలు, స్నేహాన్ని కాపాడుకోవాలని, సరిహద్దు ప్రాంతాల్లో శాంతి, స్థిరత్వాన్ని కొనసాగించాలని, అభివృద్ధిపై దృష్టి సారించాలని తెలిపారు.

"పొరుగు దేశాలుగా, గ్లోబల్ సౌత్ సభ్యులుగా.. భారత్, చైనా దీర్ఘకాలిక సంబంధాలు కలిగి ఉన్నాయి. పరస్పర విశ్వాసం, సహకారం అనేవి రెండు దేశాల అభివృద్ధికి ప్రయోజనకరంగా ఉంటాయి. విభజనవాదం, ఘర్షణలు.. అభివృద్ధిని దెబ్బతీస్తాయి" అని అన్నారు. 2020లో తూర్పు లద్దాఖ్‌లోని గల్వాన్ లోయలో ఇరు సైన్యాల మధ్య జరిగిన ఘర్షణతో ఇరుదేశాల మధ్య సంబంధాలు తీవ్రంగా ప్రభావితమైన విషయం తెలిసిందే. అయితే, పలు దఫాలుగా చర్చలు జరిపిన భారత్, చైనాలు.. పరిస్థితులను చక్కదిద్దేందుకు చర్యలు తీసుకున్నాయి.

## ట్రంప్ మూల్యం చెల్లించుకోక తప్పదు

### ఖమేనీ మృతిపై ఇరాన్

**వుదయం డెస్క్:**

ఇరాన్ సుప్రీం నేత ఆయతుల్లా అలీ ఖమేనీ పై దాడికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మూల్యం చెల్లించుకోక తప్పదని జాతీయ భద్రతా మండలి కార్యదర్శి అలీ లారిజాని హెచ్చరించారు. ఖమేనీ కి అత్యంత సన్నిహితుల్లో ఒకరైన ఆయన.. తమ నాయకుడి మృతికి ప్రతీకారం తీర్చుకుంటామంటూ ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

'మేము ట్రంప్‌ను వదిలిపెట్టం. ఖమేనీ మృతికి ఆయన తగిన మూల్యం చెల్లించుకోవాల్సిందే. దాడుల్లో మా నాయకుడితో సహా అనేక మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఇది సాధారణ విషయం కాదు. దీనికి తగిన రీతిలో మేం ప్రతీకారం తీర్చుకుంటాం' అని హెచ్చరించారు. ఈ సందర్భంగా యుద్ధం నేపథ్యంలో అనేక మంది అమెరికన్ సైనికులను తాము బంధించామని అలీ మరో పోస్టులో పేర్కొన్నారు. వారిని జైళ్లలో ఉంచినట్లు తెలిపారు. ఇరాన్ దాడుల్లో ఆరుగురు యూఎస్ సైనికులే ప్రాణాలు కోల్పోయారంటూ ట్రంప్ తప్పుదోవ పట్టించే ప్రకటనలు చేస్తున్నారన్నారు. నిజానికి చాలా మందే చనిపోయారన్నారు. కొన్ని రోజుల తర్వాత ప్రమాదాలు, కల్పిత సంఘటనలతో మృతుల సంఖ్యను పెంచేస్తారని ఆరోపించారు.



ప్రస్తుత పరిస్థితులపై లారిజాని స్థానిక మీడియాతో మాట్లాడుతూ.. అమెరికా, ఇజ్రాయెల్‌పై ఇరాన్ ప్రతీకార దాడులు కొనసాగుతూనే ఉన్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురో ని యూఎస్ బలగాలు బందీగా తీసుకెళ్లిన విషయాన్ని ప్రస్తావించారు. వెనెజువెలాలో మాదిరిగా ఇరాన్‌లో కూడా త్వరగా యుద్ధం ముగించేయాలనుకున్నారని.. కానీ , అది విఫలమైందని అన్నారు. అయితే, యూఎస్ సైనికులను బంధించామంటూ లారిజాని చేసిన ఆరోపణలను అమెరికా ఖండించింది. ఇవి ఆ దేశ ప్రభుత్వ అబద్ధాలు, మోసాలకు మరో నిదర్శనం అని సెంటాకామ్ ప్రతినిధి మీడియాతో అన్నారు.

## బెంగాల్‌లో '12 సెంచరీలు' చేశా!

**వుదయం డెస్క్:**

అసెంబ్లీ ఎన్నికలకు ముందు పశ్చిమ బెంగాల్ గవర్నర్ పదవికి ఆనంద బోస్ ఆకస్మికంగా రాజీనామా చేయడం చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై ఆయన స్పందించారు. ఆలోచించే రాజీనామా నిర్ణయం తీసుకున్నానని చెప్పారు. ఇందుకు గల కారణాలు సరైన సమయం వచ్చే వరకు గోప్యంగా ఉంటాయన్నారు. కోల్‌కతా ఎయిర్‌పోర్టులో మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఓటు వేసేందుకు తిరిగి బెంగాల్‌కు వస్తానన్నారు.

"ప్రవేశం ఉన్నచోట నిష్క్రమణ కూడా ఉంటుంది. బెంగాల్ గవర్నర్‌గా 1200 రోజులు సేవలందించా. క్రికెట్ పరిభాషలో చెప్పాలంటే 12 సెంచరీలు చేశా. ఇంతకాలం సేవలందించడం చాలు. నిష్క్రమించడానికి ఇదే సరైన సమయమని భావించి ఈ నిర్ణయం తీసుకున్నా" అని ఆనంద్ బోస్ వివరించారు.

రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు పశ్చిమ బెంగాల్‌లో ఎదురైన చేదుఘటన గురించి అడిగిన ప్రశ్నకు బోస్ పరోక్షంగా స్పందించారు. రాష్ట్రపతి ఎంతో అనుభవజ్ఞురాలు, గౌరవప్రదమైన వ్యక్తి అని.. ఆమె అలా మాట్లాడటానికి కారణాలు ఏమైనా ఉండవచ్చన్నారు. రాష్ట్రపతి మాటలపై తాను వ్యాఖ్యలు చేయబోనని అన్నారు. మరోవైపు, కేరళకు చెందిన ఆనంద బోస్.. రాజీనామాకు వారం రోజుల ముందే తన ఓటు హక్కును పశ్చిమ బెంగాల్‌కు మార్చుకున్నట్లు తెలిసింది.

## జేడీ(యూ)లో చేరిన నీతీశ్ కుమారుడు నిశాంత్



**పట్నా:** బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ కుమారుడు నిశాంత్ కుమార్ నేడు అధికారికంగా జేడీ(యూ)లో చేరారు. పార్టీ ప్రధాన కార్యాలయంలో కేంద్ర మంత్రి లలన్ సింగ్, బిహార్ ఉప ముఖ్యమంత్రి విజయ్ చౌదరి, సీనియర్ నేతలు, మంత్రులు, ఎమ్మెల్యేల సమక్షంలో నిశాంత్ పార్టీలో చేరారు. ఇప్పటి వరకు రాజకీయాలకు దూరంగా ఉన్న నిశాంత్.. నీతీశ్ రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేసిన కొన్ని రోజుల తర్వాత రాజకీయాల్లో అడుగుపెట్టారు. అయితే ఈ కార్యక్రమానికి నీతీశ్ కుమార్ హాజరు కాకపోవడం గమనార్హం.

పార్టీలో చేరిన అనంతరం నిశాంత్ మాట్లాడుతూ..పార్టీ సభ్యుడిగా జేడీయూ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. బిహార్‌లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడమే పార్టీ లక్ష్యమన్నారు. తన తండ్రి నీతీశ్ రాజ్యసభకు వెళ్లడం ఆయన తీసుకున్న వ్యక్తిగత నిర్ణయమని..దానిని స్వాగతిస్తున్నానని తెలిపారు.నీతీశ్ ఎగువసభకు వెళ్తుండడంతో బిహార్ ముఖ్యమంత్రి స్థానం భాజపాకు దక్కే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. నిశాంత్ కుమార్ ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

## ఇరాన్‌కు మరిన్ని సర్‌ప్రైజ్‌లు ఇస్తాం



**వుదయం డెస్క్:**

ఇరాన్‌పై భీకర దాడులు కొనసాగుతోన్న నేపథ్యంలో ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు కీలక వ్యాఖ్యలు చేశారు. ముందు ముందు ఇరాన్‌కు మరిన్ని సర్‌ప్రైజ్‌లు ఇస్తామన్నారు. ప్రజలు ఆ దేశంలోని ప్రభుత్వాన్ని పడగొట్టే క్షణం దగ్గరలో ఉందన్నారు. ఈ దాడులతో తాము ఇరాన్‌ను విభజించడానికి ప్రయత్నించట్లేదని.. నిరంకుశ పాలన నుంచి ఆ దేశానికి విముక్తి కలిగించడానికి ప్రయత్నిస్తున్నామని చెప్పారు. ఇరాన్ విషయంలో తమ ప్రణాళికలోని తదుపరి దశను త్వరలో చేరుకోబోతున్నామని నెతన్యాహు అన్నారు.

ఇజ్రాయెల్ చేస్తున్న దాడులతో కీలక నేతలను కోల్పోయి.. ఇరాన్ ప్రభుత్వం ఇప్పటికే తీవ్రంగా నష్టపోయిందని నెతన్యాహు అన్నారు. ఆ దేశంలోని ప్రస్తుత పాలనను అస్థిరపరచడానికి.. ప్రభుత్వంలో మార్పులు తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. అక్కడి పాలక వర్గాన్ని గద్దె దించడానికి ఇదే సరైన సమయమని తెలిపారు. ఆ దేశ ప్రభుత్వాన్ని అక్కడి ప్రజలే స్వయంగా పడగొట్టాలన్నారు. అప్పుడే ఇరాన్‌ఇజ్రాయెల్‌లలో శాంతి నెలకొంటుందని తెలిపారు.

## రూపాయికే బ్రాండెడ్ షూస్.. ఎగబడిన జనం

**వుదయం డెస్క్:**

కేరళలోని కోజికోడ్ నగరంలో ఈరోజు (ఆదివారం) ఉదయం పెను కలకలం చెలరేగింది. కేవలం ఒక్క రూపాయి నోటు ఇస్తే విలువైన షూస్ ఉచితంగా ఇస్తామన్న ప్రకటన వేలాది మందిని అమితంగా ఆకర్షించింది. కొత్తగా ప్రారంభమైన ఒక పాదరక్షల దుకాణం ప్రచార ఆర్భాటం కాస్తా లాఠీచార్జికి దారితీసింది. తొక్కిసలాటలో పలువురు చిన్నారులు గాయపడటం ఆందోళనకరంగా మారింది.



కోజికోడ్ నగరంలోని ప్రఖ్యాత మానంచిర ప్రాంతంలో 'ట్రెండ్ ఫ్యాక్టరీ' అనే కొత్త షూ స్టోర్ ప్రారంభోత్సవం సందర్భంగా యాజమాన్యం ఒక వినూత్న ప్రకటన చేసింది. పాత ఒక రూపాయి నోటుతో వచ్చే మొదటి 100 మంది వినియోగదారులకు బ్రాండెడ్ షూస్ ఉచితంగా అందిస్తామని, ఆ తర్వాతి 100 మందికి చేతి గడియారాలు బహుమతిగా ఇస్తామని ఇన్‌స్టాగ్రామ్ తదితర సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం చేశారు.

ఈ ప్రకటన క్షణాల్లో వైరల్ కావడంతో, నగరంలోని ప్రజలే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి కూడా భారీ సంఖ్యలో యువకులు, విద్యార్థులు, చిన్నారులు దుకాణానికి పెద్ద ఎత్తున తరలివచ్చారు. నిజానికి స్టోర్ ఉదయం 10 గంటలకు ప్రారంభం కావాల్సి ఉండగా, ఆఫర్ దక్కించుకునేందుకు జనం తెల్లవారుజామున 2 గంటల నుంచే క్యూ కట్టారు. దుకాణం దగ్గరకు వేల సంఖ్యలో జనం చేరుకోవడంతో పరిస్థితి అదుపు తప్పింది.

ఒకరినొకరు నెట్టుకోవడంతో ఉద్రిక్తత ఏర్పడింది. పరిస్థితి చేయి దాటిపోతోందని గ్రహించిన షోరూం నిర్వాహకులు పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన పోలీసులు గుంపును నియంత్రించేందుకు ప్రయత్నించినప్పటికీ, జనం వెనక్కి తగ్గకపోవడంతో వారు లాఠీచార్జ్ చేయాల్సి వచ్చింది. ఈ తొక్కిసలాటలో, పోలీసుల లాఠీచార్జ్‌లో పలువురు చిన్నారులకు గాయాలయ్యాయి. పోలీసులు స్టోర్ యాజమాన్యాన్ని అదుపులోకి తీసుకున్నారు. ముందస్తు అనుమతులు లేకుండా, ఇలాంటి భారీ కార్యక్రమాలు నిర్వహించడంపై కేసు నమోదు చేశారు.

## కువైట్‌పై ఇరాన్ దాడులు

### అగ్నికీలల్లో భారీ టవర్

**వుదయం డెస్క్:**

పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు ఇరాన్‌పై భీకరంగా విరుచుకుపడుతున్నాయి. ఇరాన్ సైతం ఇజ్రాయెల్‌తో పాటు గల్ఫ్ దేశాలపై దాడులు కొనసాగిస్తోంది. శనివారం రాత్రి ఇరాన్ మరోసారి తమపై క్షిపణులు, డ్రోన్లను ప్రయోగించినట్లు కువైట్ రక్షణ మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఈ దాడుల్లో పలువురు ప్రజలు తీవ్రంగా గాయపడగా.. అనేక భవనాలు దెబ్బతిన్నాయని తెలిపింది. డ్రోన్ల శకలాలు పడడంతో నగరంలోని సోషల్ సెక్యూరిటీ టవర్‌కు మంటలు అంటుకున్నట్లు వెల్లడించింది. దానిలో అనేకమంది ప్రజలు చిక్కుకున్నారని.. మంటలు ఆర్పడానికి అగ్నిమాపక దళాలు తీవ్రంగా శ్రమిస్తున్నాయని అధికారులు పేర్కొన్నారు. దాడులు కొనసాగుతున్నందున సురక్షితమైన ప్రదేశాల్లో తలదాచుకోవాలని కువైట్ సైన్యం ప్రజలకు సూచించింది. మరోవైపు ఆ దేశ అంతర్జాతీయ విమానాశ్రయానికి చెందిన ఇంధన ట్యాంకులు, పలు ప్రభుత్వ భవనాలకు అంటుకున్న మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చినట్లు అగ్నిమాపక దళం పేర్కొంది. సౌదీ అరేబియా, ఖతార్‌లలోనూ దాడులు కొనసాగుతున్నాయి. గల్ఫ్ దేశాలపై దాడులు చేస్తున్నందుకు ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ క్షమాపణలు చెప్పినప్పటికీ.. టెహ్రాన్ ఆయా దేశాలపై దాడులు కొనసాగిస్తుండడం గమనార్హం.



**ఇజ్రాయెల్ హెచ్చరికలు..**

మరో వైపు ఇరాన్‌కు మద్దతిస్తున్న హెజ్‌బొల్లా నేతలే లక్ష్యంగా దాడులు చేపట్టినట్లు ఇజ్రాయెల్ ప్రకటించింది. బీరుట్‌లోని హెజ్‌బొల్లా స్థావరాలను లక్ష్యం చేసుకుంటున్నందువల్ల ఆ ప్రాంతాన్ని వీలైనంత త్వరగా ఖాళీ చేయాలని స్థానిక ప్రజలను హెచ్చరించింది. సెంట్రల్ బీరుట్‌లోని ఓ హోటల్‌పై ఇజ్రాయెల్ జరిపిన దాడిలో నలుగురు ప్రాణాలు కోల్పోయినట్లు లెబనాన్ ఆరోగ్యమంత్రిత్వ శాఖ తెలిపింది.

## ఒత్తిడి తగ్గించేందుకే.. చమురు కొనుగోలుకు అనుమతిపై ట్రంప్

**వుదయం డెస్క్:**

ఇరాన్‌తో యుద్ధం తీవ్రమైన వేళ రష్యా నుంచి చమురు కొనుగోలు చేసేందుకు భారత శుద్ధి కర్మాగారాలకు అమెరికా తాత్కాలిక మినహాయింపు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ విషయంపై ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ.. కీలక వ్యాఖ్యలు చేశారు. యుద్ధం వల్ల పశ్చిమాసియా, గల్ఫ్‌లో చమురు సరఫరా మార్గాల్లో తీవ్ర అంతరాయం ఏర్పడిందన్నారు. ప్రపంచ దేశాల్లోని ఇంధన మార్కెట్లపై ఒత్తిడి తగ్గించడానికి భారత్‌కు అనుమతి ఇచ్చినట్లు పేర్కొన్నారు.



అందులో భాగంగానే సముద్రంలో ఇప్పటికే ఉన్న రష్యా ముడి చమురును కొనుగోలు చేయడానికి భారత్‌కు 30 రోజుల మినహాయింపు ఇచ్చామని ట్రంప్ వివరించారు. దీనివల్ల రష్యాకు ఆర్థికంగా ఎటువంటి ప్రయోజనం చేకూరదన్నారు. భారత్ తమకు ముఖ్యమైన భాగస్వామి అని పేర్కొన్నారు. ఇంధన మార్కెట్లను స్థిరీకరించడానికి అదనపు చర్యల గురించి మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో కొంత మేరకు ఒత్తిడి తగ్గించే విషయం గురించి మాత్రమే తాను ఆలోచిస్తున్నానని అన్నారు. ఉద్రిక్తతలు కొనసాగుతున్నప్పటికీ ప్రపంచ సరఫరా బలంగా ఉందని పేర్కొన్నారు. అమెరికా వద్ద అపారమైన చమురు నిల్వలు ఉన్నాయన్నారు.



ఉష
వుదయం సాహిత్యం

# నవయువ గళాలు నేటి అవసరం

" Young writers need to be encouraged to write - just write - with no restrictions on form, style or content."

-- Kelley Armstrong

" Young writers only take off when they find their subjects. Since almost everyone has a family and stories about family, that is often a place to start."

--Robert Morgan

ఇప్పుడు మనం 'పోస్ట్-ట్రూత్ (Post-truth)' యుగంలోకి వచ్చేశాం. డిజిటల్ యుగం, కృత్రిమ మేధ యుగం, ఆటోమేషన్ యుగం, స్మార్ట్ యుగం, ఆన్డ్రాయిడ్ యుగం ఇవన్నీ సాంకేతికత అందుబాటులోకి వచ్చిన కారణంగా వినిపిస్తున్న సంబోధనలు. నిజానికి భావజాలాలు,వాటి ఉనికి, పరివ్యాప్తతను గమనిస్తే పోస్ట్-ట్రూత్ (Post-truth) అనేదే ఈ యుగానికి సరిపోయే పేరు.తెలుగులో 'సత్యానంతర' అనేది పోస్ట్-ట్రూత్ (Post-truth) కు సరిపోయే పదం. నిజం స్థానంలో అబద్ధం ప్రచారంలో ఉండటం, ఏదైనా ఒక విషయాన్ని నమ్మేటప్పుడు వాస్తవాల కంటే భావోద్వేగాలు (Emotions), వ్యక్తిగత నమ్మకాల (Personal Beliefs)కు ఎక్కువ ప్రాధాన్యతనిస్తున్న కాలం కావటాన వర్తమానాన్ని పోస్ట్- ట్రూత్ యుగం అన్నారు సామాజిక వేత్తలు. పోస్ట్-ట్రూత్" అనే మాటను మొట్టమొదటిసారిగా 1992లో సెర్బియన్-అమెరికన్ నాటక రచయిత స్టీవ్ టెసిచ్ ప్రయోగించాడు.ఈయన ఈ పదాన్ని 'ద నేషన్' పత్రిక ప్రచురించిన ' A Government of Lies' అనే వ్యాసంలో ఉపయోగించారు.వాటర్‌గేట్ స్కాండల్ వంటి రాజకీయ పరిణామాలను విశ్లేషిస్తూ, ప్రజలు వాస్తవాల కంటే "సౌకర్యవంతమైన అబద్ధాలకే" అలవాటు పడ్డారని స్టీవ్ టెసిచ్ ఈ వ్యాసంలో పేర్కొన్నారు.అయితే, సాహిత్యంలో Post-truth Era ఎప్పుడు ప్రారంభమైందనే అంశంపై భిన్నమైన వాదనలు ఉన్నాయి. రాల్ఫ్ కీస్ (Ralph Keyes) 2004లో రాసిన "The Post-Truth Era" అనే పుస్తకం ఈ భావనను ఒక సిద్ధాంతంగా సాహిత్య ప్రపంచంలోకి తీసుకువచ్చింది. 2016లో ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ Post-truth పదాన్ని 'వర్డ్ ఆఫ్ ది ఈయర్'గా ప్రకటించింది.క్లుప్తంగా చెప్పాలంటే సత్యానంతర యుగం 1990లలో ఆరంభమై 2010 తర్వాత డిజిటల్ విప్లవం ద్వారా సాహిత్యంలో ఒక బలమైన వాదంగా స్థిరపడింది. వాస్తవానికి కల్పితానికి మధ్య యుద్ధం నడుస్తున్న తరుణమిది. మీడియా ముసుగులో ఫేక్ న్యూస్ సమాజాన్ని అతలాకుతలం చేస్తుంది.కనెక్టివిటీ పెరిగిన కారణంగా ప్రపంచంలో ఎక్కడ ఉన్న వారితోనైనా సెకన్ల వ్యవధిలో మాటామంతీ పంచుకునే అవకాశం దొరికింది. విద్య,వాణిజ్య రంగాల్లో డిజిటలైజేషన్ ఉపయుక్తంగా ఉన్నప్పటికినీ పనికి రాని విషయాలపై గంటల తరబడి గడపడం వల్ల ఉత్పాదకత తగ్గి, విలువైన సమయం వృధా అవుతుంది, తప్పుడు వార్తలు సమాజంలో అశాంతిని, అపోహలను సృష్టిస్తున్నాయి. ఆన్‌లైన్ వేధింపులు, మోసాలు, వ్యక్తిగత డేటా చోరీతో సైబర్ నేరాలు పెట్రేగిపోతున్నాయి.ప్రజలు రోజుకు మూడు నాలుగు గంటల కంటే ఎక్కువ సమయమే సోషల్ మీడియాలో గడపడం వల్ల ఆందోళన (Anxiety), డిప్రెషన్ (Depression) వంటి మానసిక సమస్యల్లో కూరుకుపోతున్నారు.ఈ నేపథ్యంలో కవులు రచయితల బాధ్యత ఎంతో కీలకమైనది. సాహిత్యవేత్తలు సమాజానికి దిక్సూచిగా మరింత బాధ్యతగా ఉండాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. కేవలం ప్రచార ఆర్భాటాల (Propaganda)కు లోబడకుండా నిజాయితీ నిబద్ధతలకు అంకితమవుతూ రచనలు చేయాల్సి వుంది.భావోద్వేగాలను రెచ్చగొట్టడం కంటే వాస్తవాలను వెలికితీసేందుకు ప్రాధాన్యత ఇవ్వాల్సివుంది.







సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తిస్తూ వాటికి పరిష్కారాలను చూపే చర్యల దిశగా కావ్యగానం చేయాల్సింది వుంది.మరీముఖ్యంగా అణగారిన వర్గాల గొంతుకగా గత శతాబ్దికంటే బలంగా ప్రజల పక్షాన నిలబడాల్సివుంది.విచక్షణ కన్నుగా పరిశోధన విశ్లేషణల ద్వారా ప్రపంచాన్ని పాఠకుల ముందుంచే రచనలు ఇవాళ్టి అవసరం. సామాజిక రుగ్మతగా రూపుదాల్చిన Unfair, Untruth లను ఎండగట్టేందుకు నిశితమైన విమర్శను (Satire) ఆయుధంగా ప్రయోగిస్తూ స్థానికత అంతర్వాహినిగా సాహిత్యం పునరుజ్జీవించాల్సిన సమయం ఆసన్నమైంది. సంస్కరణ దృక్పథంతో పాఠకుల్లో కొత్త ఆలోచన రేకెత్తించే ఎత్తుగడగా శిల్పసంవిధానం ఉండాలి. పాఠకులు కేవలం చదవడం దగ్గరే ఆగకుండా, ఏది నిజం ఏది అబద్ధం అని ప్రశ్నించే తత్వం అలవడేలా భావజాలాన్ని భాషను సాహిత్యం అభివృద్ధి పరచాలి. సత్ సంప్రదాయాల్ని పాటిస్తూనే అక్కరలేనివాటిని నిరాకరిస్తూ ఆధునిక పోకడలను హేతుబద్ధంగా విశ్లేషించాలి. ఈ తరహా వస్తుశిల్పాల్ని ప్రస్తుతం భారతీయ సాహిత్యంలో అరుంధతీ రాయ్, అమితవ్ ఘోష్, సల్మాన్ రష్దీ,సమిత్ బసు, మీనా కందసామి వంటి రచయితలు మనకు అందిస్తున్నారు. వీరి రచనా వారసత్వం కొనసాగుతూ వాస్తవికత, వ్యక్తిగత కథనాల మధ్య ఉన్న సంఘర్షణను రచనల్లో విపులంగా చర్చించే ధైర్యం,తార్కిక బుద్ధిగల కొత్తతరం కవులు రచయితలు ఆవిర్భవించాలి. ఇది జరగాలంటే నేటి టెక్నోహాలిక్ యువత అధ్యయనం వైపుకు తద్వారా సృజన వైపుకు తరలాలి. అయితే, ఈ తరలింపు( shifting)కు మూలాలు విద్యలో అభ్యసన నమూనాలో ఉన్నాయన్న విషయాన్ని మరచిపోరాదు. విద్యావేత్త అనురాగ్ బేహర్ అంటున్నట్టు " సాంకేతికత అభ్యాసానికి సహాయపడుతుంది కానీ యువ మనస్సులను పెంపొందించడానికి అవసరమైన మానవ సానుభూతిని, అంతర్ దృష్టిని భర్తీ చేయదు". మరి అంతర్ దృష్టి ( Intuition/ Insight) భర్తీకావాలంటే అనురాగ్ బేహారే చెబుతున్నట్టు నాణ్యతాలోపం( low quantity) అనే 'దుర్గంధం(Miasma) వ్యాపించి అర్థరహిత స్థితి( Utter Non-sence)' లో కునారిల్లు తున్న విద్యా వ్యవస్థలో దిద్దుబాటు చర్యలు మొదలు కావాలి. ఈ చర్యల్లో 'రాయడం చదవడం ( Reading, Writing' మొదటిది, 'ఆలోచన అభివ్యక్తం Ideation, Articulation)' రెండోది.ఈ రెండిటినీ విద్యార్థులకు యువతకు నేర్పించడం విద్యావ్యవస్థకున్న బృహత్తర బాధ్యత.ప్రపంచవ్యాప్తంగా అనేక అభివృద్ధి చెందిన దేశాలు ప్రాథమిక పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు సృజనాత్మక ఆలోచనలు, రచనలు చేసేందుకు ప్రాధాన్యతనిస్తున్నాయి. ఇంగ్లాండ్,పిన్లాండ్,ఆస్ట్రేలియా,న్యూజిలాండ్,సింగపూర్,దక్షిణ కొరియా,కెనడా, ఐర్లాండ్, నార్వే, మరియు పోర్చుగల్ దేశాలు కరికులంలో భాగంగా సాహిత్య పఠనం ,సృజన కార్యక్రమాలను అమలు చేస్తున్నాయి. ఇంగ్లాండ్ లో 'మినిస్ట్రీ ఆఫ్ స్టోరీస్(Ministry of Stories)' వంటి సంస్థల ద్వారా చిన్నపిల్లలకు కథలు, కవిత్వం రాయడంపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు.ఈ దేశాల కవులు రచయితలకే గత మూడు దశాబ్దాలుగా ప్రపంచ అత్యున్నత నోబెల్ పురస్కారాలతో సహా బుకర్ ప్రైజ్ వంటి అనేక అవార్డులు దక్కడం చూస్తే అధ్యయన, అభివ్యక్తి శిక్షణ కొత్తతరానికి ఎంత అవసరమవుతాయో తెలుస్తుంది.

తెలుగు సాహిత్యంలో కొత్తతరం వైవిధ్యమైన గొంతుకను వినిపిస్తున్నారు. సామాజిక ఇతివృత్తాలు, మాండలికాలు, ఆధునిక జీవనశైలిని తమ సృజనలో ప్రతిబింబింపజేస్తున్న కవులు రచయితల్లో మహమ్మద్ ఖదీర్ బాబు,రమేష్ కార్తీక్ నాయక్,మెర్సీ మార్గరెట్,వెంపల్లి షరీఫ్,పసునూరి రవీందర్, ఎం.విప్లవ్ కుమార్, మానస ఎండ్లూరి ,ప్రసాద్ సూరి,తగుళ్ళ గోపాల్, బాల సుధాకర్ మౌళి, పల్లిపట్టు నాగరాజు తదితర యువరచయితలు కొత్త ఒరవడిని సృష్టిస్తున్న విషయం మనకు తెలిసిందే. కొత్తతరం రచయితలు రూపొందడం అవసరమేమిటన్న ప్రశ్నకు అనేక చైతన్యాలు వర్ధిల్లితేనే మారువేశాల్లో కొనసాగజూసే ఆధిపత్యాలకు అడ్డుకట్ట వేయగలుగుతామనేది నా సమాధానం. లేదంటే మధ్యయుగ విలువల్లో పురుడుపోసుకున్న పాత సాహిత్యమే పునః ప్రతిష్ఠించబడుతుంది. ప్రగతిశీలత లేనపుడు ఆ సమాజానికి ఎంత ఘనమైన చరిత్ర ఉన్నా అది గతానికి చెందుతుంది తప్ప వర్తమానానికి ఒరిగేదేమి ఉండదు.కాలం మారుతున్న కొద్దీ సమాజం, దాని అవసరాలు మారుతుంటాయి. సమస్యలు కూడా మారుతుంటాయి.ఈ మార్పులను ప్రతిబింబించేందుకు కొత్త గొంతుకలు అవసరం. అందుకని సాహిత్యంలో కొత్త రచయితల ఆవశ్యకత ఎంతో ఉంది. సమాజంలోని సామాజిక, రాజకీయ,ఆర్థిక పరిణామాలను కొత్త రచయితలు సమకాలీన దృక్పథంతో వినూత్నంగా దృశ్యమానం చేయగలరు. కాలక్రమేణా భాషలో వచ్చే మార్పులను అందిపుచ్చుకుని, మాండలికాలు, ఆధునిక పదజాలంతో కొత్త సాహిత్య భాషను రూపొందించడంలో కీలక పాత్ర పోషిస్తారు. కొత్త ప్రక్రియలను విలక్షణమైన ఇతివృత్తాలను పరిచయం చేయడం ద్వారా సాహిత్యాన్ని సజీవంగా ఉంచుతూ నవ్యతకు ప్రతినిధులుగా ఉంటారు. ప్రధానంగా సామాజిక స్పృహను పోషిస్తూ దళిత, స్త్రీవాద, అట్టడుగు వర్గాల గొంతుకను బలంగా వినిపించి, సమాజంలో ప్రగతిశీల మార్పులకు కొత్తతరం బాటలు వేస్తారు.ఈ తరహాలో క్రియాత్మక వ్యవహర్తగా నిలబడిన తెలుగు కవిత్వ శిక్షణా సంస్థల్లో 'కవి సంగమం' పాత్ర అమోఘమైంది. ఇప్పుడు హైపర్ కాపిటలిజపు ధనిక డిస్టోపియా (Affluent Dystopia ) నడుస్తోంది. పెట్టుబడిదారీ వ్యవస్థ తమ వర్గం ప్రయోజనాలను కాపాడుకోవడానికి ప్రభుత్వ వ్యవస్థల్లోకి రూపాంతరం చెందుతూ ఉత్పత్తి సాధనాలు,వనరులు మొత్తం ప్రైవేటీకరించబడుతూ, సంపద, అధికారం భారీమొత్తంలో ఒకేచోట కేంద్రీకృతమై మార్కెట్ సంస్కృతి క్రూరాతి క్రూరంగా మెజారిటీ నిమ్నవర్గాలను నిరుపేదలను నయా బానిసలుగా మార్చుకొని దోపిడి కొనసాగుతున్న దేశంలో- ప్రముఖ పాత్రికేయులు కపిల్ సతీష్ మాటల్లో చెప్పాలంటే ' చెడ్డ రాజ్యం (Malevolent Republic )' లో ధీరోదాత్తులై నిలబడగలిగే కొత్త గొంతులు యువ గళాల ప్రదీప్తి ఎంతైనా అవసరం.దీన్ని గుర్తెరిగి గత దశాబ్దం నుండి రాష్ట్ర వ్యాప్తంగా బాల సాహిత్య సదస్సులు,యువకవి సమ్మేళనాలు,కార్యశాలలు నిర్వహిస్తూ కొత్త రచయితల తయారీకి నడుంకట్టిన 'తెలంగాణ సాహితి' కి నా అభినందన. కొత్తతరం రచయితల నిర్మాణం కొరకు ఒక సంస్థగా తెలంగాణ సాహితి చేస్తున్న కృషిలో పాలుపంచుకుంటున్న ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు,శుభాకాంక్షలు.



- డా.బెల్లి యాదయ్య
9848392690

భారతీయ కవిత

## యుద్ధ జ్ఞాపకాలు

పందొమ్మిది వందల నలభై ఒకటి లేదా నలభై రెండు –
ఆ రోజుల్లో నేను ఒకటో తరగతి పిల్లాడిగా వున్నపుడు
జనం తరుచుగా గంభీరంగా
గాంధీ , జిన్నా , చర్చిల్ ,యుద్ధం , స్టాలిన్ , హిట్లర్ , యూదులు
-ఇత్యాదుల గురించి చర్చిస్తూంటే విన్నాను
ఆ సంగతులేంటో నాకప్పుడు తెలియదు
కానీ పరిస్థితులు ఉద్రిక్తంగా వున్నట్లు అవగతమయింది
అయినా వాటినసలు నేను పట్టించుకోలేదు
ఎందుకంటే నా సంగతులు నాకు వేరే వుండేవి –
అయితే బియ్యం, పంచదార , కిరసనాయిలు,
టీ పొడీ , పప్పులూ , బెల్లం ధరల గురించి
ఆరుగురు పిల్లల తల్లి– మా అమ్మ
ఎంతగా వ్యాకులత చెందేదో నాకు అర్థమయేది
మా నాయిన ఊళ్ళో స్కూలు ఉపాధ్యాయుడు
ఆయనకు సరదాలూ సంతోషాలూ తెలియవు

కొబ్బరి తోటల మీదుగా ఎత్తులో దూసుకు పోయే విమానాలు
నాకేమీ ఉల్లాసాన్ని ఇవ్వలేదు నేనేమీ ఎగిరి గంతులెయ్యలేదు
ఇంకా చెప్పాలంటే వాటిని ద్వేషించాను
ఎందుకంటే అవి
పండ్ల చెట్ల మీది గరుడ పక్షులను భయపెట్టి
పారదోలాయి
మామిడి కొమ్మల మీది ఉడుతలను బెదిరగొట్టాయి
సుతిమెత్తని నా కలలను విరిచేశాయి

ఆ యుద్ధం ముగిసింది , ఎట్లా ముగిసిందో మాకు తెలియదు
కానీ యుద్ధానంతరం మనుషులు అంతకు ముందులా లేరు
బతుకూ అంతకు ముందులా లేదు !



ఆంగ్ల మూలం : కె విజయ వర్మ
తెలుగు సేత : దర్భశయనం శ్రీనివాసాచార్య

## విషపు గాలుల కాలం

ఈ మధ్య
గాలిలో ఏదో కలిసింది –
శ్వాసలోనే చిచ్చు వాసన.
మాటలు ఇప్పుడు ముత్యాలు కావు,
మొనదేలిన బాణాలు.
నవ్వులు స్వచ్ఛత కోల్పోయి,
నరాలు తెగ్గోసే కత్తులయ్యాయి.
అమ్మ పాలు తాగిన నోళ్లు కూడా
ఇప్పుడు విషమే ఉమ్మతున్నాయి.
లాలిపాటలు పాడిన పెదవులు
శాపాలు వల్లిస్తున్నాయి.
ప్రతి మూలలో
దేవుడి పేరు ప్రతిధ్వనిస్తోంది
కాని మనిషి తనం క్రమంగా కనుమరుగవుతోంది.
జెండాలు ఎగిరినంతగా
హృదయాలు ఎదగడం లేదు.
రంగులు మారుతూనే ఉన్నాయి.,
రక్తంతో నేల తడుస్తూనే ఉంది.

యువత – రక్తం ఇంకా వేడిగానే ఉంది,
కాని ఆలోచన చల్లబడిపోయింది.
మతం అనే మత్తు
వారిని వీధుల్లో పరుగెత్తిస్తోంది,
కాని గమ్యం మాత్రం
అంధకారపు అగాధం.
వారి కళ్లలో
భవిష్యత్తు కాదు,
కల్పిత భ్రమల మబ్బు.
వారి చేతుల్లో
పుస్తకం లేదు –
పోస్టులు, నినాదాలు,
గాలివార్తలే ఉన్నాయి.
సమాజం –
మనం కలసి కట్టుకున్న అందమైన ఇల్లు.
కాని ఇప్పుడుదాని గోడలే
ఒకదానికొకటి ఢీకొని
కూలుతున్నాయి.



యండి.
ఉస్మాన్ ఖాన్

నిస్సహాయత
ఒక భారంలా భుజాలపై పడుతోంది.
కాని మౌనం కూడా
ఒక పెద్ద నేరమే కదా!
బుర్రల్లో ద్వేషం
ఒక్కసారిగా ఎక్కలేదు.
రోజూ కొద్దికొద్దిగా
దాన్ని పెంచి పోషించారు.
అబద్ధాన్ని
ప్రతిరోజూ పునరావృతం చేశారు.
మానవత్వాన్ని
కొద్దికొద్దిగా గొంతు నులిమారు.
కాని – విషం చిమ్మే నోళ్ళు
ఒక రోజు మూతబడతాయి.
సత్యం మాత్రంఎప్పుడూ అలసిపోదు.
ద్వేషం చిందే గొంతులు
ఒక రోజు మూగబోతాయి.
కాని మనిషి లోపల
మానవత్వం నిశ్శబ్దంగా
తన ఉనికిని కాపాడుకుంటుంది.
ఒక చినుకే చాలు –
ఈ ఎండిన నేల మళ్లీ పచ్చబడటానికి.
ఒక నిజమైన హృదయమే చాలు –
ఈ విషపు గాలులను
మళ్లీ శ్వాసగా మార్చటానికి.
మనిషి ఇంకా బతికే ఉన్నాడు, కాదు –
మనిషి ఇంకా పోరాడగలడు.
అది చాలు విషపు గాలుల కాలాన్ని
మళ్లీ వసంతంగా మార్చడానికి.

# డిజిటల్ మాయాలోకం - కవుల హెచ్చరిక

డిజిటల్ సామాజిక మాధ్యమాలు నేడు ప్రపంచాన్ని ఒక చిన్న గ్రామంగా మార్చి, సమాచారాన్ని వేగంగా చేరవేయడంలో మరియు వ్యక్తుల మధ్య దూరాన్ని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. జ్ఞాన సముపార్జనకు, ఉపాధి అవకాశాలకు మరియు ప్రతిభను చాటుకోవడానికి ఇవి ఒక అద్భుతమైన వేదికగా నిలుస్తున్నాయి. అయితే, వీటి మితిమీరిన వాడకం వల్ల వ్యక్తిగత గోప్యత దెబ్బతినడం, సైబర్ నేరాలు పెరగడం మరియు మానసిక ఒత్తిడి వంటి తీవ్రమైన నష్టాలు కూడా ఉన్నాయి. వర్చువల్ ప్రపంచంలో గుర్తింపు కోసం ప్రాకులాడుతూ మనిషి తన వాస్తవ జీవితాన్ని, ప్రత్యక్ష బంధాలను నిర్లక్ష్యం చేయడం విచారకరం. ప్రయోజనకరమైన అంశాలను స్వీకరిస్తూ, వ్యర్థమైన సమాచారానికి మరియు వ్యసనానికి దూరంగా ఉంటేనే ఈ సాంకేతికత మానవాళికి నిజమైన వరంగా మారుతుంది. ఏకే ప్రభాకర్ రచించిన నా బ్లాగు నా ఇష్టం, మూల సుబ్రహ్మణ్యం గారి కవిత వాట్సప్, బంగారు రాజు కంటా రచించిన ద బుక్ విథౌట్ ఫేస్ కవితలు ఎట్లాంటి హెచ్చరికలు జారీ చేస్తున్నాయో తెలుసుకుందాం.

ఎ. కె ప్రభాకర్ గారు రచించిన బ్లాగు... నా ఇష్టం" కవిత డిజిటల్ యుగంలో వ్యక్తిగత వ్యక్తీకరణకు దొరికిన అపరిమిత స్వేచ్ఛను, దానివల్ల కలిగే ఉన్మాదాన్ని అత్యంత వ్యంగ్యంగా, స్పష్టంగా ఆవిష్కరించిన కవిత.

నాకు ఒక బ్లాగు కలదు/ దానికొక లింకు కలదు /అమెరికాలో ఉన్న ఆఫ్రికాలో వున్నా/ అడవిలో వున్నా/ అండర్ గ్రౌండ్ లో వున్నా/ ఆకాశంలో ఎగురుతున్నా/ అంతర్ లోకాల్లో ఊరేగుతున్నా/ నా బ్లాగులో మీరు నన్ను కలవచ్చు/

నేనిప్పుడు బ్లాగు భోగం అనుభవిస్తున్నవాణ్ణి అని కవిత మొదలు అవుతుంది. నా ఏడుపుల్ని నవ్వుల్ని కోపాన్ని ఉద్వేగాన్ని ఆవేశాన్ని భయాన్ని నిర్వేదాన్ని నిట్టూరుపుని కలవరింతల్ని కలవరింతల్ని అన్నింటినీ వెబ్ కెమెరా నేస్తంతో గ్లోబుని వీక్షిస్తున్నాను అని కవి అంటాడు.

ఈ కవిత బ్లాగులు, సోషల్ మీడియా ప్రాచుర్యంలోకి వచ్చిన తొలినాళ్లలో మనిషి పొందిన భావప్రకటనా స్వేచ్ఛను ప్రతిబింబిస్తుంది. బ్లాగు ప్రపంచంలో రచయిత, సంపాదకుడు, ప్రచురణకర్త అన్నీ తానై వ్యవహరిస్తూ, ఎటువంటి ఎడిటింగ్ ఆంక్షలు లేని 'హిట్లర్' లాంటి నియంతృత్వ స్వేచ్ఛను అనుభవిస్తున్నానని కవి చమత్కరించారు. దేశ కాల పరిమితులు లేకుండా, ఎక్కడ ఉన్నా ప్రపంచంతో అనుసంధానమయ్యే సౌలభ్యాన్ని "బ్లాగు భోగం"గా ఆయన అభివర్ణించారు. తన నవ్వులు, ఏడ్పులు, ఆఖరికి తుమ్ములు, దగ్గులు వంటి అత్యంత వ్యక్తిగత విషయాలను కూడా అక్షరీకరిస్తూ, ప్రతి చిన్న విషయాన్ని 'బ్లాగ్' చేసే ఆధునిక ధోరణిని ఇందులో ఎండగట్టారు. "నైనం ఛిన్దన్తి శస్త్రాణి" అనే భగవద్గీత శ్లోకాన్ని బ్లాగుకు అన్వయిస్తూ, ఆన్‌లైన్ ప్రపంచంలో తన ఉనికి శాశ్వతమని కవి వ్యంగ్యంగా పేర్కొన్నారు. చివరికి తన భార్యను కూడా బ్లాగులోనే కలవాల్సి వస్తోందని చెప్పడం ద్వారా, మనిషి యాంత్రిక జీవనానికి మరియు వర్చువల్ ప్రపంచానికి ఎంతలా బానిసయ్యాడో కవి కళ్ళకు కట్టారు. పత్రికల నిబంధనలు లేని ఈ కొత్త మాధ్యమంలో ఒక సామాన్యుడు కూడా తనకంటూ ఒక సామ్రాజ్యాన్ని సృష్టించుకున్న తీరును ఈ కవిత తెలుపుతుంది.

మూలా సుబ్రహ్మణ్యం గారు రాసిన కవిత 'వాట్సాప్' అనే ఆధునిక సామాజిక సమాచార మాధ్యమం మన జీవితాలను, భావోద్వేగాలను ఏ విధంగా ప్రభావితం చేస్తోందో అద్దం పడుతుంది. ఈ కవితను నాలుగు భాగాలుగా చాలా సరళమైన భాషలో కవి వ్యక్తీకరించారు. ఈ కవిత శీర్షిక

what's up:నాలుగు కవితలు
రెండు నీలం టిక్కులు
తెర మీద కనబడగానే
నల్ల మబ్బులు వీడిపోయి
నీలాకాశం సాక్షాత్కరించిన
అనుభూతి నీ పేరు పక్కన
టైపింగ్ అని చూడగానే
అచ్చం ఆ మూడు చుక్కల్లాగే
మిణుకుమిణుకుమంటూ
నా హృదయం

సాంకేతికతకూ, మానవ సంబంధాలకూ మధ్య ఉన్న సన్నని గీతను ఆవిష్కరిస్తుంది. , 'బ్లూ టిక్స్' , 'టైపింగ్' వంటి సాంకేతిక సంకేతాలను కవి అత్యంత సున్నితమైన భావోద్వేగాలతో ముడిపెట్టారు. ఒక సందేశం చదివినట్లుగా తెలిసే ఆ రెండు నీలి రంగు గీతలు అవతలి వ్యక్తి ఉనికిని చాటితే, 'టైపింగ్' అనే పదం ఒక నిరీక్షణను, గుండె చప్పుడిని ప్రతిబింబిస్తుందని చెప్పడం ద్వారా సాంకేతికతలోనూ ఒక ప్రాణం ఉందనే కోణాన్ని కవి స్పృశించారు.

2 తెల్లారి లేస్తే
ఎక్కడెక్కడి
చెత్తనో తెచ్చి నీ ముంగిట్లో గుమ్మరించేస్తారు
కొద్దిపాటి మంచిని
చెత్తకుప్ప నుంచి
వేరు చేసుకోవడం
చెప్పనలవికానంత కష్టం
ఏది సత్యం? ఏదసత్యం?
ఉదయాన్నే శ్రీశ్రీ
మరింతగా గుర్తొస్తాడు

రెండవ భాగం లో వాట్సాప్ ద్వారా వెల్లువలా ప్రవహించే సమాచార కాలుష్యాన్ని ఎత్తిచూపింది. ఉదయాన్నే వచ్చే సందేశాల్లో సత్యాసత్యాలను వేరు చేయడం ఒక పెద్ద సవాలుగా మారిందని, ఇది సమాజంలో పెరిగిపోతున్న గందరగోళాన్ని సూచిస్తోందని వివరిస్తూ 'శ్రీశ్రీ' ప్రస్తావన ద్వారా సామాజిక స్పృహను జోడించారు.

3.నీ ప్రమేయం లేకుండానే
నిన్ను తమ గుంపులో
కలిపేసుకుంటారు
లెక్కలేనన్ని సమూహాల్లో
నిజంగా నువ్వు బతికున్నవెన్ని?

మూడవ భాగం డిజిటల్ యుగంలో మనిషి అనుభవిస్తున్న అస్తిత్వ సంక్షోభాన్ని చర్చిస్తుంది. మన ప్రమేయం లేకుండానే వందలాది గ్రూపుల్లో చేర్చబడటం, అక్కడ కేవలం ఒక నంబర్‌గా మిగిలిపోవడం వెనుక ఉన్న శూన్యాన్ని "నిజంగా నువ్వు బతికున్నవెన్ని?" అనే ప్రశ్నతో కవి నిలదీశారు.

4.ఎన్ని ఆవిష్కరణలొచ్చినా
చివరికి సొంతడబ్బా కోసమే
వందమందిని
ఒకేసారి చేరుతూ
నీ కొత్త కారు ఫొటో!

ఇది వర్చువల్ ప్రపంచంలో మనిషి ఒంటరితనాన్ని సూచిస్తోంది. చివరి కవిత ఆధునిక సమాజంలోని ప్రదర్శన బుద్ధిని ఎండగట్టింది. విజ్ఞాన శాస్త్రం ఎన్ని అద్భుతాలు సృష్టించినా, మనిషి వాటిని తన అహాన్ని చాటుకోవడానికే వాడుకుంటున్నాడని, ఒకేసారి వందల మందికి తన సంపదను ప్రదర్శించుకునే వేదికగా వాట్సాప్ మారిందని వ్యంగ్యంగా ముగిస్తాడు కవి. ఈ కవితలో వాట్సాప్‌ను కేవలం ఒక యాప్‌గా కాకుండా, ఆధునిక మానవ నైజానికి ఒక నిలువుటద్దంగా కవి చెప్పాడు.

బంగార్రాజు గారు రచించిన "The Book without a face" కవిత నేటి సోషల్ మీడియా మాయాలోకాన్ని, దాని వెనుక దాగి ఉన్న ప్రమాదాలను అత్యంత ప్రభావవంతంగా చిత్రీకరించింది.ఈ కవిత సోషల్ మీడియా యుగంలో మనిషి కోల్పోతున్న వ్యక్తిగత గోప్యతను మరియు వర్చువల్ ప్రపంచంలోని కృత్రిమత్వాన్ని ఎండగట్టింది. అంతా బాగుంది అనుకునే లోపే, తెలియని వ్యక్తుల రూపంలో ఆపద ముంచుకొస్తుందని, మన వ్యక్తిగత ఏకాంతం కూడా ఇతరుల చేతుల్లో ఆటవస్తువుగా మారుతోందని కవి ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్రెండ్ రిక్వెస్ట్ పంపే ప్రతి ఒక్కరూ స్నేహితులు కాదని, మెసెంజర్ పలకరింపుల వెనుక చీకటి కోణాలు ఉండవచ్చని హెచ్చరించారు. కేవలం 'లైక్స్' మరియు 'కామెంట్స్' కోసం ప్రాణాలకు తెగించి సెల్ఫీలు తీసుకోవడం, చనిపోయిన వారిని కూడా స్టేటస్‌లుగా పెట్టి గుర్తింపు కోరుకోవడం వంటి సామాజిక ఉన్మాదాన్ని ఈ కవిత ప్రతిబింబించింది. ఒక చిన్న అజాగ్రత్త వల్ల ప్రమాదం మనకు తెలియకుండానే మనతో సెల్ఫీ దిగి వెళ్ళిపోయేంతగా పొంచి ఉందని కవి వాస్తవిక దృక్పథంతో వివరించారు. ముఖం లేని ఈ డిజిటల్ ప్రపంచంలో మనిషి తన ఉనికిని, రక్షణను తానే పణంగా పెడుతున్నాడనే చేదు నిజాన్ని బంగార్రాజు గారు అద్దం పట్టారు.

అంతా సవ్యంగా వున్నట్టే వుంటుంది /ఏదో మూలనుంచి అదాటున ఆపదగాలి/ రేగడం మొదలౌతుంది /వాస్తవం ఒళ్ళు విరుచుకుంటున్నంతలో/ అబద్ధం అందంగా ముస్తాబై నిలుచుంటుంది/ మాట పాట కదలిక కంటిచూపే కాదు/ మనకు తెలియకుండా ఏకాంతాలూ/ ఎదుటివారి నెట్టింట్లో తైతక్కలాడుదుంటాయి.

ఈ విధంగా కాలంతో పాటు వస్తున్న సాంకేతికత మనుషులు, వారి ఉద్వేగాలు మానవ సంబంధాలు ఎలాంటి మార్పులు వస్తున్నాయో కవులు ఎప్పుడూ హెచ్చరిస్తూనే ఉంటారు. ఈ కవితల్లో ఆయా కవులు ఆయా సామాజిక మాధ్యమాలకు సంబంధించిన భాషనే వాడారు. కవి ఎంచుకున్న వస్తువుకి ఎలాంటి భాష డిమాండ్ చేస్తుందో తెలిసినప్పుడు ఆ కవిత సఫలీకృతం అవుతుంది.



డాక్టర్ సుంకర గోపాలయ్య
8555971630

# మరణం ముగింపు కాదు ఒక మజిలీ

ఈ గ్రంథం మరణం పట్ల సమాజంలో ఉన్న అపోహలను తొలగించి, దానిని జీవితంలో ఒక సహజమైన భాగమని నిరూపించే ప్రయత్నం చేస్తుంది. మరణం గురించి తెలిసినప్పుడు మాత్రమే జీవితం విలువ తెలుస్తుందనే సత్యాన్ని రచయిత ఇక్కడ ఆవిష్కరించారు.భారతీయ దర్శనాలైన ఉపనిషత్తులు, భగవద్గీతలోని ఆత్మ నిత్యత్వం గురించి చర్చిస్తూనే, బౌద్ధ మరియు జైన మతాలలోని కర్మ సిద్ధాంతాన్ని జోడించడం వల్ల పాఠకులకు ఒక పరిపూర్ణ అవగాహన కలుగుతుంది.మరోవైపు సోక్రటీస్, ప్లేటో వంటి పాశ్చాత్య మేధావుల ఆలోచనలను పంచుకోవడం ద్వారా, ఇది కేవలం ఒక మతానికి పరిమితమైన గ్రంథం కాదని, మానవాళి అందరికీ వర్తించే విశ్వజనీన సత్యమని అర్థమవుతుంది. చాలామంది మరణాన్ని 'ముగింపుగా భావిస్తారు. కానీ రచయిత మరణని ఒక మజిలీ ఒకగా అభివర్ణించారు. ఈ రకమైన సానుకూల ఆలోచన పాఠకులలో అనవసరమైన భయాన్ని పోగొట్టి, ప్రశాంతతను చేకూరుస్తుంది. నిత్య జీవితంలో అనుసరించాల్సిన మార్గాలను చూపడం,జీవిత చక్రంలోని సహజత్వాన్ని అర్థం చేసుకోవడానికి సహకరిస్తాయి.మరణ భయాన్ని తొలగించి, జీవిత పరమార్థాన్ని బోధించడం.వేదాలు, ఉపనిషత్తులు, బౌద్ధ, జైన మరియు పాశ్చాత్య తత్వశాస్త్రం.ధ్యానం, యోగా, ప్రార్థన మరియు ప్రకృతి సాన్నిధ్యం.మరణం ఒక కొత్త ఆరంభానికి ద్వారం.డాక్టర్ సూర్యదేవర రామకృష్ణ గారి ఈ రచన కేవలం చదివి వదిలేసే పుస్తకం కాదు,ఇది ఒక ఆధ్యాత్మిక మార్గదర్శి. మరణం గురించితెలుసుకోవడం అంటే జీవితాన్ని ఎలా సంపూర్ణంగా జీవించాలో తెలుసుకోవడమేనని ఈ గ్రంథం నిరూపిస్తుంది."మరణ భయం నుండి విముక్తి పొందినప్పుడే, మనిషి నిజమైన స్వేచ్ఛతో జీవించగలడు." ఈ గ్రంథాన్ని రచించిన డాక్టర్ సూర్యదేవర రామకృష్ణ గారు మరణాన్ని భయం లేదా ముగింపుగా కాకుండా — జీవన యాత్రలోని ఒక దశగా, ఒక మార్పు స్థితిగ అర్థవంతంగా వివరించారు. ప్రధాన తాత్విక దృక్కోణంఈ పుస్తకంలో రచయిత విభిన్న తాత్విక సంప్రదాయాలను సమన్వయం చేయడం గొప్ప విశేషం. ఉపనిషత్తులు & భగవద్గీత – ఆత్మ శాశ్వతత్వం, పునర్జన్మ భావన బౌద్ధ తత్వం – కర్మ ఆధారంగా పునర్జన్మ నిర్మాణంజైన తత్వం – కర్మ బంధాల నుండి మోక్షం ద్వారా విముక్తి.మనమనపాశ్చాత్య తత్వవేత్తలు – మరణంపై తాత్విక విశ్లేషణ.ఈ అన్ని దృక్కోణాలు చివరికి ఒకే సూత్రాన్ని చెబుతున్నాయి — మరణం అంతిమం కాదు... అది ఒక మజిలీ మాత్రమే.మనతాత్విక లోతుపుస్తకంలో మరణాన్ని కేవలం శాస్త్రీయంగా లేదా మతపరంగా మాత్రమే కాకుండాతాత్వికంగాఆధ్యాత్మికంగాసామాజిక స్పృహతో వ్యక్తిగత అనుభవాలతోసమగ్రంగా పరిశీలించడం దీని ప్రధాన బలం.ముఖ్యంగా సోక్రటీస్, ప్లేటో, హైడెగర్ వంటి పాశ్చాత్య తత్వవేత్తల ఆలోచనలను భారతీయ తత్వంతో కలిపి చూపడం — రచయిత యొక్క విస్తృత అధ్యయనాన్ని తెలియజేస్తుంది. ఆధ్యాత్మిక సాధనల ప్రాముఖ్యతపుస్తకం సిద్ధాంతాలతో మాత్రమే ఆగిపోకుండా,మరణ భయాన్ని తగ్గించే సాధనలను కూడా సూచిస్తుంది: ధ్యానం, శ్వాస అవగాహన,గాయత్రీ మంత్ర పఠనం, ప్రకృతిలో సమయం గడపడం,ప్రార్థన విశ్వాసం,ఇవి పుస్తకాన్ని ప్రాయోగికంగా కూడా ఉపయోగపడేలా చేస్తాయి.మన గ్రంథం ప్రత్యేకత మరణాన్ని సానుకూల దృక్కోణంలో చూపించడం తాత్విక సమన్వయం (భారతీయ + పాశ్చాత్య) మన ఆధ్యాత్మిక మార్గదర్శకత్వం, జీవితం విలువను గుర్తుచేసే సందేశం.ఈ పుస్తకం చదివిన తరువాత “మరణ భయం” కంటే “జీవిత అర్థం” గురించి ఎక్కువగా ఆలోచించాలనిపిస్తుంది. తుది అభిప్రాయం

“మరణం ఒక మజిలీ” — జీవితం యొక్క అంతిమ దశను అర్థం చేసుకోవాలనుకునే వారికి మార్గదర్శి.

మరణాన్ని భయంగా కాకుండా, ఒక కొత్త ఆరంభానికి ద్వారంగా చూడమని చెప్పే లోతైన ఆధ్యాత్మిక గ్రంథం.

జీవితం, ఆత్మ, పునర్జన్మ, మోక్షం వంటి విషయాలపై ఆలోచించాలనుకునే ప్రతి ఒక్కరికీ ఇది విలువైన గ్రంథం.






డా.పూసపాటి వేద్రాద్రి
9912197694



# గ్రేటర్ హైదరాబాద్





## జీవీపీ పాయింట్లకు వీడ్కోలు

- ఇకపై కొత్త విధానం అమలు!
- జీవీపీ పాయింట్లకు గుడ్‌బై చెబుతూ...
- – హైదరాబాద్ ను క్లీన్ సిటీ చేసే దిశగా జిహెచ్ఎంసీ ప్రత్యేక కార్యాచరణ
- – "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక"లో భాగంగా పారిశుధ్యం పై ప్రత్యేక ఫోకస్

**హైదరాబాద్, మార్చి 08 (వుదయం ప్రతినిధి) :**
రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల"ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక"లో భాగంగా గ్రేటర్ హైదరాబాద్‌ను పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దే దిశగా జీహెచ్ఎంసీ ప్రత్యేక చర్యలు చేపడుతోంది. నగరంలో ఉన్న గార్బేజ్ వల్నరబుల్ పాయింట్లు (GVP) క్రమంగా తొలగించేందుకు ప్రత్యేక ఫోకస్ పెట్టింది. రోజువారీ చెత్త సేకరణను కచ్చితంగా నిర్వహిస్తూ, జీవీపీ పాయింట్ల వద్ద పేరుకుపోయే చెత్త, నిర్మాణ వ్యర్థాలు (C&D వెస్ట్) ను ఉదయం 9 గంటలలోపు తొలగించేలా చర్యలు తీసుకుంటోంది. రహదారులు, అంతర్గత రోడ్లు, ఖాళీ స్థలాలు, జలవనరుల వద్ద వ్యర్థాలను పడేయకుండా ప్రత్యేక పర్యవేక్షణ చేపడుతోంది. ఇంటి వద్ద నుంచే చెత్తను సేకరించి నేరుగా వ్యర్థాల యాజమాన్య కేంద్రాలకు తరలించే విధంగా చర్యలు అమలు చేస్తున్నారు. అలాగే దోమల నియంత్రణ చర్యలను ముమ్మరం చేసి, సీజనల్ వ్యాధుల నివారణకు కృషి చేస్తున్నారు.పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టడంతో నగరంలోని జీవీపీ పాయింట్లు క్రమంగా తగ్గుముఖం పడుతున్నాయి. జీవీపీలు ఉన్న ప్రదేశాలను శుభ్రపరిచి, అక్కడ అందమైన ముగ్గులు వేస్తూ పరిశుభ్రత ప్రాధాన్యతను జీహెచ్ఎంసీ అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది ప్రజలకు తెలియజేస్తున్నారు.జిహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ పారిశుద్ధ్య కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలయ్యేలా అధికారులకు, సిబ్బందికి ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేస్తున్నారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజల సహకారం కూడా అవసరమని
అధికారులు సూచిస్తున్నారు.

### హైదరాబాద్ నగరాన్ని
## క్లీన్ సిటీగా తీర్చిదిద్దాలి

- జిహెచ్ఎంసి కమిషనర్
- ఆర్ వి కర్ణన్
- తుక్కుగూడలో కమిషనర్ ఆకస్మిక పర్యటన
- క్షేత్రస్థాయిలో పారిశుద్ధ కార్యక్రమాల తనిఖీ
- మహిళా పారిశుద్ధ్య కార్మికుల సేవలను కొనియాడిన కమిషనర్.
- వారికి విమెన్స్ డే విషెస్.

**హైదరాబాద్,మార్చి 08 (వుదయం ప్రతినిధి) :**
హైదరాబాద్ నగరాన్ని పరిశుభ్రమైన క్లీన్ సిటీగా తీర్చిదిద్దాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ అధికారులకు ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" లో భాగంగా తుక్కుగూడలో ఆయన ఆకస్మిక తనిఖీలు నిర్వహించి పారిశుద్ధ్య కార్యక్రమాలను పరిశీలించారు.తుక్కుగూడ కూడలి, తుక్కుగూడ కూరగాయల మార్కెట్ ప్రాంతాల్లో కమిషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించి పారిశుద్ధ్య పనుల పురోగతిని పరిశీలించారు. అక్కడ జరుగుతున్న శుభ్రత కార్యక్రమాలపై అధికారులు, పారిశుద్ధ్య కార్మికులతో సమీక్ష నిర్వహించారు. గార్బేజ్ వల్నరబుల్ పాయింట్ల (GVP) నిర్మూలనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.నిర్మాణ వ్యర్థాలు (C&D వెస్ట్) ఎక్కడా పేరుకుపోకుండా వెంటనే తొలగించాలని అధికారులకు ఆదేశించారు. అలాగే రహదారులు, అంతర్గత రోడ్లు ,పార్కులు, సరస్సులు, ప్రభుత్వ కార్యాలయాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజా పాలన
 - ప్రగతి ప్రణాళికలో భాగంగా నగరంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు మరింత మెరుగుపడేలా కృషి చేయాలని అధికారులకు, సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.తుక్కుగూడలో మధ్యలో నిలిచిపోయిన సమీకృత మార్కెట్ నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు అవసరమైన ప్రతిపాదనలు వెంటనే పంపించాలని కూడా అధికారులను ఆదేశించారు. మహిళ పారిశుద్ధ్య కార్మికులకు ప్రశంస... శుభాకాంక్షలుతుక్కుగూడ పర్యటనలో భాగంగా కమిషనర్ ఆర్ వి కర్ణన్ మహిళా పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడారు.క్షేత్ర స్థాయిలో పారిశుద్ధ్య కార్యక్రమాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు

. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.వారి సేవలను ప్రత్యేకంగా ప్రస్తావించి అభినందించిన కమిషనర్.. మహిళా పారిశుద్ధ్య కార్మికులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మెతుకుసీమలో అన్నింటా 'ఆమె'

- మూడు జిల్లాల్లో ముగ్గురు కలెక్టర్లుగా మహిళామణులు.
- పరిపాలన నుంచి రాజకీయాల వరకు మహిళల సత్తా.



**ఉమ్మడి మెదక్ జిల్లా మార్చి 08 (వుదయం ప్రతినిధి) :** మెతుకుసీమగా పేరుగాంచిన ఈ ప్రాంతంలో మహిళలు అన్ని రంగాల్లో తమ ప్రతిభను చాటుతూ ముందుకు సాగుతున్నారు. ఒకప్పుడు ఇంటి గడప దాటని మహిళలు ఇప్పుడు పరిపాలన నుంచి రాజకీయాల వరకు కీలక బాధ్యతలు చేపట్టి సమాజంలో తమ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకుంటున్నారు.ప్రస్తుతం మెతుకుసీమ పరిధిలోని మూడు జిల్లాల్లో జిల్లా కలెక్టర్లుగా మహిళలే బాధ్యతలు నిర్వర్తించడం విశేషం. అలాగే నగర పోలీస్ కమిషనర్ (సీపీ), టీజీఐఐ సీ చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి, జిల్లాలో మున్సిపల్ చైర్మన్ పర్సన్లు పదవుల్లో కూడా మహిళలు ఉండటం ఈ ప్రాంతంలో మహిళా సాధికారతకు నిదర్శనంగా నిలుస్తోంది. పరిపాలన వ్యవస్థలో కీలక నిర్ణయాలు తీసుకుంటూ, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో మహిళా అధికారులు సమర్థంగా పని చేస్తున్నారు.
అంతేకాకుండా ప్రభుత్వంలోని పలు ముఖ్య శాఖల్లో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారు. గ్రామస్థాయిలో సర్పంచ్‌లుగా, మండల స్థాయిలో ప్రజాప్రతినిధులుగా, పట్టణాల్లో కార్పొరేటర్లుగా మహిళలు ప్రజలకు సేవలు అందిస్తున్నారు. గ్రామాభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, సంక్షేమ పథకాల అమలు వంటి విషయాల్లో మహిళా ప్రజాప్రతినిధులు చురుకుగా వ్యవహరిస్తున్నారు.రాజకీయ రంగంలో కూడా మహిళలు వెనుకబడటం లేదు. ప్రధాన రాజకీయ పార్టీల జిల్లా అధ్యక్షురాలులుగా మహిళలు బాధ్యతలు నిర్వహిస్తూ పార్టీ కార్యక్రమాలను సమర్థంగా ముందుకు తీసుకెళ్తున్నారు. ఎన్నికల సమయంలోనే కాకుండా ప్రజల సమస్యల పరిష్కారంలో కూడా వారు చురుకుగా పాల్గొంటున్నారు. ఇలా పరిపాలనలోనూ, రాజకీయాల్లోనూ మహిళలు తమ ప్రతిభను నిరూపించుకుంటూ సమాజంలో కొత్త దారులు చూపుతున్నారు. మెతుకుసీమలో మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావడం సమాజంలో మారుతున్న ఆలోచనలకు, మహిళా సాధికారతకు ప్రతీకగా నిలుస్తోంది.ఇప్పటి పరిస్థితిని చూస్తే మెతుకుసీమలో ఎక్కడ చూసినా 'ఆమె' అడుగుజాడలు కనిపిస్తున్నాయి. నిర్ణయాలు తీసుకునే స్థానాల్లో మహిళలు ఉండటం వల్ల పరిపాలన మరింత ప్రజల దగ్గరకు చేరుతోందని స్థానికులు భావిస్తున్నారు. మహిళలు సాధిస్తున్న ఈ విజయాలు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిగా నిలుస్తున్నాయి.





### పోలీస్ స్టేషన్ లో ఘనంగా
## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**మేడిపల్లి వుదయం ప్రతినిధి మార్చి 08.**
అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం మేడిపల్లి పోలీస్ స్టేషన్లో, మేడిపల్లి ఏసిపి మోహన్ మేడిపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవిందరెడ్డి, డీటేక్టీవ్ ఇన్స్పెక్టర్ ఎలక్షన్ రెడ్డి ల ఆధ్వర్యంలో స్టేషన్లో విధులు నిర్వర్తిస్తున్న మహిళ కానిస్టేబుల్ లకు మరియు మహిళా సిబ్బందికి ఘనంగా సన్మానించారు,ఈ సన్మాన కార్యక్రమంలో ఏసిపి, ఇన్స్పెక్టర్ లు మాట్లాడుతూ.... మహిళలు అన్ని విధాలుగా రాణిస్తున్నారని, మహిళలు తలుచుకుంటే సాధించడం అంటూ ఏదీ లేదని, అమ్మగా, గృహిణిగా, ఉద్యోగినిగా అన్ని రంగాలలో వారి పాత్ర అద్భుతంగా పోషిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐలు, మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### క్యాన్సర్ ముందస్తు
## నివారణ చర్యలు శుభపరిణామం

- షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"
- షాద్ నగర్ ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో హెచ్‌పీవీ టీకా వ్యాక్సినేషన్




**హైదరాబాద్, మార్చి 08 (వుదయం ప్రతినిధి) :**
మహిళల్లో వేగంగా విస్తరిస్తోన్న గర్భాశయ ముఖ ద్వార (సర్వైకల్) క్యాన్సర్ ముందస్తు నివారణ చర్యల్లో భాగంగా ప్రభుత్వం చేపట్టిన హెచ్‌పీవీ టీకా మందు వల్ల మహిళలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" పేర్కొన్నారు.
14 ఏళ్ల బాలికలకు పంపిణీ చేసేందుకు రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో ప్రభుత్వ ఆధ్వర్యంలో హెచ్‌పీవీ టీకా వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ లాంచనంగా ప్రారంభించారు. డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ విజయలక్ష్మి, ఆస్పత్రి డాక్టర్ విష్ణువర్ధన్ తదితరుల ఆధ్వర్యంలో ఆసుపత్రిలో జరిగిన కార్యక్రమంలో మొదటి హెచ్.పి.వి టీకా డోసును సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమాజంలో ప్రస్తుతం క్యాన్సర్ మహమ్మారి పెరిగిపోతుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దీనిని పారదోలవడానికి ఎంతో కృషి చేస్తున్నాయని అన్నారు. వ్యాక్సిన్ వేయించుకునేందుకు బాలిక తన తల్లిదండ్రుల తోసహా ఆరోగ్యకేంద్రానికి ఆధార్ కార్డుతోసహా రావాలనీ నిర్ణీత ఫారంలో వివరాలను నింపిన తర్వాత వాటిని ఆధార్ కార్డుకు లింకైన ఫోన్ నంబరుతో యువిన్ పోర్టల్‌లో నమోదుచేసి ఆయుష్మాన్ భారత్ (అభా)ఐడీని ఇస్తారన్నారు. దీని ఆధారంగా బాలిక ఫోటోను నిర్ధారించుకుని టీకామందు వేస్తారనీ, ఆ వెంటనే వ్యాక్సిన్ వేయించుకున్నట్టుగా బాలికకు యువిన్ పోర్టల్‌లో సర్టిఫికెట్ జారీఅవుతుందనీ ఎమ్మెల్యే పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బస్వం, వైస్ చైర్మన్ అందె మోహన్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, డిప్యూటీ డీఎంహెచ్ఓ విజయలక్ష్మి, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, మాజీ జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి, కౌన్సిలర్లు మురళీ మోహన్(అప్పి), దిలీప్,బచ్చలి నరేష్ ముబారక్ అలీ ఖాన్, గంగమనిసత్తయ్య, శ్రీనివాస్, మధవులు, ఖదీర్, సాధిక్
 తదితరులు పాల్గొన్నారు..



## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

- మహిళా శానిటేషన్ సిబ్బందికి
- ఘన సన్మానం.
- మహిళా పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ.
- అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన రంగరాయ ప్రసాద్

**కుత్బుల్లాపూర్, మార్చి 8 ,(వుదయం ప్రతినిధి ),**
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిజాంపేట్ సర్కిల్ కె టీ అర్ కాలనీలో నిజాంపేట్ సర్కిల్ బి అర్ ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, 11వ డివిజన్ మాజీ కార్పొరేటర్ రవి కిరణ్ ఆధ్వర్యంలో 150 మంది శానిటేషన్ మహిళా కార్మికులను ఘనంగా సన్మానించి వారికి చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిజాంపేట్ సర్కిల్ బి అర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ మాట్లాడుతూ స్త్రీ లేకపోతే జననం లేదు. స్త్రీ లేకపోతే గమనం లేదు. స్త్రీ లేకపోతే సృష్టిలో జీవం లేదు. స్త్రీ లేకపోతే అసలు సృష్టే లేదని కంటికపాపలా కాపాడేది స్త్రీమూర్తి అని అన్నారు.
ఈ సందర్భంగా మహిళకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి అర్ ఎస్ పార్టీ నాయకులు బొబ్బ శ్రీనివాస్, ప్రదీప్ తాళ్ళూరి, కాలనీ అధ్యక్షులు రామకృష్ణ, కాలనీ వాసులు, పారిశుద్ధ మహిళా కార్మికులు,
 తదితరులు పాల్గొన్నారు.

### 131డివిజన్ కాంగ్రెస్ పార్టీలోకి
## భారీ చేరికలు



**కుత్బుల్లాపూర్, మార్చి 8, (వుదయం ప్రతినిధి )**
,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలాన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో 131 డివిజన్ మాజీ కార్పొరేటర్ కేఎం గౌరీష్, గిరి యువ నాయకులు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లోకి భారీ చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజలకు అందాల్సిన అనేక సంక్షేమ పథకాలను నిర్లక్ష్యం చేసిందని, కానీ ప్రస్తుత ప్రజాపాలన ప్రభుత్వం ప్రతి అర్హుడికి సంక్షేమ పథకాలు అందించే దిశగా పనిచేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అపెక్స్ కమిటీ మెంబర్ రషీద్, లక్ష్మారెడ్డి, (మాజీ వైస్ చైర్మన్), మన్నె రాజు (మాజీ ఫిషరీస్ చైర్మన్ - మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా), ముత్తే శ్రీనివాస్, రమేష్, సూరిబాబు, ఖయ్యూం, హఫీజ్, జానీ, అక్బర్, నరేందర్, ఫోటో స్టూడియో రాజు, శ్యామ్, భగవాన్ రెడ్డి, సురేందర్ రెడ్డి, రమణ రెడ్డి, భాస్కర్ రెడ్డి, అరుణలత, సుజాత, లక్ష్మి, శ్రీధర్ రెడ్డి, రామచంద్ర, రమేష్, మధుకర్ రెడ్డి, నరేంద్ర, రాజు (131 డివిజన్ దళిత సంఘాల చైర్మన్),తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో ఎస్‌బీఐ గ్రీన్ మారథాన్

* సుస్థిర భవిష్యత్తు కోసం వేలాది రన్నర్ల పరుగులు
* హైదరాబాద్ సెంట్రల్ విశ్వవిద్యాలయంలో ఉత్సాహంగా నిర్వహణ




**హైదరాబాద్, మార్చి 08 (వుదయం ప్రతినిధి) :**
పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించేందుకు నిర్వహిస్తున్న ఎస్‌బీఐ గ్రీన్ మారథాన్ సీజన్-6 హైదరాబాద్‌లో ఆదివారం ఘనంగా జరిగింది. హైదరాబాద్ సెంట్రల్ విశ్వవిద్యాలయం పరిధిలోని సుకోన్ గ్రౌండ్స్‌లో జరిగిన ఈ మారథాన్‌లో 4,000 మందికిపైగా రన్నర్లు పాల్గొన్నారు. ప్రొఫెషనల్ రన్నర్లు, విద్యార్థులు, కుటుంబ సభ్యులు, కార్పొరేట్ బృందాలు, ఫిట్‌నెస్ గ్రూపులు, రక్షణ సిబ్బంది ఉత్సాహంగా పరుగులు తీశారు. ఈ మారథాన్‌ను ఎస్‌బీఐ చీఫ్ జనరల్ మేనేజర్ ఎస్. రాధాకృష్ణన్, జనరల్ మేనేజర్లు రవి కుమార్ వర్మ, సతీష్ కుమార్, డీజీఎం & సీడీఓ పంకజ్ ప్రియదర్శి, రేడియో మిర్చి ఇండియా ఆపరేషన్స్ హెడ్ సుశాంత పాండా, సౌత్ హెడ్ రవి చైతన్య ప్రారంభించారు.పర్యావరణ హిత కార్యక్రమంగా నిర్వహించిన ఈ మారథాన్‌లో ఆర్గానిక్ టీషర్టులు, నాటదగిన బిబ్‌లు, పునర్వినియోగం చేసే గుడ్డ గిఫ్ట్ బ్యాగులు వినియోగించారు. వ్యర్థాలను వేర్వేరు కేటగిరీలుగా సేకరించే ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశారు.మారథాన్‌లో 5 కిలోమీటర్లు, 10 కిలోమీటర్లు, హాఫ్ మారథాన్ విభాగాల్లో పోటీలు నిర్వహించారు. హైదరాబాద్ సెంట్రల్ విశ్వవిద్యాలయం పచ్చని పరిసరాల్లో జరిగిన ఈ కార్యక్రమం "రన్ ఫర్ గ్రీనర్ ఇండియా" సందేశాన్ని ప్రతిధ్వనింపజేసింది.

### వైభవంగా ప్రారంభమైన వీరభద్ర స్వామి నవాహ్నిక బ్రహ్మోత్సవాలు




**జిన్నారం మార్చి 8(వుదయం ప్రతినిధి)**
గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని వీరన్న గూడెం శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో ఆదివారం నవాహ్నిక బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ మధ్య ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో పాలకమండలి సభ్యులు పూర్ణకుంభంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి అభిషేకాలు భద్రకాళి అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ... ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 12న అగ్నిగుండాలు,13న స్వామివారి కల్యాణ మహోత్సవం, 14న రథోత్సవం ఘట్టాలను నిర్వహించనున్నట్లు చెప్పారు. బ్రహ్మోత్సవాలకు పెద్ద ఎత్తున భక్తులు తరలిరావాలని కోరారు. ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని పువ్వులతో అలంకరించారు. కార్యక్రమంలో ఈవో శశిధర్ గుప్తా పాలకమండలి సభ్యులు నాయకులు అర్చక బృందం, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి పేదలకు గొప్పవరం



నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్, మార్చి 8, (వుదయం ప్రతినిధి**
,కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని 284 డివిజన్ గణేష్ నగర్ కాలనీ వాసులు బోలె సుబ్బారావు గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతు నిమ్స్ హాస్పిటల్ చికిత్స పొందుతున్నారు. చికిత్సకి సరిపడ్డ డబ్బులు లేక స్థానిక మాజీ కార్పొరేటర్ కే ఏం గౌరీష్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని సంప్రదించగా వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితురాలికి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 2,50,000/ ల సీఎం సహాయనిధి ఎల్వోసీ ని మంజూరి చేయించారు. రూ 2,50,000/ (రెండు లక్షల యాభై వేల రూపాయలు ) మంజూరి పత్రాలను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సుబ్బారావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళ నాయకులు,
 కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అల్లాహ్ చల్లని ఆశీస్సులతో అందరూ బాగుండాలి

- షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"
- ఫరూక్ నగర్ ఈద్గా వద్ద పెద్ద ఎత్తున ఇఫ్తార్ విందు
- మైనార్టీ నేత జమ్రుద్ ఖాన్, ఎండి ఫర్దీన్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు విందు
- పెద్ద ఎత్తున హాజరైన ముస్లిం మత పెద్దలు నాయకులు ప్రజలు



**హైదరాబాద్, మార్చి 08 (వుదయం ప్రతినిధి) :**
అల్లాహ్ చల్లని ఆశీస్సులతో అందరూ బాగుండాలనీ షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"అన్నారు. షాద్ నగర్ పట్టణంలో స్థానిక మైనార్టీ నేతలు జమ్రుద్ ఖాన్, ఎండి ఫర్దీన్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఫరూక్ నగర్ ఈద్గా వద్ద ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వానికి సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. ఆయనతోపాటు స్థానిక మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందేమోహన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, ఎండి ఇబ్రహీం, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, సర్వర్ పాష, అసద్ ముక్తార్ అలీ, ఆసియాన యూసుఫ్ బామస్,కౌన్సిలర్ పెంటయ్య, మురళి మోహన్ అప్పి, సాదిక్, వీర్లపల్లి అన్వర్, మహబూబ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రంజాన్ ఉపవాసాల దీక్ష విరమణ సందర్భంగా మైనార్టీ నేతలకు ఎమ్మెల్యే శంకర్ వారికి ఖర్జూరం పండ్లను స్వయంగా తినిపించారు. ఒకరికొకరు పండ్లను తినిపించుకొని ఉపవాసాన్ని విరమించారు. అనంతరం ప్రార్థనలు జరిగాయి. ఈ సందర్భంగా ఇఫ్తార్ విందు అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మీడియాతో మాట్లాడుతూ.. అల్లా దయతో సమాజంలో అందరూ బాగుండాలని శాంతి దయ కరుణ సామరస్యం రంజాన్ సందర్భంగా అందరిలో వెల్లివిరియాలని తెలిపారు. రంజాన్ మాసంలో ధర్మ పరిరక్షణ కోసం ముస్లిం సోదరులు కఠిన ఉపవాస దీక్షలు చేపడతారని తెలిపారు. పదిమంది బాగుపూరే ముస్లిం సమాజంలో ఐక్యతగా ఉంటూ అందరికీ ఆదర్శంగా నిలుస్తారని ఎమ్మెల్యే శంకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జమ్రుద్ ఖాన్, ఫర్దీం, మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బస్వం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్ మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం,,కౌన్సిలర్లు పెంటయ్య, మురళీ మోహన్(అప్పి), బచ్చలి నరేష్, చందు, అన్వర్, సర్వర్ పాషా, మహబూబ్, సాధిక్, గంగమోని సత్తయ్య, బీరప్ప గోవర్ధన్ గౌడ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### పల్లె ప్రకృతి వనాలు శుభ్రంగా,
### ఆహ్లాదకరంగా ఉండే విధంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ బి.చంద్ర శేఖర్**

**నల్గొండ,మార్చి 8, (వుదయం ప్రతినిధి )**
నల్లగొండ మండలం, చందనపల్లి గ్రామంలోని పల్లె ప్రకృతి వనం, డంపింగ్ యార్డులను సందర్శించారు.పల్లె ప్రకృతి వనంలో మంచి పూల మొక్కలు, నీడనిచ్చే చెట్లు ఇతర ఉపయోగకరమైన మొక్కలను పెంచాలని సూచించారు.గ్రామ ప్రజలు, పిల్లలు విశ్రాంతి తీసుకునేలా ప్రకృతి వనాన్ని అందంగా తీర్చిదిద్దాలన్నారు.అలాగే గ్రామంలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్‌ను సమర్థవంతంగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా డంపింగ్ యార్డ్‌లోనే వేయాలని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు తెలిపారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు కలిసి పనిచేయాలని కలెక్టర్ తెలిపారు.

# పదవ తరగతి పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి



- ఎమ్మెల్యే జారె

అశ్వరావుపేట మార్చి 8 (వుదయం ప్రతినిధి):

ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అశ్వారావుపేట మండలంలోని అనంతారం గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల మరియు పెద్దవాగు ప్రాజెక్ట్ పరిధిలో ఉన్న గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలను సందర్శించారు ఈ సందర్భంగా పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల విద్యా సామర్థ్యం వసతి సదుపాయాలను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారుత్వరలో జరగనున్న పదవ తరగతి పరీక్షలు దృష్టిలో పెట్టుకొని విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు ప్రతి విద్యార్థి పై వ్యక్తిగత దృష్టి పెట్టి ప్రత్యేకంగా బలహీనంగా ఉన్న విద్యార్థులకు అదనపు తరగతులు నిర్వహించి ఉత్తీర్ణత శాతాన్ని పెంచేలా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు గిరిజన ప్రాంతాల విద్యార్థులు కూడా ఉన్నత విద్యను సాధించి మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని ప్రభుత్వం విద్యార్థుల అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తుందని పేర్కొన్నారు పాఠశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారుఈ కార్యక్రమంలో అశ్వారావుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, తదితరులు పాల్గొన్నారు

# థ్యాంక్యూ సీఎం

- రేవంత్ రెడ్డిని కలిసిన ఉమ్మడి వరంగల్ ఎంపీ, ఎమ్మెల్యేలు
- యుజిడి నిధుల కేటాయింపునకు కృతజ్ఞతలు

హనుమకొండ, మార్చి 08 (వుదయం జిల్లా ప్రతినిధి) :



వరంగల్, హనుమకొండ, కాజీపేట నగరాల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (UGD) నిర్మాణానికి భారీ స్థాయిలో నిధులు కేటాయించిన నేపథ్యంలో ఆ ప్రాంత ప్రజాప్రతినిధులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్నికల సమయంలో త్రినగరాల అభివృద్ధి కోసం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ మేరకు రూ.5257.20 కోట్ల భారీ నిధులను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించినందుకు ఎంపీ కడియం కావ్య, పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కేఆర్ నాగరాజు, శాసన మండలి సభ్యులు, బస్వరాజు సారయ్య ముఖ్యమంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, నాడు ఎన్నికల్లో వరంగల్ ప్రజల చిరకాల వాంఛ నెరవేర్చాలని ముఖ్యమంత్రి ని కోరడం నేడు నిధులు మంజూరు చేసి పనులకు పరిపాలన పరమైన అనుమతులు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. నాపై అమితమైన నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన ప్రజలకు నిలబెట్టుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. నగర అభివృద్ధికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్ట్ కీలకమైందని తెలిపారు. చాలా సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భారీ స్థాయిలో నిధులు కేటాయించడం సంతోషకరమని పేర్కొన్నారు. జనాభా పెరుగుతున్న నేపథ్యంలో ఆధునిక మౌలిక వసతులు అత్యవసరమని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ అమలులోకి వస్తే నగరాల్లో పారిశుధ్య పరిస్థితులు మెరుగుపడటంతో పాటు ప్రజలకు ఆరోగ్య పరిరక్షణలో కూడా ఎంతో మేలు జరుగుతుందని ఆయన అన్నారు.ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అభివృద్ధికి కొత్త దిశను చూపుతుందని, భవిష్యత్తులో నగరాన్ని ఆధునిక మౌలిక వసతులతో అభివృద్ధి చేసే దిశగా ఇది కీలకమైన అడుగుగా నిలుస్తుందని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా వరంగల్ ప్రజల తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రజా ప్రతినిధులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.



# జిల్లా కలెక్టరేట్‌లో పరిసరాల పరిశుభ్రత

- పాల్గొన్న కలెక్టర్, అధికారులు, సిబ్బంది

వరంగల్, మార్చి 08 (వుదయం జిల్లా ప్రతినిధి) :

ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆదివారం రోజున జిల్లా కలెక్టరేట్ లో పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. సంధ్యా రాణి, డీఆర్వో విజయలక్ష్మి, సిబ్బంది పాల్గొని కార్యాలయ పరిసరాలు మరియు చాంబర్లను పరిశుభ్రం చేసే కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ లోని వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది కలిసి కార్యాలయ గదులు, కారిడార్లు, సమావేశ మందిరాలు మరియు ప్రాంగణాన్ని శుభ్రపరిచారు. కార్యాలయ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ఆరోగ్యకరమైన మరియు సానుకూలమైన పని వాతావరణం ఏర్పడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాల్లో పరిశుభ్రత, క్రమశిక్షణ, సమర్థవంతమైన సేవలందించే వాతావరణాన్ని నెలకొల్పడం లక్ష్యంగా పరిశుభ్రత కార్యక్రమాలు జిల్లావ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పరిశుభ్రతను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు. కార్యాలయాలకు వచ్చే ప్రజలకు కూడా పరిశుభ్రతపై మంచి సందేశం అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ లోని ఏవో విశ్వ ప్రసాద్, వివిధ విభాగాల పర్యవేక్షకులు సిబ్బంది పాల్గొన్నారు.

# టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో మహిళ చైతన్య సదస్సు



మధిర మార్చి 8, వుదయం ప్రతినిధి:

మహిళా సాధికారతే సమాజాభివృద్ధికి పునాది అని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మధిర మండల ఉపాధ్యక్షురాలు కాజా సునీత అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక టీఎస్ యుటిఎఫ్ మధిర డివిజన్ కార్యాలయము నందు టీఎస్ యుటిఎఫ్ మధిర మండల కార్యదర్శి జిబిఎంఎస్ రాణి అధ్యక్షతన మహిళా చైతన్య సదస్సు నిర్వహించబడింది.ఈ చైతన్య సదస్సుకు ముఖ్య వక్తగా హాజరైన కాజా సునీత మాట్లాడుతూ,మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధిని సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.నేటి ఆధునిక సమాజంలో కూడా మహిళలలు, బాలబాలికల మీద అత్యాచారాలు జరగటం దురదృష్టకరమని అటువంటి లైంగిక దాడులు జరిగినప్పుడు నేరస్తులు ఎంతటి వారైనా శిక్ష పడే విధంగా న్యాయ చట్టాలను మరింతసమర్ధవంతంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు. అర్ధ రాత్రికూడా మహిళలు స్వేచ్ఛగా సంచరించినప్పుడే ఈ దేశానికి నిజమైన స్వాతంత్రం వచ్చినట్లు అని జాతిపిత మహాత్మా గాంధీ చెప్పిన మాటలు స్వాతంత్రం వచ్చి దాదాపు 80 సంవత్సరాలు అవుతున్నా కూడా నానాటికి సమాజంలో మహిళల పట్ల జరుగుతున్న లైంగిక దాడులు,అత్యాచారాలు మహిళల మనుగడకే ప్రశ్నార్ధకంగా మారుతున్నాయని ఆమె ఆందోళన వెలిబుచ్చారు.మహిళలు ఎక్కడ అభివృద్ధి చెందుతారో ఆ సమాజమైనా,ఆ దేశమైనా అభివృద్ధి చెందుతుందని ప్రభుత్వాలు కూడా మహిళల అభివృద్ధి కోసం మరింత చట్టాలు చేయాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు.మన దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు శ్రీమతి సావిత్రిబాయి పూలేని ఆదర్శంగా తీసుకొని నేటి తరం ఉపాధ్యాయులు బాలికా విద్య కోసం నిరంతరం కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు.మహిళా చైతన్య సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన మధిర మున్సిపాలిటీ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం మాట్లాడుతూ టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం సందర్భంగా చైతన్య సదస్సు నిర్వహించటంఅభినందనీయమనిస్త్రీలు అభివృద్ధి చెందినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని,సమాజంలో స్త్రీల పట్ల లైంగిక చర్యలు, వేధింపులు, జరగకుండా పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు మార్గదర్శనం చేస్తూ బోధన చేయాలని ఆమె ఈ సందర్భంగా మహిళాఉపాధ్యాయులకుపిలుపునిచ్చారు సందర్భంగా మధిర మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులను టీఎస్ యుటిఎఫ్ మహిళా ఉపాధ్యాయులు శాలువాతో ఘనంగా సన్మానించి నారు.ఈ మహిళా చైతన్య సదస్సులో టీఎస్ యుటిఎఫ్ మహిళా నాయకులు జీవి విజయలక్ష్మి,చెడె రాణి,కంభంపాటి శోభారాణి, హేమా మాలిని,సంధ్య లక్ష్మి, వైవి రమణ,ఎం నాగమణి, కొరకప్పులు సుజాత,శాంత కుమారి,కే జ్యోతి పీవీ రమణమ్మ జానకి దేవి, హసీనా బేగం, జే విజయ, బి రాణి, ప్రమీల ,కావ్య ,షేక్ నసీమా, నసీమా సుల్తానా, వీణ, జ్యోతి, పద్మావతి. శరణ్య, తదితరులు పాల్గొన్నారు. టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ నాగూర్ వలి, ప్రాంతీయ కార్యాలయం కన్వీనర్ ఏ వినోద రావు మధిర మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బండారు నాగరాజు ఈ వీరయ్య ట్రెజరర్ బి చెన్నయ్య, ప్రాంతీయ కార్యాలయం కోశాధికారి మహమ్మద్ రఫీ ఎస్డబ్ల్యుఎఫ్ కన్వీనర్ మల్లరాజు,టీఎస్ యుటిఎఫ్ సీనియర్ నాయకులు కొలగాని శ్రీనివాసరావు, ఎస్కే లాల అహ్మద్ ,ఊట్ల కొండలరావు,పఠాన్ బాజీ ఖాన్,లంక నాగేశ్వరరావు, తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# నూతన ఒరవడికి శ్రీకారం



- సేవకు సెల్యూట్.
- రహదారికి ప్రఫుల్ దేశాయ్ మార్గ్ గా నామకరణం.
- మున్సిపల్ కమిషనర్‌కు అరుదైన గౌరవం

కరీంనగర్ మార్చి 8 (వుద యం ప్రతినిధి);

కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని అలుగునూరు 8వ డివిజన్‌లో ఒక వినూత్న నిర్ణయం తీసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషిస్తూ నగర అభివృద్ధికి కృషి చేస్తున్న మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్‌కు గౌరవంగా స్థానిక ప్రజలు ఒక రోడ్డుకు ఆయన పేరును నామకరణం చేయడం ద్వారా కొత్త సంప్రదాయానికి శ్రీకారం చుట్టారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99లో భాగంగా ఆదివారం అలుగునూరులో కొత్త రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మనకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, 8వ డివిజన్ కార్పొరేటర్ కాల్వ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.అలుగునూరు ప్రాంతంలోని శ్రీ స్వయంభూ లక్ష్మీ గణపతి ఆలయం వరకు నిర్మించనున్న గ్రావెల్ రోడ్డు పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ డివిజన్‌లో రోడ్లు, వీధి దీపాలు, హైమాస్ట్ లైట్లు వంటి మౌలిక సదుపాయాలను సమగ్రంగా కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఎనిమిదవ డివిజన్ అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తామని, అవసరమైన నిధులను ప్రభుత్వం నుంచి మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.అలుగునూరు ప్రాంత అభివృద్ధి కోసం ప్రజలు చాలా రోజుల నుండి రోడ్డు మరియు వీధి దీపాలు లేకుండా ఉన్నారు ప్రజలు చేసిన విజ్ఞప్తిని వెంటనే స్వీకరించి రోడ్డు నిర్మాణానికి అనుమతి ఇచ్చినందుకు, వీధి దీపాలు, ఐమాక్స్ లైట్స్ పెట్టించినందుకు కృతజ్ఞతగా స్థానిక ప్రజలు, నాయకులు కలిసి ఈ రోడ్డుకు ప్రఫుల్ దేశాయ్ మార్గ్ గా నామకరణం చేశారు. నగర ప్రజలతో మమేకమై సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్న అధికారికి గౌరవంగా రోడ్డుకు ఆయన పేరు పెట్టడం అరుదైన ఘటనగా నిలిచింది. ప్రజా సేవలో అంకితభావంతో పనిచేసే అధికారులను గౌరవించే కొత్త సంప్రదాయానికి ఇది నాంది పలికిందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.



# హెచ్ పి వి సింగిల్ డోస్ వ్యాక్సిన్ పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే

పెద్దపల్లి మార్చి 08 (వుదయం ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఆదివారం రోజున గర్భాశయ క్యాన్సర్ (సర్వేకల్ కాన్సర్) నివారణ కోసం ఉపయోగించే హెచ్ పి వి వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణా రావు గారు..మొదటగా సంజన అనే అమ్మాయికి గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు డాక్టర్ల బృందంతో వాక్సినేషన్ చేయడం జరిగింది.అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఆసుపత్రిలో మహిళా సోదరిమణులతో కలిసి కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు..

**ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు గారు మాట్లాడుతూ...**

హ్యూమన్ పాపిలో మా వైరస్ హెచ్ పి వి వ్యాక్సిన్ ను 14 ఏళ్లు నిండిన బాలికలు తప్పనిసరిగా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వేసుకోవాలని తెలిపారు. గర్భాశయ క్యాన్సర్ నుంచి రక్షణ కల్పించడానికి శాస్త్రజ్ఞులు హెచ్ పి వి వ్యాక్సిన్ ను కనుగొన్నట్టు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో హెచ్ పి వి వ్యాక్సిన్ ప్రారంభించడం జరిగిందని తెలిపారు. 14 నుండి 15 సంవత్సరాల మధ్య వయసుగల ఆడపిల్లలందరికీ వ్యాక్సిన్ వేయించాలని సూచించారు. మూడు నెల్ల పాటు ఈ వ్యాక్సిన్ పెద్దపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రిలో అందుబాటులో ఉంటుందని తెలిపారు. 14 సంవత్సరాల బాలికలు తమ ఐడెంటిటీ ప్రూఫ్ తీసుకొని వారి తల్లిదండ్రులలో ఒకరిని తీసుకొని వస్తె ప్రభుత్వ డాక్టర్లు తల్లిదండ్రుల సమ్మతితో వ్యాక్సిన్ వేయడం జరుగుతుందని వివరించారు. అలాగే పెద్దపల్లి జిల్లా ఆస్పత్రిలో నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ఆస్పత్రిని 50 పడకల నుండి 100 పడకలకు గౌరవ ముఖ్యమంత్రి గారి సహకారంతో అభివృద్ధి చేసుకోవడం జరుగుతుందని మరో 8 నెలల్లో నూతన భవనం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. జిల్లా ఆస్పత్రిలో అందిస్తున్న వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఆసుపత్రిలో కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ వేడుకలు జరుపుకోవడం జరిగిందని మహిళ లేనిదే సృష్టి లేదని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గ మరియు జిల్లాలోని మహిళలందరికీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రి డాక్టర్ల బృందం గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు గారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, వైస్ చైర్మన్ ముస్తాన్ నాజ్ నయ్యర్ మరియు జిల్లా విద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

**మహిళా లేనిదే సృష్టి లేదు...**

పెద్దపల్లి నియోజకవర్గ మహిళా సోదరిమణులందరికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు... అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం రోజున మహిళా సోదరిమణులతో కలిసి కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు అనంతరం పెద్దపల్లి నియోజకవర్గ మరియు జిల్లాలోని మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయ రమణా రావు గారు...ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నుగ్గిళ్ల మల్లయ్య, వైస్ చైర్మన్ ముస్తాన్ నాజ్ నాయ్యర్ మరియు మహిళా కౌన్సిలర్లు మరియు మహిళా సోదరిమణులు తదితరులు పాల్గొన్నారు...

# వైభవంగా శ్రీలక్ష్మి నృసింహుని రథోత్సవం





- రథాల పై భక్తులకు దర్శనమిచ్చిన ముగ్గురు స్వాములు
- భక్తుల గోవింద నామస్మరణలతో మార్మోగిన పురవీధులు

ధర్మపురి మార్చి 08 (వుదయం ప్రతినిధి):

ధర్మపురి శ్రీలక్ష్మి నారసింహా స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామివారి రథోత్సవం వైభవంగా నిర్వహించగా ముఖ్య అతిధిగా మంత్రి అడ్లూరి.లక్ష్మణ్, పాల్గొన్నారు.అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.అనంతరం ఈఓ సంకటాల. శ్రీనివాస్ శేషవస్త్ర ప్రసాదం అందించగా అర్చకులు ఆశీర్వచ నాలు అందజేశారు.ప్రాతః కాలం నుండే సుదూర ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చి గోదావరి స్నానమాచరించి స్వామివారిని దర్శించు కున్నారు.యజ్ఞచార్యు లు చక్రపాణి. వామన్ కుమార్ నేతృత్వంలో ముఖ్య అర్చకులు నంబి. శ్రీనివాసచార్యులు, ఉప ప్రధాన అర్చకులు నెరేళ్ల శ్రీనివా సచార్యులు,వేద పండితులు బొజ్జా రమేష్ శర్మ,పాలేపు ప్రవీణ్ కుమార్ శర్మ,అర్చకుల మంత్రో చ్చారణల మధ్య ఈఓ సంకటాల. శ్రీనివాస్ పర్యవేక్షణలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.ఈ సందర్భంగా దేవాల యంలో ఉత్సవ హోవనం, పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రంగు రంగుల పువ్వులతో అలంక రించిన రథాలపై ముగ్గురు స్వాములను ఆశీనులను చేశారు. ముఖ్య అతిధిగా మంత్రి అడ్లూరి. లక్ష్మణ్ పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ శ్రీలక్ష్మీ నరసింహా స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న రథోత్సవంలో పాల్గొ న్నడం ఆనందంగా ఉందని,తెలంగాణ రాష్ట్ర ప్రజలు,నియోజకవర్గంలో ని ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.రానున్న పుష్కరాలకు మంత్రివర్గ ఉప సంఘం లో ప్రముఖ స్థానం కల్పించడం నరసింహా స్వామి ఆశీస్సులతో సాధ్యమైందని అన్నారు.రానున్న పుష్కరాలకు పెద్దఎత్తున నిధులు మంజూరు చేయించి పుష్కరాలను నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. భక్తులందరూ రథోత్సవం లో ముగ్గురు స్వాములను దర్శించుకుని స్వామివారికృపకు పాత్రులు కావాలని కోరారు.అనంతరంభక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.సాయంత్రం స్వామి వారి రథాలకు కొబ్బరికా య కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి,స్వామి వారి రథాలను భక్తుల గోవింద నామస్మరణల మధ్య పురవీధుల గుండా ఇసుక స్థంభం మీదుగా నంది కూడలి వద్ద ముగ్గురు స్వాములు భక్తులకు దర్శనమిచ్చారు.గోవింద నామస్మరణతో నంది కూడలి మార్మోగింది. అనంతరం అదే మార్గం గుండా రథాలు వెనుతిరిగి ఆలయానికి రాగా శ్రీ యోగ,ఉగ్ర నరసింహ,వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చిన అనంతరం గోదావరి నదికి ఊరేగింపుగా వెళ్లి శంకుచక్రాలతో చక్రతీర్థం,మంగళ స్నానాలు ఆచరించి షోడశోపచార పూజలు నిర్వహించారు.అనంత రం స్వామి వారికి పుష్ప యాగం, నాగవెల్లి పూజ నిర్వహించారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్నందున ఎలాంటి అవాంఛనీయ సంఘట నలు జరగకుండా ధర్మపురి సీఐ రాం నరసింహా రెడ్డి,జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్,మాల్యాల సీఐ రవి నేతృత్వంలో 10 మంది ఎస్సైలు ,152మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాట్లు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వేముల. నాగలక్ష్మి రాజేష్,వైస్ చైర్మన్ ఇందారపు.రామన్న,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు,కౌన్సిల ర్లు,తహశీల్దార్ శ్రీనివాస్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సంఘనబట్ల. దినేష్,దేవస్థానం సూపరిండెంట్ కిరణ్,సీని యర్ అసిస్టెంట్ అల్వాల్ శ్రీని వాస్,ధర్మకర్తల మండలి సభ్యు లు,అర్చకులు,సిబ్బంది,భక్తులు పాల్గొన్నారు.

# ఎన్ఐటీ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

- ముఖ్య అతిథిగా హాజరైన హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బజ్‌పాయి

కాజీపేట, మార్చి 08 (వుదయం ప్రతినిధి) :



నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ) వరంగల్ మహిళా సెల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు మార్చి 8, 2026న బోస్ హాల్‌లో ఘనంగా నిర్వహించబడాయి. అకాడెమియా మరియు సమాజంలో మహిళల సాధనలను, సేవలను గౌరవిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమం మహిళా సెల్ చైర్‌పర్సన్ ప్రొఫెసర్ ప్రియాంక చావ్లా స్వాగత ప్రసంగంతో ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆమె మహిళల సాధికారతకు అనుకూలమైన సహకార వాతావరణాన్ని విద్యా, వృత్తి రంగాల్లో అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బజ్‌పాయి, ఎన్ఐటీ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుద్ధి హాజరయ్యారు.ముఖ్య అతిథి చాహత్ బజ్‌పాయి మాట్లాడుతూ మహిళా సాధికారత, నాయకత్వం సమాన అవకాశాల ప్రాముఖ్యతను వివరించారు. సమానత్వం అభివృద్ధికి దారితీసే సమాజ నిర్మాణానికి సమిష్టి దృష్టి అవసరమని ఆమె పేర్కొన్నారు. ఎన్ఐటీ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుద్ధి మాట్లాడుతూ విద్య, పరిశోధన మరియు ఆవిష్కరణలలో మహిళల కీలక పాత్రను ప్రస్తావించారు.ఈ సందర్భంగా డైరెక్టర్ ముఖ్య అతిథిని సన్మానించారు. అలాగే సంస్థలో 25 సంవత్సరాల సేవ పూర్తి చేసిన మహిళా అధ్యాపకులను వారి విశిష్ట సేవలకు గుర్తింపుగా సన్మానించారు.ఐసీసీ చైర్‌పర్సన్ ప్రొఫెసర్ పాత్రి వెంకట శ్రీలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జాతీయ గీతంతో కార్యక్రమం ముగిసింది. తరువాత అతిథులకు హై టీ ఏర్పాటు చేశారు.




# సర్పంచ్ బి మద్దిలేటి కి ఘన సన్మానం

- స్త్రీ శక్తి సమాజానికి వెలుగు
- అమ్మను గౌరవించే దేశం ఎప్పటికి వెనుకబడదు భైరపురం సర్పంచ్ బి మద్దిలేటి

అలంపూర్ మార్చి 08 (వుదయం ప్రతినిధి):

జోగులాంబ గద్వాల జిల్లా ఉండవెల్లి మండల పరిధిలోని బైరాపురం గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అలంపూర్ నియోజకవర్గంలోని ప్రతి మహిళకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అంతర్జాతీయ మహిళల దినోత్సవం కార్యక్రమంని సర్పంచ్ బి మద్దిలేటీ ఎంపీవో ఖాజా పంచాయతీ సెక్రటరీ దస్తగిరి అంగన్వాడీ టీచర్ సుజాత ఆశ వర్కర్ బి మంజుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సర్పంచ్ బి మద్దిలేటి మాట్లాడుతూ గ్రామంలోని ఉపాధి హామీ పథకంలో వందరోజులు పని పూర్తి చేసుకొన్న సందర్భంగా గ్రామ రైతు వేదిక కార్యాలయం లో జయ్యమ్మను ఆదివారం శాలువాతో ఘనంగా సన్మానం చేసి ఆమెకు అభినందనలు తెలిపారు గ్రామంలో ప్రతి మహిళ ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ పథకంలో వంద రోజులు పనులుపూర్తి చేసుకుంటేనే గ్రామంలోని సిసి రోడ్లు అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతాయని ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు అలాగే మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సర్పంచ్ కోరారు సృష్టికి మూలం జగతికి ఆధారం అలుపెరుగని శ్రమతత్వం నారి శక్తికి వందనం సాధికారత లింగ సమానత్వం సాధించే దిశగా ప్రతి పనిలో పథకంలో ఆడబిడ్డలకు ప్రాధాన్యం రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అందుకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా రాష్ట్రంలో కూడా సంతోషకరంగా ఇలాంటి కార్యక్రమాలు జరుపుకోవడం సంతోషకరమని సర్పంచ్ బి మద్దిలేటి రైతు వేదికలో మాట్లాడారు ఈ కార్యక్రమంలో మండల ఎంపీవో ఖాజా ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న 2 ట్రాక్టర్ల పట్టివేత



**నిజాంసాగర్ మార్చి 8 (వుదయం ప్రతినిధి):**

ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న 2 ట్రాక్టర్ లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు నిజాంసాగర్ ఎస్ఐ శివకుమార్ తెలిపారు. సంగారెడ్డి జిల్లా కల్హేర్ మండలానికి చెందిన ఇద్దరూ వ్యక్తులు తమ రెండు ట్రాక్టర్ ల ద్వారా నల్లవాగు శివారులో నుండి ఎలాంటి ప్రభుత్వం అనుమతులు తీసుకోకుండా నల్లవాగు నుండి నుండి నిజాంసాగర్ మండలం వడ్డేపల్లి గ్రామం వైపు వెళ్తుండగా ట్రాక్టర్లను తనిఖీ చేయగా యదేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా తన ట్రాక్టర్ లలో అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా పట్టుకొని రెండు ట్రాక్టర్లను, ఇద్దరూ వ్యక్తులను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేనిదే ఇసుకను అక్రమ రవాణా చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని కేసు నమోదు చేయడంతోపాటు వాహనాన్ని సైతం జప్తు చేసుకుంటామని ఎస్ఐ వెల్లడించారు.

# కోర్టులో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు



**మహిళా న్యాయవాదులకు ఘన సన్మానం**

**ముఖ్య అతిథిగా జిల్లా జడ్జి అపర్ణ దేవి**

**పరకాల మార్చి 8 (వుదయం ప్రతినిధి):**

తెలంగాణ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ హనుమకొండ వారి ఆదేశానుసారం మండల న్యాయ సేవ అధికార సంస్థ పరకాల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ను పురస్కరించుకొని శనివారం రోజున పరకాల కోర్టులో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం ను ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా జడ్జి శ్రీమతి బి.అపర్ణదేవి జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ హన్మకొండ పాల్గొనడం జరిగింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని కోర్టు ఆవరణం లో మహిళా న్యాయవాదులు మహిళా ఉద్యోగులను ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఒక స్త్రీ చదువుకుంటే ఒక కుటుంబం బాగుపడుతుంది. ఒక కుటుంబం బాగు పడితే సమాజం మారుతుంది సమాజం మారితే దేశం అభివృద్ధి చెందుతుంది గృహిణి నుండి అంతర్జాతీయ శాస్త్రవేత్త వరకు ప్రతి రంగంలోనూ స్త్రీ తన సామర్థ్యాన్ని నిరూపించుకుంటుంది. ఒక ఇల్లు బాగుండాలన్న చెడిపోవాలన్నా ముఖ్య కారణం స్త్రీలు, శారీరకంగా మానసికంగా అత్యంత బలవంతులు వారి సహన శక్తి పట్టుదల కుటుంబం కోసం వారు చేసే త్యాగాలు అమోఘం. ప్రతి స్త్రీ ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలి.మహిళా దినోత్సవ కార్యక్రమం మహిళల అభ్యున్నతి కోసం జరుపుకునే కార్యక్రమం.. మహిళలందరికీ ప్రత్యేకంగా మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పరకాల పట్టణంలోని సబ్ జైలు ను సందర్శించిన హనుమకొండ జిల్లా జడ్జి అపర్ణ దేవి జైలు లోని ఖైదీలతో సంభాషిస్తూ వారి యొక్క స్థితిగతులను తెలుసుకొని ఖైదీలకు న్యాయ కోర్టులో చట్టాల గురించి లీగల్ సర్వీసెస్ అథారిటీ యాక్ట్ ఫ్రీ లీగల్ ఎయిడ్, పోక్సో యాక్ట్, డ్రగ్స్ దొంగతనం లాంటి వాటిపై అవగాహన కల్పించారు. అనంతరం సబ్ జైల్లో ఖైదీల యొక్క కేసుల గురించి అడిగి తెలుసుకొని అడ్వకేట్ పెట్టుకొని స్తోమత లేని వారికి న్యాయ సేవా సంస్థ వారు అర్హతను బట్టి అడ్వకేటును నియమిస్తారని ఖైదీలకు అవగాహన కల్పించారు. అనంతరం పరకాల పట్టణంలోని ప్రముఖ దైవ క్షేత్రమైన శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానం సందర్శించి స్వామివారిని దర్శించుకుని ఆలయ అర్చకులచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జ్ అపర్ణాదేవితోసీనియర్ సివిల్ జడ్జి రామలింగం పరకాల జూనియర్ సివిల్ జడ్జి సాయి.శరత్, బి.శ్రీవల్లి, పెండ్యాల భద్రయ్య ప్రెసిడెంట్ బార్ అసోసియేషన్ పరకాల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మెరుగు శ్రీనివాస్ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ అడ్వకేట్ కోర్టు సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# మహిళలకు విద్యాభివృద్ధి, సమాన హక్కులు

- **జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**
- **కలెక్టరేట్ లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు**

**వరంగల్, మార్చి 08 (వుదయం జిల్లా ప్రతినిధి) :**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా కాలెక్టరేట్ సిబ్బంది జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ను సన్మానించి కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. అనంతరం మహిళల సాధికారత, సమాన హక్కులు, విద్యా అభివృద్ధి, సమాజ అభివృద్ధిలో మహిళల పాత్రపై అధికారులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.మహిళలు కుటుంబ నిర్మాణంలోనే కాకుండా దేశ అభివృద్ధి లో కూడా కీలక పాత్ర పోషిస్తున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. విద్య, ఉపాధి, పరిపాలన, వ్యాపారం, విజ్ఞానం, రాజకీయాలు వంటి అన్ని రంగాల్లో మహిళలు తమ ప్రతిభను చాటుకుంటూ ముందుకు సాగుతున్నారని తెలిపారు. మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. మహిళల గౌరవం, భద్రత, సాధికారత కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని వివరించారు.ఈ సందర్భంగా కలెక్టరేట్ క్యాంటిన్ నిర్వాహకురాలు శ్రీదేవిని జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సన్మానించారు. ముద్ర రుణం పొందుతూ స్వయం



ఉపాధి ద్వారా కుటుంబ పోషణలో విజయవంతమైన వ్యాపారవేత్తగా ఎదిగిన ఆమె ఇటీవల ప్రధానమంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం గర్వకారణమని కలెక్టర్ అభినందించారు. ఆమె సాధించిన విజయం ఇతర మహిళలకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. సంధ్యారాణి, డీఆర్వో విజయలక్ష్మి, వరంగల్ ఆర్డీవో సుమ కలెక్టరేట్ ఏఓ విశ్వప్రసాద్‌తో పాటు జిల్లా కలెక్టరేట్‌కు చెందిన వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# హెచ్ పివి టీకా గర్భాశయ ముఖ ద్వారా కాన్సర్ బారి నుండి కాపాడుతుంది

- **ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**జయశంకర్ భూపాలపల్లి మార్చి 08(వుదయం జిల్లా ప్రతినిధి):**

హెచ్ పివి టీకా గర్భాశయ ముఖ ద్వారా కాన్సర్ బారి నుండి కాపాడుతుందని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో వైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన హెచ్‌పీవీ టీకా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భాశయ క్యాన్సర్‌ను నివారించడంలో హెచ్‌పీవీ టీకా ఎంతో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. 14 నుండి 15 సంవత్సరాలలోపు ఉన్న బాలికలు తప్పనిసరిగా ఈ టీకాను తీసుకోవాలని ఆయన సూచించారు. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నియంత్రణలో ఈ వ్యాక్సిన్ ప్రభావవంతంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. బాలికల ఆరోగ్యం కోసం తల్లిదండ్రులు అవగాహన పెంచుకొని టీకా వేయించేందుకు ముందుకు రావాలని ఆయన కోరారు. జిల్లాలో 14 నుండి 15 సంవత్సరాల మధ్య వయస్సు గల మొత్తం 2425 మంది బాలికలను గుర్తించినట్లు తెలిపారు. వీరందరికీ హెచ్‌పీవీ టీకా అందించే కార్యక్రమాన్ని ఆరోగ్య శాఖ చేపట్టిందని పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో ని ప్రధాన ఆసుపత్రితో పాటు మహాదేవ పూర్, చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో టీకా వేస్తారని సంక్షేమ శాఖల అధికారులు, విద్యాశాఖ అధికా



రులు విద్యార్థులకు అవగాహన కల్పించి వాక్సిన్ వేయించాలని సూచించారు. పిజిషియన్, పిడియాట్రిషన్, అనేస్థిషియా పర్యవేక్షణలో ఆర్యోగ్యం పరీక్షించి తదుపరి వాక్సిన్ ఇస్తున్నట్లు ఆయన తెలిపారుఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ ఛైర్మన్ బుర్రా కొమురయ్య, వైస్ ఛైర్మన్ అంబాల శ్రీనివాస్, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, ఉప వైద్యాధికారి డా శ్రీదేవి, డా ఉమాదేవి, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్‌గా బిరుదు రాధాకృష్ణ





**పెద్దపల్లి మార్చి 08 ( వుదయం ప్రతినిధి)**

ఎమ్మెల్యే విజయరమణ రావు గారు సుల్తానాబాద్ పట్టణంలో నిర్వహించిన హెల్త్ క్యాంపులో పాల్గొన్నారు.పదవి బాధ్యతలు స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయరమణ రావు గారు.. సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ఆదివారం రోజున గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు గారి సమక్షంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్‌గా బిరుదు రాధాకృష్ణ గారు పదవి బాధ్యతలను స్వీకరించారు.తదుపరి నూతనంగా ఎన్నికైన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపిన గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయ రమణ రావు గారు..ముందుగా గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు గారిని మున్సిపల్ కమిషనర్ గారు మరియు వేదపండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు..

ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్, బిరుదు రాధ కృష్ణ వైస్ చైర్మన్ అంతటి పుష్పలత మరియు మున్సిపల్ కమిషనర్ రమేష్, AMC చెర్మన్ మినిపల ప్రకాష్ రావు,మరియు ఉట్ల రమ వర ప్రసాద్, శ్రీగిరి శ్రీనివాస్, ఐల రమేష్,కౌన్సిలర్లు మరియు మహిళా సోదరిమణులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**కరీంనగర్, మార్చి 08 (వుదయం ప్రతినిధి) :**

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ లో ఘనంగా నిర్వహించారు. రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ.నిరంజన్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ లు నరేష్, లక్ష్మారెడ్డి, ఇతర సిబ్బంది ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లోని మహిళా సిబ్బందిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సిఐ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ రూరల్ మండలం లోని మహిళా సోదరీమణులందరికీ కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ తరుపున మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో మహిళా పోలీసులు సమాజానికి ఎంతో అవసరము మహిళా పోలీసులు కూడా మిగతా సిబ్బందితోపాటు రాత్రి అనకా పగలనకా విధులు నిర్వర్తిస్తున్నారనితెలిపారు. గ్రామాలలో ఉన్న విద్యార్థినిలు, మహిళలు వారికి అన్నివేళలా సహకరించాలని కోరారు. మహిళా పోలీసు సిబ్బంది గ్రామాలలో పాఠశాలలకు వెళ్లి అక్కడ చదువుతున్న విద్యార్థులకు అవగాహన సదస్సులు కూడా నిర్వహిస్తున్నాని చెప్పారు.ట్రాఫిక్ నిబంధనలు, సైబర్ నేరాలు, గంజా వంటి మత్తు పదార్థాల గురించి అవగాహన కార్యక్రమాలు చేపట్టి యువతకు మార్గదర్శకంగా నిలుస్తున్నారన్నారు. ఈ మధ్యకాలంలో మొబైల్ ఫోన్లలో అనవసరమైన పోస్టులు చేస్తుండగా వాటిని ఎవరు కూడా చూడకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించడం జరుగుతున్నదని, కావున మహిళా సిబ్బంది వలన గ్రామాలలోని మహిళా లోకం చాలా సంతోషంగా ఉండాలని సిబ్బంది తరపున కోరారు.






# గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

**మధిర మార్చి 8, వుదయం ప్రతినిధి:**

కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరల పెంపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ స్థానిక వైయస్సార్ సర్కిల్ నందు నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ నాయకత్వాన ప్రభుత్వం పేద ప్రజల పై పనులు భారాలు వేసి సంపన్నులకు పన్ను రాయితీలు ఇస్తుందని అన్నారు. ఫలితంగా ప్రజలు ఉపయోగించే నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని అన్నారు.దేశంలో కార్పొరేట్ కంపెనీలకు మేలు చేసేందుకే ధరలు పెంచుతున్నారని సాధారణ ప్రజలు దరాఘాతం వల్ల పడుతున్న ఇబ్బందులను కేంద్ర ప్రభుత్వం గమనించలేక పోతుందని అన్నారు.సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా ఈ నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శీలం నరసింహారావు మంద సైదులు పడకంటి మురళి ఓట్ల శంకర్రావు తేలపోలు రాధాకృష్ణ మఠం శ్రీనివాసరావు తలుపుల సాంబయ్య పెంటి వెంకట్రావు షేక్ శుకూర్ సిద్ధా సాహెబ్ ఎరుబోయిన రాము మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఇంటింటికి చెత్త సేకరణ



- **గ్రామ పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలి**
- **సర్పంచ్ గుర్రపు సుమిత్ర**

**నిజాంసాగర్ మార్చి 8 (వుదయం ప్రతినిధి) :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల అభివృద్ధి ప్రణాళిక ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిజాంసాగర్ మండలంలోని మాగి గ్రామంలో ఆదివారం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించినట్లు గ్రామ సర్పంచ్ గుర్రపు సుమిత్ర శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ గుర్రపు సుమిత్ర శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామాన్ని శుభ్రంగా ఉంచడం ప్రతి గ్రామస్థుడి బాధ్యత అని అన్నారు. గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి ప్రతి వార్డులో ఇంటింటికి తిరుగుతూ చెత్త సేకరణ చేపట్టామని తెలిపారు. ఇంటి వద్ద ఉన్న చెత్తను తడి, పొడి గా వేరు చేసి పంచాయతీ సిబ్బందికి ఇవ్వాలని మహిళలకు అవగాహన కల్పించామని చెప్పారు. అదేవిధంగా గ్రామంలోని డంపింగ్ యార్డ్‌ను కూడా శుభ్రపరిచే కార్యక్రమం నిర్వహించామని పేర్కొన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా డంపింగ్ యార్డ్‌కు మాత్రమే తరలించే విధంగా గ్రామస్తులు సహకరించాలని కోరారు. డంపింగ్ యార్డ్‌ను సక్రమంగా వినియోగిస్తే గ్రామంలో పరిశుభ్రత పెరుగుతుందని, వ్యాధులు తగ్గుతాయని గ్రామస్తులకు వివరించామని తెలిపారు. గ్రామ అభివృద్ధికి పరిశుభ్రత ఎంతో ముఖ్యమని, పరిశుభ్రమైన గ్రామం ఆరోగ్యకరమైన సమాజానికి దారి తీస్తుందని సర్పంచ్ అన్నారు. ప్రతి ఇంటి వద్ద పరిశుభ్రత పాటించడం, చెత్తను సరైన విధంగా పారవేయడం ద్వారా గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకోవచ్చని ఆమె పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి కోసం గ్రామస్థులు అందరూ గ్రామ పంచాయతీకి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మేంగారం కవిత పండరి, పంచాయతీ కార్యదర్శి భారతి, గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు, మహిళలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# అభివృద్ధి కార్యక్రమాలపై బీఆర్ఎస్ కౌన్సిలర్లు భేటి



**జిన్నారం మార్చి 8 (వుదయం ప్రతినిధి):**

గడ్డపోతారం మున్సిపల్ వైస్ ఛైర్మన్ మహేందర్ గౌడ్ ఆదివారం బీఆర్ఎస్ ఇన్చార్జ్ ఆదర్శ్ రెడ్డిని కలిసి నియోజకవర్గ అభివృద్ధిపై చర్చించారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చి, ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలంతా కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మాదారం మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, నూతన కౌన్సిలర్లు, నాయకులు ఆదర్శ్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.




# గద్వాలలో రైల్వే స్టేషన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**గద్వాల మార్చి 08 (వుదయం ప్రతినిధి):**

గద్వాల రైల్వే స్టేషన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కర్నూల్‌కు చెందిన ఐపీఎఫ్ వి. రామ్మోహన్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆర్‌పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ ఎస్. ధర్మారావు సిబ్బందితో కలిసి కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళ హెడ్ కానిస్టేబుల్ బి. పారిజాతమ్మ 575ను ఘనంగా సత్కరించారు. మహిళా ప్రయాణికులను గౌరవిస్తూ సన్మానించగా, వృద్ధ మహిళలకు శాలువాలు కప్పి ప్రత్యేకంగా అభినందించారు.

మార్చి 8 నుంచి 14 వరకు వారంరోజుల పాటు మహిళల భద్రత, గౌరవం, సాధికారతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. మహిళలకు రైల్వే ప్రాంగణాల్లో సురక్షిత వాతావరణం కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని ఆర్‌పీఎఫ్ అధికారులు వెల్లడించారు.

# వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



- **మంత్రి అడ్లూరి కి వినతి వడ్డెర సంఘం**

**ధర్మపురి మార్చి08 (వుదయం ప్రతినిధి):**

వడ్డెర కుల అభివృద్ధి కోసం వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.1000 కోట్ల నిధులు కేటాయించాలని తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శివరాత్ తిరుపతి డిమాండ్ చేశారు. ఆదివారం మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ వడ్డెర కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలని గతంలో పలువురు నాయకులు హామీ ఇచ్చారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో కూడా వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నప్పటికీ ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదని విమర్శించారు.రానున్న బడ్జెట్ అసెంబ్లీ సమావేశాల్లో వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని, ఎస్టీ జాబితాలో చేర్చేందుకు బిల్లు కేంద్రానికి పంపాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా వడ్డెర్లను సమీకరించి అసెంబ్లీ ముట్టడి చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**వెల్దండ మార్చి 8 (వు దయం ప్రతినిధి) :**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో లో భాగంగా ఆదివారం వెల్దండ గ్రామ పంచాయతీ పరిధిలోని పలు వసతి గృహాల ను గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు అదే విధంగా హాస్టల్ పరిసరాల్లో ఉన్న చెత్త చెదారం తొలగించి శుభ్రపరిచారు అనంతరం హాస్టల్ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.కార్యక్రమంలో ఉప సర్పంచి బస్నమోని శ్రీనివాస్, వార్డు సభ్యులు గోసుల కొండయ్య, పాలది



రంగనాథం,రేవల్లి రాజు,మారేపల్లి శ్రీను,ముదికొండ రమేష్,మసిగుండ్ల వెంకటేష్, బాదేపల్లి రమేష్, శేఖర్ ,కార్యదర్శి గిరిగౌడ్ ,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాను మోడల్ సిటీగా అభివృద్ధి చేస్తాం

- **జిల్లా కలెక్టర్, కుడా వైస్ ఛైర్మన్ చాహత్ బాజ్ పాయ్**
- **దేవన్నపేట, గోపాలపూర్, ఉనికిచెర్ల, ధర్మసాగర్ ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్, కూడా ఛైర్మన్ విస్తృత పర్యటన**

**ధర్మసాగర్, మార్చి 08 (వుదయం ప్రతినిధి) :**

హనుమకొండ జిల్లాను మోడల్ సిటీగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో జిల్లా కలెక్టర్, కుడా వైస్ ఛైర్మన్ చాహత్ బాజ్ పాయ్, కుడా ఛైర్మన్

ఇనగాల వెంకట్రామ్ రెడ్డితో కలిసి ఆదివారం దేవన్నపేట, గోపాలపూర్, ఉనికిచెర్ల, ధర్మసాగర్ పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు.

ఈ సందర్భంగా "మా సిటీ" వెంచర్ మరియు దాని పరిసర ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి ప్రాజెక్టులపై సమీక్ష నిర్వహించారు.ఫ్యూచర్ సిటీ హౌసింగ్పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆధునిక సౌకర్యాలతో కూడిన సిటీ హౌసింగ్ ప్రాజెక్టులను అభివృద్ధి చేసే అవకాశాలను పరిశీలించారు.

**క్రీడలు – ఈకో పార్క్ అభివృద్ధి:**

యువతకు ప్రోత్సాహం కలిగించే విధంగా అత్యాధునిక స్పోర్ట్స్ హబ్‌తో పాటు పర్యావరణ హితమైన ఈకో పార్క్ నిర్మాణానికి అనువైన ప్రదేశాలను పరిశీలించారు.ధర్మసాగర్ పరిసరాలను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి



చేయడంతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు అధికారులు తెలిపారు.

ఈ సందర్భంగా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ, అభివృద్ధి పనులకు సంబంధించిన సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, పెండింగ్‌లో ఉన్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ క్షేత్రస్థాయిలో చేరేలా అధికారులు కృషి చేయాలని సూచించారు.ఈ పర్యటనలో కుడా పీవో అజిత్ రెడ్డి, రెవెన్యూ శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## విద్యతో విజయాలు సాధించవచ్చు



ఘనంగా గ్రీన్ వుడ్ 20వ వార్షికోత్సవ వేడుకలు.

జయశంకర్ భూపాలపల్లి మార్చి 07(వుదయం జిల్లా ప్రతినిధి):

విద్యతో విజయాలు సాధ్యమని గ్రీన్ వుడ్ పాఠశాల విద్యార్థులు అనేక రంగాల్లో ఉన్నత పదవులలో ఉన్నారని జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు అన్నారు.శనివారం మండలకేంద్రంలోని గ్రీన్ వుడ్ పాఠశాల 20వ వార్షికోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్యా భవిష్యత్తుకు గట్టి పునాది అన్నారు.గ్రీన్ వుడ్ పాఠశాల లో విద్యనభ్యసించిన ఎందరో విద్యార్థులు ఉన్నత స్థానాల్లో ఉన్నారని దీనికి పాఠశాల క్రమశిక్షణతో అందుతున్న విద్యే కారణమని అన్నారు.గత 20 సంవత్సరాలుగా ప్రతీ సంవత్సరం మంచి ఉత్తీర్ణత సాధిస్తూ అంచెలంచెలుగా ఎదుగుతున్న పాఠశాల నేడు ఉన్నత ప్రమాణాలతో విద్యానందిస్తున్నారని దీనికి శ్రీనివాస్ రెడ్డి ద్వయం కృషి అభినందనీయమని అన్నారు. చదువుతున్న విద్యార్థులు ప్రస్తుతం ఉన్నత చదువులు చదివి వివిధ దేశాల్లో స్థిరపడ్డారని ఆయన అన్నారు. పాఠశాలలో క్రమశిక్షణతో కూడిన విద్యను అందిపుచ్చుకుని విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు దృఢ సంకల్పంతో నేడు పాఠశాలలో నమ్మకమైన నాణ్యత మైన విద్యా బోధనలతో కలలను సహకారం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. తెలంగాణ రాష్ట్రంలోనే గ్రీన్ వుడ్ పాఠశాల కు గుర్తింపు రావాలని ఆయన ఆకాంక్షించారు. ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రోత్సహమ్ తోనే తెలంగాణ రాష్ట్రం ఐటీ,విద్యా రంగంలో తెలంగాణ రాష్ట్రం అగ్రగామిగా నిలుస్తోందని అన్నారు.అలాగే రాబోవు రోజుల్లో ఏ ఐ రంగంలో ఉన్నత స్థాయిలో నిలపడానికి కృషి చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముబీన్ తోపాటు మండల పాత్రికేయులను శాలువాతో సత్కరించి సన్మానించారు అనంతరం పాఠశాలలో విద్యార్థులతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ హసీనా బానో అక్బర్ ఖాన్, ఉప సర్పంచ్ గుంగల శ్రీజ,మాజీ జెడ్పిటిసి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ చాలా తిరుపతిరెడ్డి, మాజీ ఎంపిటిసి ఆకుతోట సుధాకర్, నాయకులు ఆన్నారి ప్రకాష్. పాఠశాల గరస్పాండెంట్ చీర్ల శ్రీనివాసరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు చీర్ల శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్ ఆకుతోట రాజకుమార్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అమ్మ నుంచి అగ్రస్థానాల దాకా మహిళా ప్రస్థానం

–గడగోజు రవీంద్రాచారి జర్నలిస్ట్
నకిరేకల్ మార్చి 07
(వుదయం జిల్లా ప్రతినిధి):




: సృష్టికి మూలం మహిళ… సమాజానికి దిశ చూపే శక్తి కూడా మహిళే. ఒకప్పుడు కుటుంబపు ఆవరణలో మాత్రమే కనిపించిన మహిళ, నేడు ప్రపంచ వేదికపై తన ప్రతిభతో అగ్రస్థానాలను అధిరోహిస్తోంది. మమతకు ప్రతిరూపమైన 'అమ్మ'గా ప్రారంభమయ్యే ఆమె ప్రస్థానం, నేడు సమాజాన్ని నడిపించే నాయకత్వ స్థాయిల దాకా విస్తరించింది. ఇదే మహిళా శక్తి గొప్పతనం.మహిళ అంటే కేవలం ఒక బంధం కాదు… అది జీవనానికి ఆధారం. ఆమె మమతలో కుటుంబం పెరుగుతుంది… ఆమె సహనంలో సంబంధాలు నిలబడతాయి… ఆమె ధైర్యంలో సమాజం ముందుకు సాగుతుంది. అమ్మగా సంతానాన్ని సంరక్షిస్తూ విలువలను నేర్పే ఆమె, అదే సమయంలో కుటుంబానికి ఆధారంగా నిలబడి ఎన్నో బాధ్యతలను మోస్తుంది.

భూదేవి అంత సహనం… రుద్రమదేవి అంత పరాక్రమం… సీతమ్మంత సౌశీల్యం—ఈ మూడు గుణాల సమ్మేళనమే మహిళ. త్యాగం, సేవ, ఓర్పు, ప్రేమ—ఈ విలువలతోనే ఆమె కుటుంబాన్ని నిలబెడుతుంది. సంసార సాగరంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనా, చిరునవ్వుతో వాటిని తట్టుకుని కుటుంబాన్ని తీరం దాటించే నిశ్శబ్ద శక్తి ఆమెది.కాలం మారింది… సమాజ దృక్పథం కూడా మారుతోంది. ఒకప్పుడు వంటింటికే పరిమితమని భావించిన మహిళ, నేడు విజ్ఞానం, సాంకేతికత, వైద్యం, రాజకీయాలు, వ్యాపారం, క్రీడలు—ప్రతి రంగంలోనూ తన ముద్ర వేస్తోంది. శాస్త్రవేత్తగా అంతరిక్షాన్ని అధిరోహిస్తూ ప్రపంచాన్ని ఆశ్చర్యపరుస్తోంది… వైద్యురాలిగా ప్రాణాలను కాపాడుతోంది… ఉపాధ్యాయురాలిగా అక్షర జ్ఞానాన్ని పంచుతోంది… పోలీసు అధికారిణిగా భద్రతను కాపాడుతోంది.రాజకీయ రంగంలోనూ మహిళల పాత్ర మరింత బలపడుతోంది. గ్రామ పంచాయతీ నుంచి పార్లమెంట్ దాకా మహిళలు నాయకత్వం వహిస్తూ ప్రజాస్వామ్యానికి కొత్త దిశను చూపిస్తున్నారు. వ్యాపార రంగంలో మహిళా పారిశ్రామికవేత్తలు ఆర్థిక అభివృద్ధికి కొత్త అవకాశాలను సృష్టిస్తున్నారు. క్రీడా మైదానాల్లో మహిళా క్రీడాకారిణులు ప్రపంచ స్థాయిలో విజయాలు సాధించి దేశ గౌరవాన్ని ఎత్తిపడేస్తున్నారు.అయితే ఈ ప్రగతి ప్రయాణంలో ఇంకా కొన్ని సవాళ్లు ఎదురవుతూనే ఉన్నాయి. లింగ వివక్ష, వేతన అసమానతలు, అవకాశాల లోపం వంటి సమస్యలు కొన్ని చోట్ల ఇప్పటికీ కనిపిస్తాయి. ఈ అడ్డంకులను అధిగమించి మహిళలు ముందుకు సాగుతున్న తీరు సమాజానికి ఒక స్ఫూర్తి.మహిళా సాధికారత అనేది కేవలం ఒక నినాదం కాదు… అది సమాజ అభివృద్ధికి మూలాధారం. మహిళ బలంగా ఉంటే కుటుంబం బలంగా ఉంటుంది… కుటుంబం బలంగా ఉంటే సమాజం బలంగా ఉంటుంది… సమాజం బలంగా ఉంటే దేశం అభివృద్ధి చెందుతుంది.అందుకే మహిళను గౌరవించడం అంటే కేవలం ఒక వ్యక్తిని గౌరవించడం కాదు… అది సమాజాన్ని గౌరవించడం. అమ్మగా ప్రారంభమయ్యే ఆమె ప్రస్థానం అగ్రస్థానాల దాకా విస్తరించేది ఆమె ఆత్మవిశ్వాసం, పట్టుదల, ప్రతిభ వల్లే.మమతకు ప్రతీకగా నిలిచే అమ్మ నుంచి… ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచే అగ్రస్థానాల దాకా సాగుతున్న మహిళా ప్రస్థానం నేటి సమాజానికి ప్రేరణగా నిలుస్తోంది.అందుకేమహిళ అంటే కేవలం జీవన గస్వామి కాదు…సృష్టికి మూలం… సమాజ ప్రగతికి ప్రాణం.



# ఆసుపత్రి పారిశుద్ధ్యంలో స్పష్టమైన మార్పు కనపడాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
### 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి పారిశుద్ధ్య నిర్వహణను పరిశీలించిన జిల్లా కలెక్టర్



ఖమ్మంమార్చి 08
(వుదయం ప్రతినిధి) :

వారం రోజుల వ్యవధిలో ఆసుపత్రి పారిశుద్ధ్యంలో స్పష్టమైన మార్పు తీసుకుని రావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.ఆదివారం ఖమ్మం జనరల్ ఆసుపత్రి లోని పారిశుద్ధ్య నిర్వహణను 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పరిశీలించారు. ఆస్పత్రి సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ కేంద్ర భవనం నిర్మాణ పనులను, పార్కింగ్ స్థలం, ఆసుపత్రి పరిసరాలను కలెక్టర్ తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఆర్ఎంఓ లు ఆసుపత్రి సిబ్బంది హాజరు నుంచి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయా లేదా అనే అంశం వరకు ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు.

ఆసుపత్రి వద్ద పార్కింగ్ సక్రమంగా నిర్వహించేందుకు ఒక ఏజెన్సీ గుర్తించి బాధ్యతలు అప్పగించాలని తెలిపారు. 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఆస్పత్రిలో పనికి రాని పాత ఫర్నిచర్, ఎక్విప్మెంట్ పూర్తి స్థాయిలో తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఖమ్మం జనరల్ ఆసుపత్రికి నిబంధనల ప్రకారం 200 మంది పారిశుద్ధ్య సిబ్బంది ఉన్నప్పటికి ఆసుపత్రి పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. మార్చి 15 వరకు చేపట్టే ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ లో భాగంగా ఆసుపత్రిలో స్పష్టమైన మార్పు కనిపించాలని, పారిశుద్ధ్య సిబ్బందికి సరిగ్గా డ్యూటీ కేటాయిస్తూ ఫలితాలు వచ్చేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.రాబోయే వర్షాకాలంలో ఆసుపత్రి ప్రాంగణంలో ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో ఆవరణలో నిర్మించనున్న రోడ్డుపై నీరు నిల్వ ఉండకుండా నాణ్యతతో చేపట్టాలని, ఆసుపత్రిలో అవసరమైన టాయిలెట్స్ నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, అవసరమైతే అదనపు పారిశుద్ధ్య స్టాఫ్ నియమించి వేగంగా ఆసుపత్రి, పరిసరాలు క్లీన్ చేయాలన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా, అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## విద్య ద్వారానే మహిళా సాధికారత!




సివిల్ జడి సిరిసిల్ల ప్రియాంక
కాజీపేట, మార్చి 08
(వుదయం ప్రతినిధి) :

పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (అటానమస్) హనుమకొండలో మహిళా సాధికారత విభాగం, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. సభకు అధ్యక్షత వహించిన లెఫ్ట్నెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి మాట్లాడుతూ బాగా చదువుకొని ఉన్నత స్థానాల్లో నిలవాలని ఆకాంక్షించారు. ముఖ్య అతిథి మూడవ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ సిరిసిల్ల ప్రియాంక మాట్లాడుతూ అమ్మాయిలు బాల్యవివాహాలు చేసుకోవద్దని, ఏ సమస్య వచ్చినా ధైర్యంగా ఎదుర్కోవాలని, ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని, దానిని సాధించేందుకు కృషి చేయాలని కోరారు. విద్య ద్వారానే మహిళా సాధికారత చేకూరుతుందని అన్నారు. అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కే. రవి మాట్లాడుతూ మహిళలు పురుషులతో సమానంగా ఎదుగుతున్నప్పటికీ, కొన్ని రంగాలలో పురుషుల కంటే స్త్రీలే ముందంజలో ఉన్నారని అన్నారు. డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎం కవిత మాట్లాడుతూ స్త్రీ బాగుంటే కుటుంబం బాగుంటుంది, కుటుంబం బాగుంటే సమాజం బాగుంటుందని, కుటుంబ విలువల ప్రాధాన్యతను వివరించారు. సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సోనీ మాట్లాడుతూ మహిళలు రాజకీయ, సాంస్కృతిక, విద్యా రంగాలలో రాణిస్తున్నారని, పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదని అన్నారు. తదనంతరం అతిథులను, మహిళా అధ్యాపకులను, మహిళా బోధనేతర సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా. జి. సుహాసిని, ఐక్యుఏసి కోఆర్డినేటర్ డా. సురేష్ బాబు, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డా. పి. అరుణ, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం అధికారులు ఈ. కవిత, రామా రత్నమాల, డా. వి. మమత, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినులు పాల్గొని విజయవంతం చేశారు.

### రామన్నపాలెంలో
## అంతర్జాతీయ మహిళా దినోత్సవ ఉత్సవం





వేంసూర్ మార్చి 8
(వుదయం ప్రతినిధి )

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని, మండల పరిధిలోని రామన్నపాలెం గ్రామంలో మహిళల కృషి, సేవలను గుర్తిస్తూ ప్రత్యేక సత్కార కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా గ్రామ నూతన సర్పంచ్ కృష్ణకుమారి వరప్రసాద్ మరియు ఉప సర్పంచ్ పాల్గొని మహిళలకు సత్కారం అందించారు.సర్పంచ్ కృష్ణకుమారి వరప్రసాద్ మాట్లాడుతూ, "మహిళలు గ్రామ అభివృద్ధిలో కీలక పాత్ర వహిస్తున్నారు. వారి కృషిని గుర్తించడం మనందరి బాధ్యత. ఈ సత్కారం వారి ప్రతిభకు గుర్తింపుగా నిలుస్తుంది" అన్నారు.ఉప సర్పంచ్ పుచ్చకాయల శంకర్ రెడ్డి మాట్లాడుతూ, "ప్రతి మహిళకు సమాన అవకాసాలు కల్పించడం, వారి సేవలను ప్రోత్సహించడం మన గ్రామ అభివృద్ధికి ముఖ్యమైనది" అన్నారు.కార్యక్రమం ద్వారా గ్రామంలోని మహిళల సేవలను మరింత ప్రోత్సహించి, ఇతరులకు ప్రేరణ కలిగించడమే లక్ష్యం అని అన్నారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ రజనీ, పంచాయతీ సెక్రటరీ రామకృష్ణ, జొన్నలగడ్డ గోపి, వార్డు మెంబర్లు ఆశా వర్కర్లు బండి విజయ, తుంగ విజయ, ఏఎన్ఎం శ్రీ లక్ష్మి అంగన్వాడీ టీచర్లు మంగ, లలిత వివోఏలు పింగిలి కృష్ణ కుమారీ, ఫీల్డ్ అసిస్టెంట్ భీమవరం ప్రసాద్ రెడ్డి కుక్కపల్లి శ్రీనివాసరావు వెలగపూడి శ్రీనివాసరావు ఆళ్ల వెంకటరెడ్డి నూనె హరిబాబు యాదవ్ పదిలం సాయిబాబు ఉప్పు శ్రీనివాసరావు జుంజునూరి ప్రభాకర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

### నేటి నుండి ఇందనపల్లి లో
## ఆధార్ స్పెషల్ క్యాంప్

జన్నారం, మార్చ్ 8
(వుదయం విలేకరి)

జన్నారం మండలం ఇందనపల్లి గ్రామ పంచాయతీలో ఈ నెల 9,10,11 తేదీలలో ఆధార్ ప్రత్యేక శిబిరం నిర్వహిస్తున్నట్లు జన్నారం పోస్టల్ శాఖ ఏ ఎస్పీ రామారావు తెలిపారు.ఈ శిబిరంలో ఆధార్ కార్డుల తప్పుల సవరణ,ఫోటో అప్డేట్,చిరునామా మార్పు, ఫోన్ నెంబర్ లింక్, పుట్టిన తేదీ వంటి మార్పుల సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.సమీప గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## సర్వైకల్ క్యాన్సర్ నివారణకు హెచ్‌పివి వ్యాక్సిన్ దోహదం




జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య.
సంగారెడ్డి, మార్చి 08:వు దయం.

ప్రపంచవ్యాప్తంగా మహిళల్లో పెద్ద ఆరోగ్య సమస్యగా ఉన్న సర్వైకల్ క్యాన్సర్ నివారణకు హెచ్‌పివి వ్యాక్సిన్ ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. ఆదివారం సంగారెడ్డి జనరల్ ఆసుపత్రి లో హెచ్‌పివి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని 15 సంవత్సరాల లోపు బాలికలకు జనరల్ ఆసుపత్రి , ఏరియా ఆసుపత్రుల్లో హెచ్‌పివి వ్యాక్సిన్‌ను ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు.జిల్లాలో 14 నుండి 15 సంవత్సరాల మధ్య వయస్సు గల సుమారు 12,500 మంది బాలికలను వైద్య ఆరోగ్య శాఖ అధికారులు గుర్తించినట్లు తెలిపారు.ఈ బాలికలందరికీ ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక, 99 రోజుల కార్యక్రమం కాలంలో ఉచితంగా వ్యాక్సినేషన్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు.బాలికల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రుల సమక్షంలోనే ఈ వ్యాక్సిన్ అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. క్యాన్సర్ రహిత సమాజ నిర్మాణం కోసం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వం చేపడుతున్న ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా " వసంతరావు ,వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాలనీల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
అమీన్పూర్,మార్చి 8(వుదయం)



అమీన్పూర్ డివిజన్ పరిధిలో నూతనంగా ఏర్పాటవుతున్న కాలనీలలో మౌలిక వసతుల కల్పనతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని పటాన్‌చెరు శాసన సభ్యుడు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.అమీన్పూర్ డివిజన్ పరిధిలోని శంకర్ గ్రీన్ హోమ్స్ కాలనీలో ఆదివారం ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో సమావేశమై వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గతంలో కాలనీవాసులకు ఇచ్చిన హామీ మేరకు సీసీ రహదారి నిర్మాణం పూర్తి చేసినట్లు గుర్తు చేశారు. విద్యుత్ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారులతో చర్చలు జరుపుతున్నట్లు తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అయినప్పుడే ప్రాంతం మరింత ముందుకు సాగుతుందని పేర్కొన్నారు.అనంతరం నవ్య రోడ్డులో నిర్మాణంలో ఉన్న ముదిరాజ్ భవనం పనులను పరిశీలించారు. భవనం నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. అలాగే భవనం సమీపంలో నిర్మాణంలో ఉన్న ఆంజనేయ స్వామి,

అష్టలక్ష్మి దేవాలయాల నిర్మాణ పనులను కూడా పరిశీలించారు. నిర్దేశిత గడువులోపు దేవాలయ నిర్మాణాన్ని పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అమీన్పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ పాండురంగారెడ్డి, మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఏడీ సంజయ్, ఇంజనీరింగ్ విభాగం డీఈ వెంకటరమణ, మాజీ కౌన్సిలర్లు చంద్రకళ గోపాల్, కృష్ణ, దాసు, ముదిరాజ్ సంఘం ప్రతినిధులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## భవాని పిల్లల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




జన్నారం,మార్చ్ 8
(వుదయం విలేకరి)

జన్నారం మండలంలోని రొటీగూడ గ్రామంలో భవాని పిల్లల హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఆదివారం రోజున ఉదయం ఆ గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో డాక్టర్ కశ్యప్ శ్రీవాత్సవ(ఎండి పీడియాట్రిక్) ఆధ్వర్యంలో పలువురు చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో ఎనిమిది మందికి అవసరమైన పరీక్షలు చేసి 30 మంది చిన్నారులకు ఉచితంగా మందులను అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జిల్లపల్లి గోపాల్,ఉప సర్పంచ్ గాజుల సత్తయ్య,మాజీ ఎంపీటీసీ కొంతం శంకరయ్య, వార్డ్ సభ్యులు,గీతా మందిర్ పూజారి శ్రీకోటి జలెందర్, ఆసుపత్రి యాజమాన్యం, సిబ్బంది రవీందర్, శ్రీనివాస్, హరీష్ రెడ్డి, నగేష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ నాటికి ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేయాలి
### అధికారులకు మంత్రి శ్రీహరి ఆదేశం



మక్తల్ మార్చి 8(వుదయం ప్రతినిధి)

మక్తల్ పట్టణంలో నిర్మించనున్న 150 పడకల ఆస్పత్రి పనులను వచ్చే నవంబర్ నాటికి పూర్తి చేయాలని రాష్ట్ర మత్స్య ,పాడి పరిశ్రమ , క్రీడలు యువజన శాఖా మంత్రి వాకిటి శ్రీహరి అధికారులను ఆదేశించారు.ఆదివారం ఆయన ఆస్పత్రి నిర్మాణ పనులను పమంత్రి మాట్లాడుతూనవంబర్ లోగ ఆస్పత్రి నిర్మా ణాన్ని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. హైవే రోడ్డు నుంచి ఆసుపత్రికి వచ్చే రహదారి సంబంధించిన స్థలాన్ని కూడా మంత్రి శ్రీహరి పరిశీలించారు.ఆస్పత్రికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందు లు ఉండకుండా విశాలమైన రోడ్డు ఉండాలని అధికారు లకు సూచించారు.

## వేం నరేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే సంజయ్



జగిత్యాల మార్చి 08
(వుదయం ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రదాన సలహాదారులుగా అపూర్వ సేవలందించి రాజ్యసభ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎంపికైన సందర్భంగా ఆదివారం వేం నరేందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్

### ఎమ్మెల్యే సహకారంతో
## అభివృద్ధి పథంలో తిమ్మినోని పల్లి గ్రామం

తిమ్మినోని పల్లి గ్రామ సర్పంచ్
శారద హరికిషన్ నాయక్



వెల్దండ , మార్చి 8
(వు దయం ప్రతినిధి)

కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో తిమ్మినోనిపల్లి గ్రామం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుంది. ఎన్నికలు జరిగిన అనతి కాలంలోనే గ్రామ సర్పంచ్ శారద హరికిషన్ నాయక్ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ రామచంద్రారెడ్డి తో కలిసి విద్యుదీకరణ కోసం రాచూరు తండాలో 18 విద్యుత్ స్తంభాలతో విద్యుత్తు లైను ఏర్పాటు చేస్తున్నట్లు

, ఎమ్మెల్యే సహకారంతో 10 లక్షల రూపాయల నిధులు తో సిసి రోడ్లు , సుమారు 12 లక్షల వ్యయం తో 8 హైమాస్ట్ లైట్లు ఏర్పాటు. లోవోల్టేజ్ సమస్య ఎదుర్కోకుండా ప్రత్యేకంగా చర్యలు చేపడుతున్నట్లు .ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్యే సహకారంతో మరో 50 లక్షల రూపాయల నిధులతో గ్రామాన్ని

ఆదర్శంగా తీర్చిదిద్దుతామని సర్పంచ్ శారదా హరికిషన్ నాయక్ పేర్కొన్నారు

# మాచర్ల గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం అవగాహన కార్యక్రమం

**గద్వాల మార్చి 08 (వుదయం ప్రతినిధి):**







గట్టు మండలం మాచర్ల గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా మహిళా కార్యదర్శి లావణ్య హాజరయ్యారు.రుస్యూల్ దగ్గర వ్యవసాయ మహిళ కూలీలు అందరూ కలిసి తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో జిల్లా మహిళా కార్యదర్శి లావణ్య మాట్లాడుతూ మార్చి 8 ఈ దినోత్సవాన్ని మొదట అంతర్జాతీయ మహిళా శ్రామిక దినోత్సవంగా పిలిచే వారు గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీల పనులు అంతరించిపోవడం జరుగుతుంది ఎందుకంటే యంత్రాలతో పని చేయించడం తో వ్యవసాయ పనులపై ఆధారపడి కుటుంబాలను పోషించుకునే కూలీలకు పని దొరకడం లేదు అందువలన మళ్లీ వలస వ్యవస్థ ఏర్పడింది వలస దూర ప్రాంతాలకు వెళ్లడం వలన వలస తీసుకుపోయేవారు మహిళల పైన లైంగిక దాడులు గురిచేస్తారు మాయమాటలు చెప్పి లొంగదీసుకుని అత్యాచారాలు చేస్తూ తక్కువ వేతనాలకు ఎక్కువ పని గంటలు పనిచేయడం శ్రమదోపిడి గురి కావడం చేసిన పని డబ్బులు కూడా వారం వారం ఇవ్వకుండా అవసరానికి సంబంధించిన అంత డబ్బులు మాత్రమే ఇస్తూ మిగతా డబ్బులంతా వారి దగ్గర ఉంచుకోవడం జరుగుతుంది పూర్తి డబ్బులు చెల్లించినచో వారి ప్రాంతం నుండి వేరే ప్రాంతానికి వెళ్లిపోతారని దూర దృష్టితో వారి వేతనాలను వారి దగ్గరే ఉంచుకోవడం జరుగుతుంది. అందువలన సొంతంగా పనులు చేసుకోవడానికి స్వగ్రామం లో పనులు దొరికే విధంగా గ్రామీణ ఉపాధి పథకంలో పనిచేయడానికి ఒక వ్యక్తికి ఒక ఆర్థిక సంవత్సరములో 200 రోజులు పని కల్పించి వారికి జాబ్ కార్డు వ్యక్తిగత జాబ్ కార్డు ఇవ్వాలి పనిచేసిన 15 రోజుల్లో పై వేతనాలు వారికి ఇవ్వాలి పూర్వకాలంలో కుటీర పరిశ్రమలు ఉండేటివి రానురాను కుటుంబాల పరిశ్రమలు అంతరించి పోవడం జరిగింది ప్లాస్టిక్ వస్తువులు ప్లాస్టిక్ ఇస్తే ఆకులు రావడం వలన కుటీర పరిశ్రమలు తొలి పోవడం జరిగింది గ్రామీణ ఉపాధి పథకంలో తప్ప సమాన స్త్రీ పురుషులకు సమాన వేతనాలు ఇవ్వడం జరుగుతుంది. ఏ ఇతర రంగంలో మాత్రము స్త్రీ పురుషులకు సమాన వేతనాలు ఇవ్వడం లేదు కనీస వేతనాలు చట్టపరంగాను ఒక రోజుకు ఒక వ్యక్తికి 950 రూపాయలు ఇవ్వాలి. కానీ ఇవి ఎక్కడ అమలు కావడం లేదు భారత రాజ్యాంగం ద్వారా రిజర్వేషన్లు రాజకీయంలో కల్పించడం జరిగింది కానీ రిజర్వేషన్ ప్రకారంగా ఎన్నికలలో విజయం చెందిన మహిళలకు మాత్రం అధికారాలు ఉండవు వారి కుటుంబాల సభ్యులైన పురుషులు మాత్రమే వారి పేరు చెప్పి చలామణి చేస్తూ ఉంటారు మహిళలకు పూర్తి స్వేచ్ఛ లేదు పైగా పైన సంతకాలకు మాత్రమే వారిని పరిమితం చేయడం జరుగుతుంది. ఇంకా రాజకీయము ఇంటిక్కడ స్త్రీలకు సమానము హక్కు దొరుకుతుంది చిన్నపిల్లల నుండి పెద్ద వయసు పైబడిన వారి పైన మహిళల పైన దేశంలో ఏదో ఒక చోట ప్రతిరోజు హత్యలు మానభంగాలు దౌర్జన్యాలు ఆటోలో కిడ్నాప్ మహిళా గొంతులో ఉన్న చైన్ నేపర్ కోసం గొంతులో ఉన్న తాళిబొట్టును తెంపుకోవడం వలన గొంతు కోసుకునే అక్కడికక్కడే మరణించడం జరుగుతుంది దేశానికి స్వాతంత్రం వచ్చి నేటికి 78 సంవత్సరాలు పైబడిన ఎన్నో చట్టాలు వచ్చినా మహిళల పైన దౌర్జన్యాలు దాడులు జరుగుతానే ఉన్నాయి. ఇల్లు వదిలి చదువు కోడానికి పోవాలన్న ఊరికి పోవాలన్నా పొలం నుండి ఇంటికి తిరిగి రావాలన్నా భయము భయము తో వణుకుతూ జీవితము ప్రతి మహిళ నడుము బిగించి మహిళల హక్కుల సౌకర్యాలు గురించి మాట్లాడుతూ ఏ ఒక మహిళకు అన్యాయం జరిగిన అందరూ మహిళలు ఏకతాటిగా ప్రభుత్వం పైన న్యాయ పోరాటం చేయాలని పిలుపునివ్వడం జరిగింది ఇంకా గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీలకు వ్యవసాయ పనులు చేయడానికి వెళుతుండగా పని ప్రదేశం నందు లైంగిక వేధింపులకు గురి కావడం జరుగుతుందని అంతేకాదు రాత్రి సమయము కాకుండానే పగటిపూట కూడా మహిళలను ఆటోలో కిడ్నాప్ చేసుకొని పోవడము అత్యాచారాలు చేయడము మానభంగాలు చేయడము ఆ చంపివేయడం పెట్రోల్ పోసి అగ్గంటించడం మొదలుపెట్టారు జరుగుతున్నాయి ప్రభుత్వం ఎన్నో రక్షణ చట్టాలు తెచ్చిన మహిళల పైన దాడులు ఆగడం లేదు. గ్రామీణ ప్రాంతాల్లో పూర్వకాలం కుటీర పరిశ్రమలు గురించి మాట్లాడుతూ ఉండేది అనగా కుమ్మరి వారు వడ్రంగి వారు విస్తరాకులు తయారీ మొదలగు రకాలు కుటీర పరిశ్రమలు ఉండేవి ప్రస్తుత సమయంలో రెడీమేడ్ సిస్టం ప్లాస్టిక్ వస్తువులు రావడం వలన కుటీర పరిశ్రమలు కోల్పోవడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మాజీ సర్పంచ్ వరలక్ష్మి వెంకటస్వామి గౌడ్ గారు తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల గ్రామ సంఘం లీడర్ మహేశ్వరి అంగన్వాడీ టీచర్లు ఆశ వర్కర్లు పారిశుధ్య కార్మికులు వ్యవసాయ అనుబంధ కూలీలు మొదలగువారు హాజరు కావడం జరిగింది



# మల్లన్న స్వామి జాతర మహోత్సవం స్వామి వారికి పట్టు వస్త్రాల సమర్పణ

- స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి నర్సింగరావు

**కోరుట్ల మార్చి 08 (వుదయం ప్రతినిధి):**

మెట్ పల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో గల మల్లన్న స్వామి జాతర మహోత్సవం సందర్భంగా స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ స్వామి వారి కృప కటాక్షాల వల్ల వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# బెజ్జంకి పోలీస్ స్టేషన్ లో మహిళా దినోత్సవ వేడుకలు




**వుదయం - సిద్దిపేట, మార్చి 8 :**



మహిళా దినోత్సవం సందర్భంగా బెజ్జంకి పోలీస్ స్టేషన్ ఎస్ ఐ బి.సౌజన్య గారి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది తమ కుటుంబంలోని మహిళలను పోలీస్ స్టేషన్కు ఆహ్వానించి వారికి పూలమాలలతో సన్మానం చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ విధులు ఇతర ఉద్యోగాల కంటే ఎంతో భిన్నమైనవని, పెళ్లిళ్లు పండుగలు, ప్రజల భద్రత కోసం రాత్రింబవళ్ళు విధులు నిర్వర్తించాల్సి ఉండటంతో పోలీస్ సిబ్బంది కుటుంబ సభ్యులు, ముఖ్యంగా తల్లులు, భార్యలు అందించే సహకారం,సహనం మరియు ప్రోత్సాహం ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా ఎస్ ఐ సౌజన్య గారు పేర్కొన్నారు.పోలీస్ సిబ్బంది పండుగలు, కుటుంబ కార్యక్రమాలు, వ్యక్తిగత అవసరాలకన్నా ముందుగా ప్రజల భద్రతను ప్రాధాన్యంగా తీసుకొని విధులు నిర్వహిస్తారని, అలాంటి సందర్భాల్లో కుటుంబ సభ్యులు చూపించే అండదండలు వారికి మరింత ధైర్యం మరియు ప్రేరణను అందిస్తాయని తెలిపారు. ముఖ్యంగా పోలీస్ సిబ్బంది విధుల్లో నిబద్ధతతో పని చేయడానికి వారి కుటుంబ సభ్యుల సహకారం ఎంతో కీలకమని అన్నారు.అలాగే మహిళలు సమాజంలో పోషిస్తున్న పాత్రను కొనియాడుతూ, మహిళల భద్రత మరియు గౌరవాన్ని కాపాడటం పోలీస్ శాఖ యొక్క ప్రధాన బాధ్యత అని, మహిళలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా భయపడకుండా పోలీసులను సంప్రదించాలని, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# బయ్యారం పోలీస్ స్టేషన్ లో మహిళా దినోత్సవ వేడుకలు

**బయ్యారం,వుదయం,మార్చి 8:**

బయ్యారం పోలీస్ స్టేషన్ లో మహిళా దినోత్సవాన్ని ఉత్సాహంగా నిర్వహించారు.గార్ల బయ్యారం సీఐ రవీందర్,ఎస్ఐ తిరుపతి మహిళా పోలీస్ సిబ్బంది రజినీ,కనక,వనిత,శ్రీలత,రాజేశ్వరిలను ఘనంగా సత్కరించారు. వారి అంకితభావానికి,ధైర్యసాహసాలకు ప్రశంసలు కురిపించారు.కేక్ కటింగ్ అనంతరం మహిళా సిబ్బందికి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా సీఐ రవీందర్ మాట్లాడుతూ మహిళా పోలీసులు పోలీస్ శాఖలో కీలక భూమిక పోషిస్తూ,సమాజంలో శాంతి,భద్రత కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు.ఇంటి,ఉద్యోగ బాధ్యతలను,సమర్థవంతంగా నిర్వహిస్తూ సమాజానికి గొప్ప ఉదాహరణగా నిలుస్తున్నారని ఎస్ఐ తిరుపతి అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ మైబుబి,హెడ్ కానిస్టేబుల్ పాపారావు,ఖాజా మొయినుద్దీన్,రమేష్,సురేష్,శ్రీధర్, జీవన్ రెడ్డి ,సుబ్రమణ్యం,రాము, మధుసూదన్ రెడ్డి ,శ్రీధర్,కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా పోలీసుల సంక్షేమమే ధ్యేయం






- అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మెగా హెల్త్ క్యాంప్
- 106 మంది మహిళా సిబ్బందికి అత్యాధునిక వైద్య పరీక్షలు, ఉచిత మందుల పంపిణీ
- ఏఎస్పీ బి. చైతన్యరెడ్డి

**కామారెడ్డి, మార్చి 8 (వుదయం):-**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలోని మహిళా అధికారులు, మహిళా సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, వారి ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ప్రత్యేక సంకల్పంతో ఆదివారం భారీ మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మహిళా శక్తిని గౌరవిస్తూ, విధి నిర్వహణలో నిరంతరం శ్రమించే వారికి నాణ్యమైన వైద్య సేవలను చేరువ చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వ ఆసుపత్రి, శ్రీ మెడికేర్ ఆసుపత్రి నిపుణులైన డాక్టర్ల సహకారంతో ఈ కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. ఈ మెగా హెల్త్ క్యాంప్‌లో సుమారు 106 మంది మహిళా సిబ్బందికి అత్యాధునిక వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు .ఈ సందర్భంగా ఏఎస్పీ కె. నరసింహ రెడ్డి మాట్లాడుతూ, మహిళా పోలీసు సిబ్బందికి ఉండే అదనపు బాధ్యతలను గుర్తు చేశారు. "మీరు ఒకవైపు కఠినమైన పోలీసు విధులు నిర్వహిస్తూనే, మరోవైపు కుటుంబ బాధ్యతలను అత్యంత సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. మీలోని ఈ బహుముఖ ప్రజ్ఞ సమాజానికి ఆదర్శం. అయితే, అందరి సంక్షేమం కోసం పాటుపడే క్రమంలో మీ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయవద్దు. మీ చిరునవ్వు, మీ దృఢత్వం జిల్లా పోలీసు శాఖకు అసలైన బలం" అని వారిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఏఎస్పీ బి. చైతన్యరెడ్డి మాట్లాడుతూ, మహిళా పోలీసులలో కొత్త ఉత్తేజాన్ని నింపారు. "మహిళలు అబలలు కాదు, సకల శక్తులు కలిగిన సబలలని, ఈ ఖాకీ యూనిఫామ్ ధరించిన ప్రతి మహిళా అధికారి సమాజానికి ఒక ధైర్యమని" ఆమె కొనియాడారు. విధి నిర్వహణలో ఒత్తిడిని అధిగమిస్తూనే ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, తనకు ఏ కష్టం వచ్చినా ఒక పై అధికారిలా మాత్రమే కాకుండా, ఒక తోడబుట్టిన అక్కలా ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఏఎస్పీ ఇచ్చిన భరోసా మహిళా పోలీసులలో కొండంత ధైర్యాన్ని నింపింది. ఆత్మవిశ్వాసంతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, మహిళా శక్తికి ఆకాశమే హద్దు అని ఆమె పిలుపునిచ్చారు. సిబ్బంది సంక్షేమం కోరి ఈ బృహత్తర వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పీకి ఏఎస్పీ , సిబ్బంది హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ మెగా హెల్త్ క్యాంప్‌లో నిపుణులైన కార్డియాలజిస్ట్, గైనకాలజిస్ట్, జనరల్ ఫిజీషియన్, నేత్ర వైద్యులు అందుబాటులో ఉండి సేవలు అందించారు. బి.పి, షుగర్ పరీక్షలతో పాటు ఈసీజీ, 2డి ఎకో, బి.ఎం.డి, డిజిటల్ ఎక్సరే వంటి కీలక పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహకరించిన డా. సంతోష్, డా. దినకర్ కార్డియాలజిస్ట్, డా. సురేఖ, డా. విజ్ఞ, డా. శుభ, డా. అంచల్, నేత్ర వైద్య సహాయకులు హరికృష్ణలను జిల్లా కామారెడ్డి అదనపు ఎస్పీ నరసింహ రెడ్డి, ఏఎస్పీ చైతన్యరెడ్డి ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) కె. నర్సింహారెడ్డి, ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, కామారెడ్డి టౌన్ ఇన్స్పెక్టర్ నరహరి, జిల్లాలోని మహిళా అధికారులు, మహిళా సిబ్బంది, ఆర్.ఎస్.ఐ లు, డి.పి.ఓ మహిళా సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అవకాశం ఇస్తే అద్భుతాలు సృష్టించే శక్తి స్త్రీలకి ఉంది




- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు

**జయశంకర్ భూపాలపల్లి మార్చి 08(వుదయం జిల్లా ప్రతినిధి):**

అవకాశం ఇస్తే అద్భుతాలు సృష్టించే శక్తి స్త్రీలకి ఉంది అని భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు అన్నారు ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో చైర్మన్ కోట రాజబాబు అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు గ్రంథాలయ మహిళ సిబ్బందినీ మరియు గ్రంథాలయానికి వచ్చి చదువుకునే మహిళా పాఠకులను సన్మానం చేశారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు మాట్లాడుతూ అవకాశం ఇస్తే అద్భుతాలు సృష్టించే మహాశక్తి స్త్రీకి ఉందని అన్నారు,ఆమె సాధికారతే సమానత్వపు సమాజానికి నిజమైన దారి అని అన్నారు,మహిళలు కుటుంబం మాత్రమే కాక సమాజ నిర్మాణంలో కూడా కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. విద్య, ఉద్యోగం, నాయకత్వం వంటి అన్ని రంగాల్లో మహిళలు తమ ప్రతిభను చాటుకుంటూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. మహిళలకు గౌరవం ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన అన్నారు.ఈ సందర్భంగా స్త్రీ మూర్తుల అందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మహాదేవపూర్, మాజీ జడ్పిటిసి తిరుపతి రెడ్డి, లైబ్రేరియన్ రాణి, పాఠకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో హెచ్పీవీ వ్యాక్సిన్ పంపిణీ

- ముఖ్య అతిథులుగా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు.
- మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రవీణ్.
- ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ కిషన్

**నర్సంపేట మార్చి 8 వుదయం ప్రతినిధి:**






నర్సంపేట ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నర్సంపేట సూపరింటెండెంట్ డాక్టర్ కిషన్, ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రవీణ్ ల ఆధ్వర్యంలో హెచ్ పి వి వ్యాక్సినేషన్ ని ప్రారంభించారు. డాక్టర్ సాంబశివరావు మాట్లాడుతూ హెచ్ పి వి వాక్సిన్ 14 సంవత్సరాల పైబడిన వారు 15 సంవత్సరాల లోబడిన వారికి ఇస్తామని దీని వలన గర్భస్థ ముఖ ద్వార క్యాన్సర్ రాకుండా ఈ వ్యాక్సిన్ పని చేస్తుందని తెలిపినారు. అర్హత కలిగిన కౌమార దశలో ఉన్న ఆడపిల్లలు తప్పనిసరిగా ఈ వ్యాక్సినేషన్ తీసుకోవడం వలన ఆరోగ్యవంతంగా జీవించవచ్చునని తెలిపారు. వరంగల్ జిల్లాలో 14, 15 సంవత్సరాల మధ్య 9824 మంది బాలికలు ఉన్నారని తెలియజేశారు. ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నర్సంపేట, సీకేఎం, ఎంజీఎం వరంగల్, ఏరియా హాస్పిటల్ వర్ధన్నపేట లలో వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని దశలవారీగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఈ వ్యాక్సినేషన్ సేవలు అందిస్తూ రొటీన్ వ్యాక్సినేషన్ కార్యక్రమం ద్వారా నిర్వహిస్తామని తెలియజేశారు. ప్రజలు స్వచ్ఛందంగా వైద్య ఆరోగ్యశాఖ వారి ద్వారా అవగాహన చేసుకొని వ్యాధి నిరోధక టీకాలు తీసుకోవాలని సూచించినారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 33 మంది మహిళ ఉద్యోగులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నర్సంపేటలో దాదాపు 33 మంది సిబ్బందిని ఘనంగా శాలువాలతో సన్మానిస్తూ ప్రశంస పత్రాలను అందించడం జరిగినది. స్త్రీలు మానవ జాతి మనుగడ అభివృద్ధిలో గణనీయమైన పాత్ర పోషిస్తున్నారని వారిని గౌరవించడం సమాజాన్ని గౌరవించినట్లేనని కొనియాడినారు. జిల్లా డిప్యూటీ ఇమినైజేషన్, హెచ్పివి వ్యాక్సిన్ పర్యవేక్షణ అధికారి డాక్టర్ ప్రకాష్ ఈరోజు 20 మంది పిల్లలు వ్యాక్సినేషన్ తీసుకోవడం జరిగినదని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మెడికల్ కాలేజ్ నర్సంపేట ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రవీణ్, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ కిషన్, డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ప్రకాష్, వైద్యాధికారులు, డిప్యూటీ డెమో అనిల్ కుమార్ సిబ్బంది మొదలగువారు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్లో మహిళా సిబ్బందిని సన్మానించిన అధికారులు



- ఎస్సై స్వాతితో పాటు మహిళ సిబ్బందిని సన్మానించిన నర్సంపేట సిఐ శ్రీనివాస్.

**నర్సంపేట మార్చి 8 వుదయం ప్రతినిధి.**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నర్సంపేట పోలీస్ స్టేషన్లో సీఐ శ్రీనివాస్ మహిళా సిబ్బంది చేత కేక్ కట్ చేపించి ఘనంగా సన్మానం చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నర్సంపేట పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న మహిళా పోలీస్ సిబ్బందిని ఘనంగా సన్మానించి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారి సేవలను గుర్తించి పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు. సమాజంలో శాంతి భద్రతలు కాపాడటంలో మహిళా పోలీస్ సిబ్బంది చేస్తున్న సేవలు ఎంతో అభినందనీయం అని అధికారులు పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతూ సమాజ అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రవికుమార్, అరుణ్, ఎస్ఐ స్వాతి, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని మహిళా పోలీస్ సిబ్బందికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



# కట్టమైసమ్మ జాతర ఉత్సవాలు

**జిన్నారం మార్చి 8 (వుదయం ప్రతినిధి):**

గడ్డపోతారం మున్సిపల్ కేంద్రంలోని కట్టమైసమ్మ జాతర ఉత్సవాలను గ్రామస్తులు ఆదివారం అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మైసమ్మ తల్లిని దర్శించుకున్నారు. అనంతరం గ్రామస్తులు మైసమ్మ తల్లికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి మహిళలు బోనాల సమర్పించి ముక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు నాయకులు మహిళా భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గర్భాశయ క్యాన్సర్ నివారణకు ఎచ్ పి వి వ్యాక్సిన్

- 14ఏండ్ల బాలికలు యువత వ్యాక్సిన్ తీసుకోవాలి
- ఎమ్మెల్యే, సబ్ కలెక్టర్

**నారాయణఖేడ్ (వుదయం):**




గర్భశయ క్యాన్సర్ నివారణకు ముందు జాగ్రత్తగా 14సంవత్సరాల బాలికలకు వ్యాక్సిన్ తీసుకోవాలని సూచించారు.నారాయణఖేడ్ పట్టణంలోని ఏరియా దవాఖానలో ఆదివారం హెచ్ పి వి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోల సంజీవరెడ్డి, సబ్ కలెక్టర్ ఉమా హారతి ప్రారంభించారు. ఈ సందర్భంగా సంయుక్తంగా వారు మాట్లాడుతూ గర్భాశయ క్యాన్సర్ నివారణలో భాగంగా హ్యూమన్ పాపిలోమ వైరస్ ఎచ్ పి వి వ్యాక్సిన్ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. ఎచ్ పి వి వ్యాక్సిన్ గర్భశయ క్యాన్సర్ ను 90శాతం వరకు నివారించగలదన్నారు. మహిళా ఆర్యోగ్య రక్షణకు ఇది అత్యంత కీలకమని అన్నారు. 14 సంవత్సరాలు పైబడిన బాలికలు, యువత ఈ వ్యాక్సిన్ తీసుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆరోగ్యాన్ని ప్రధాన్యత ఇస్తూ ఈ ఉచిత వ్యాక్సినేషన్ ను రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్య అధికారులు, సిబ్బంది, మున్సిపల్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# రామాలయ నూతన కమిటీ ఎన్నిక

**జిన్నారం మార్చి 8(వుదయం ప్రతినిధి)**

జిన్నారం మున్సిపల్ పరిధిలోని మంగంపేట రామాలయం నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. కౌన్సిలర్ మన్నే మానసారాలకు ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నిక జరిగింది. చైర్మన్గా వంజరి సత్యనారాయణ వైస్ చైర్మన్గా శ్రీశైలం ప్రధాన కార్యదర్శిగా నక్క నరేందర్ కార్యవర్గ సభ్యులుగా ఓట్ల నర్సింలు కట్ట రాజు, బిక్షపతి రాజా భార్గవ్ రతన్ కుమార్ చంద్రమౌళి మహేష్ నవీన్ రాములు, సలహాదారులుగా రఘు జయప్రకాష్ నాగరాజు నరేందర్ మహేందర్ రవికుమార్ గణేష్ రవీందర్ లు ఎన్నికయ్యారు. ఎన్నికైన కమిటీ సభ్యులను కౌన్సిలర్ ఘనంగా సన్మానించారు. కమిటీ సభ్యులు ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

# చక్కని ఆరోగ్యం

## శాకాహారులకు ప్రొటీన్లు ఎలా?

మాంసాహారులకు గుడ్లు, చికెన్, మటన్... వంటివాటి నుంచి మాంసకృత్తులు సమృద్ధిగా అందుతాయి.



భారతీయ వైద్య పరిశోధనా మండలి(ఐసీఎమ్ఆర్-ఎన్ఐఎన్)సిఫారసుల ప్రకారం 19-50 ఏళ్ల సాధారణ మహిళలకు 46-50 గ్రా. వరకూ ప్రొటీన్ అవసరమట. అదే జిమ్ వర్కవుట్లు చేసే ఆడవాళ్లు వారి శరీర బరువుని బట్టి 66-110 గ్రా. వరకూ తీసుకోవచ్చని ఓ అంచనా. బలమైన ఎముకలు, రోగనిరోధకశక్తి, గర్భధారణ సమయంలో శిశువు అభివృద్ధి, రుతుక్రమం సాఫీగా సాగడం... ఇవన్నీ ప్రొటీన్ మీద ఆధారపడి ఉంటాయి. అయితే, చాలామంది మహిళలు రోజూ తగినంత ప్రొటీన్ తీసుకోవడం లేదనేది ఆరోగ్య నిపుణుల ఆందోళన. ప్రొటీన్ ఎందులో ఉంటుంది... పెసరపప్పు, సెనగలు, మినపప్పు, పాలు, పాల సంబంధిత ఉత్పత్తులు అంటే పెరుగు, పనీర్ వంటివాటిల్లో ప్రొటీన్ పుష్కలంగా ఉంటుంది. సోయాబీన్స్ నుంచి ఒక రోజుకు అవసరం అయిన మాంసకృత్తుల్లో 72 శాతం పొందవచ్చు. అయితే, ఇందుకోసం మనం ఆహారంలో కనీసం 30 గ్రాములైనా సోయాబీన్స్‌ని చేర్చుకోవాలి. నువ్వులూ, అవిసె గింజలూ, గుమ్మడిగింజల్లో ఏదో ఒక రకాన్ని పెద్ద చెంచా చొప్పున ఆహారంలో చేర్చుకున్నా మంచిదే. వీటి నుంచి రోజువారీ అవసరాల్లో 30 శాతం మాంసకృత్తులు శరీరానికి లభిస్తాయి. పిస్తా, జీడిపప్పులతో పోలిస్తే బాదం నుంచి మాంసకృత్తులు అధికం. అలాగని వీటిని మరీ ఎక్కువ తీసుకోవాల్సిన అవసరం లేదు. రోజూ ఓ పది గింజల్ని నానబెట్టుకుని తిన్నా చాలు. ఇక, మొక్కజొన్నలో మాంసకృత్తులు అధికం. సగం పొత్తు తిన్నా... తగినన్ని మాంసకృత్తులు లభిస్తాయి. వేరుసెనగ చట్నీ, పీనట్ బటర్‌ల నుంచి కూడా కావలసినన్ని ప్రొటీన్లు అందుతాయి.

## డెలివరీ తర్వాత బరువు తగ్గాలంటే..!

ప్రసవానంతర సమస్యల్ని దూరం చేయడంలో వ్యాయామం కీలక పాత్ర పోషిస్తుందని నిపుణులు చెబుతున్నారు. వ్యాయామం చేస్తూ.. క్యాలరీలు తక్కువగా, పోషకాలు ఎక్కువగా ఉండే ఆహార పదార్థాల్ని డైట్‌లో చేర్చుకుంటే ప్రసవానంతరం త్వరగా బరువు తగ్గచ్చట! ప్రసవం తర్వాత శరీరం శక్తిని కోల్పోయి పూర్తిగా బలహీనపడుతుంది. అయితే ఈ శక్తిని తిరిగి కూడగట్టుకోవాలంటే.. వ్యాయామం చక్కటి మార్గం అంటున్నారు నిపుణులు. వ్యాయామం చేసే క్రమంలో ఎండార్ఫిన్లు, డోపమైన్, సెరటోనిన్.. వంటి హ్యాపీ హార్మోన్లు శరీరంలో విడుదలవుతాయి. ఇవి శరీరంలో శక్తిని పెంచడంతో పాటు ప్రశాంతతను అందిస్తాయని చెబుతున్నారు. బిడ్డకు జన్మనిచ్చాక నిద్రలేమి, అలసటతో తీవ్రమైన ఒత్తిడి ఎదురవుతుంటుంది. అయితే విభిన్న వ్యాయామాలు, యోగా, ధ్యానం.. వంటివి ఒత్తిడిని తరిమికొట్టి మానసిక ప్రశాంతతను అందిస్తాయి. ఇలా ప్రశాంతంగా ఉండడం వల్ల బిడ్డ ఎదుగుదలకు పరోక్షంగా మేలు జరుగుతుందని చెబుతున్నారు నిపుణులు. గర్భధారణసమయంలో దృఢంగా ఉంచడానికి కొన్ని వ్యాయామాలు ఎలా మేలు చేస్తాయో.. ప్రసవానంతరం కూడా కొన్ని వర్కవుట్లు తిరిగి పూర్వపు స్థితికి తీసుకురావడంలో సహకరిస్తాయి. ముఖ్యంగా డెలివరీ తర్వాత అధిక బరువును తగ్గించుకోవడం, పొట్ట తగ్గించుకోవడంలో ఇవి మేలు చేస్తాయంటున్నారు నిపుణులు. బిడ్డ పుట్టాక కొంతమంది తల్లులు నిద్రలేమి సమస్యను ఎదుర్కొంటుంటారు. ఇలాంటి వాళ్లు వ్యాయామాలు చేయడం వల్ల సుఖంగా నిద్రపట్టే అవకాశాలు ఎక్కువంటున్నారు నిపుణులు. సుఖప్రసవమైనా, సిజేరియన్ అయినా..



డెలివరీ అయిన ఆరు వారాల తర్వాతే వ్యాయామం మొదలుపెట్టమని సలహా ఇస్తుంటారు వైద్యులు. అయినా ఈ క్రమంలో ముందు ఓసారి డాక్టర్ వద్ద ఆరోగ్య పరిస్థితిని సమీక్షించుకున్నాకే ఎక్సర్‌సైజ్ ప్రారంభించడం మంచిది. అలాగే దీన్ని బట్టే మీరు ఎలాంటి వ్యాయామాలు చేయచ్చో కూడా చెబుతారు. సాధారణంగా బ్రిస్క్ వాకింగ్, ఈత, యోగా, సైక్లింగ్, పిలాటిస్, తక్కువ తీవ్రత ఉండే ఏరోబిక్ వ్యాయామాలు, పరుగు-జాగింగ్.. వంటివి ప్రసవానంతర సమస్యల నుంచి త్వరగా కోలుకునేందుకు తోడ్పడతాయంటున్నారు నిపుణులు. అలాగే ఒకేసారి ఎక్కువ సమయం వ్యాయామాలు చేయకుండా.. క్రమంగా కొంత సమయాన్ని పెంచుకుంటూ పోవడం మంచిదంటున్నారు నిపుణులు.

## నిద్రకూ ఓ ప్రయాణం..!

పని ఒత్తిడి, ఉరుకుల పరుగుల జీవనశైలి, స్క్రీన్ సమయం పెరగడం... ఇవన్నీ నిద్రకు ఆటంకం కలిగించేవే. దాంతో ఆరోగ్యకరమైన నిద్రవేళలకు దూరమవుతున్న వారే ఎక్కువ. ఇలా నిద్రలేమితో బాధపడుతున్న వారిలో మహిళలే అధికమట. జెన్ జీలు, మిలీనియల్ అమ్మాయిలు కూడా ఈ జాబితాలో చేరిపోతున్నారు. ఈ సమస్య నుంచి బయటపడటానికే 'స్లీప్ టూరిజా'న్ని ఎంపిక చేసుకుంటున్నారీ తరం అమ్మాయిలు. ప్రశాంతంగా నిద్రపోవడానికే ఈ ప్రయాణాలు. అందుకు తగినట్లే ఏర్పాట్లు కూడా ఉంటాయట. ప్రత్యేకంగా డిజైన్ చేసిన స్లీప్ సూట్స్, సౌండ్ ప్రూఫ్ గదులు, అరోమాథెరపీ, నిద్ర పట్టడానికి



మసాజ్, వ్యాయామ సెంటర్లు అందుబాటులో ఉంటాయట. అలానే నిద్రలేమి సమస్యకు కారణాలు తెలుసుకుని చికిత్స అందించేందుకు వైద్యులూ ఉంటారట. అవసరమైతే ఐస్‌బాత్, శాండ్, సౌండ్ థెరపీలూ అందిస్తారట. ఇదివరకు విదేశాల్లో మాత్రమే అందుబాటులో ఉండే ఈ విధానం... ఇప్పుడు టైర్-1,2 నగరాలకూ విస్తరిస్తోంది. స్లీప్ సెంటర్లూ పెరుగుతున్నాయట. అవసరం అయితే ప్రయత్నించి చూడండి.

## వేడి ఆవిర్లు తగ్గించే వెల్లుల్లి..!



వెల్లుల్లికి వంటింటి ఔషధంగా పేరు. ఘాటైన వాసనతో పాటు శక్తిమంతమైన యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలెన్నో దీన్లో ఉంటాయి. ఇది ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలనూ అందిస్తుంది. అవేంటంటే... రోజూ వెల్లుల్లిని ఆహారంలో భాగం చేసుకుంటే పెద్ద పేగు క్యాన్సర్ ముప్పు తగ్గుతుందట. ఇది కొలెస్ట్రాల్ స్థాయుల్ని నియంత్రించి గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. శీతకాలంలో వచ్చే శ్వాసకోస సమస్యల్నే కాదు... రోగాలను అడ్డుకునే ఇమ్యూనిటీని వెల్లుల్లి బలపరుస్తుంది. ఇందుకు ఇందులోని అల్లిసినే కారణమట. ఇది ఎముకల బలం తగ్గడాన్ని నివారిస్తుంది. మగవాళ్లతో పోల్చితే మహిళల్లో నిద్రలేమి సమస్యలు, కీళ్ల నొప్పులూ ఎక్కువే. వీటి నుంచి వెల్లుల్లి ఉపశమనం కలిగిస్తుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు... మెనోపాజ్ తర్వాత ఈస్ట్రోజన్ లోపం వల్ల వచ్చే సమస్యల్నీ తగ్గిస్తుంది. ముఖ్యంగా వేడి ఆవిర్లు, మూడ్ స్వింగ్స్ అదుపులో ఉంటాయి.

## మీది జిడ్డు చర్మమా?

జిడ్డు చర్మతత్వంతో చాలామంది అసౌకర్యానికి గురవుతుంటారు. కానీ ఈ రకమైన చర్మతత్వం వల్ల కొన్ని ప్రయోజనాలున్నాయని చెబుతున్నారు నిపుణులు. సాధారణంగా ఈ తరహా చర్మతత్వం ఉన్నవారు తమ చర్మాన్ని పొడిగా ఉంచుకోవడానికి ప్రయత్నిస్తుంటారు. ఈ క్రమంలోనే జిడ్డును తగ్గించే క్రీములు వాడడం, పౌడర్ సాయంతో చర్మం పొడిగా కనిపించేలా చేయడం.. వంటివి చేస్తుంటారు. కానీ, దీనివల్ల తమ సమస్యను వారు మరింత పెంచుకుంటున్నట్లే అంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో జిడ్డు చర్మతత్వం కలిగిన వారికి ఉండే కొన్ని అపోహలు, వాటి వెనకున్న వాస్తవాలేంటో తెలుసుకుందాం రండి..

'అసలే చర్మం జిడ్డుగా ఉంది... దీనికి తోడు సన్‌స్క్రీన్ రాసుకుంటే ఇంకా జిడ్డుగా తయారవుతుంద'ని కొంతమంది సన్‌స్క్రీన్ రాసుకోవడం మానేస్తారు. కానీ ఇది సరికాదు. సన్‌స్క్రీన్ వాడకపోతే సూర్యకాంతిలోని అతినీలలోహిత కిరణాల ప్రభావం నేరుగా చర్మంపై పడుతుంది. తద్వారా చర్మం నల్లబడడం, ముడతలు పడడం వంటి సమస్యలొస్తాయి. ఇలా జరగకుండా ఉండాలంటే సన్‌స్క్రీన్ తప్పనిసరిగా రాసుకోవాలి. ఇది అతినీలలోహిత కిరణాల ప్రభావం చర్మంపై పడకుండా అడ్డుగోడగా నిలుస్తుందంటున్నారు నిపుణులు. జిడ్డు చర్మం ఉన్న వారిలో చాలామంది తమ చర్మం సహజసిద్ధమైన నూనెల్ని ఉత్పత్తి చేస్తున్నప్పుడు బయటి నుంచి మాయిశ్చరైజర్ అందించాల్సిన అవసరమేముందని అనుకుంటారు. కానీ ఇది పొరపాటు! ఎలాంటి చర్మానికైనా మాయిశ్చరైజర్ రాయడం తప్పనిసరి. అయితే ఆయిలీ స్కిన్ ఉన్నవారు మాత్రం ఆయిల్ బేస్డ్ కాకుండా నీటి ఆధారిత మాయిశ్చరైజర్‌ని ఎంచుకోవాల్సి ఉంటుంది. అంతేకాదు.. ఇది అప్లై చేయడానికి ముందుగా టోనర్‌తో చర్మాన్ని శుభ్రపర్చుకుని ఆ తర్వాత మాయిశ్చరైజర్‌ని రాసుకోవాలి. దీనివల్ల చర్మానికి తగిన పోషణ అందడమే కాదు.. జిడ్డుగా కనిపించకుండానూ ఉంటుందంటున్నారు నిపుణులు.



జిడ్డు చర్మతత్వం ఉన్న వారు తమ చర్మం ఉత్పత్తి చేసే అధిక నూనెల్ని పౌడర్‌తో కవర్ చేసుకోవాలనుకుంటారు. అయితే దీనివల్ల సమస్యకు తాత్కాలిక పరిష్కారం దొరికినా.. ఈ పౌడర్ చర్మ రంధ్రాలను మూసేయడం వల్ల మొటిమల సమస్య వచ్చే అవకాశం ఉంటుందట. ఫలితంగా చర్మం మరింత జిడ్డుగా మారుతుందట. అందుకే పౌడర్‌ని ఉపయోగించడం కంటే సహజమైన ఉత్పత్తులను ఉపయోగించి జిడ్డుదనాన్ని కాస్త తగ్గించుకోవడం మంచిదంటున్నారు నిపుణులు.

## అందుకే.. వీటికి దూరంగా..!

మధుమేహం ఉన్నవారితో పాటు, అధిక బరువు తగ్గాలనుకునే కొంతమంది చక్కెరకు బదులుగా కృత్రిమ తీపి పదార్థాలను తీసుకుంటుంటారు. అయితే ఇది ఆరోగ్యానికి అంత మంచిది కాదంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో కృత్రిమ తీపి పదార్థాల విషయంలో జాగ్రత్తగా ఉండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కొన్ని కృత్రిమ తీపి పదార్థాల్లో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. కొన్ని పదార్థాల్లో అయితే అసలు క్యాలరీలే ఉండవు. అందుకే కొంతమంది తమ ఫిట్‌నెస్ కాపాడుకోవడానికి, బరువు తగ్గడానికి ప్రయత్నించే వారు కూడా కృత్రిమ తీపి పదార్థాలను తమ ఆహారంలో భాగం చేసుకుంటారు. అయితే ఆరోగ్యకరమైన బరువు ఉండాలంటే శరీరానికి అవసరమైన నిర్ణీత క్యాలరీల విషయంలో రాజీ పడకూడదంటున్నారు నిపుణులు. కృత్రిమ తీపి పదార్థాలు సహజసిద్ధంగా లభించే పదార్థాలను ఎప్పటికీ భర్తీ చేయలేవు. కాబట్టి క్యాలరీలు తగ్గించాలనుకునే వారు.. సహజంగా లభించే ప్రత్యామ్నాయ పదార్థాలను ఉపయోగించడమే మంచిదంటున్నారు నిపుణులు.



ఆహార పదార్థాల్లాగే కృత్రిమ తీపి పదార్థాలు కూడా అందరికీ పడకపోవచ్చు. కొంతమందిలో వీటిని తీసుకోవడం ద్వారా కడుపుబ్బరం, జీర్ణ సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి వీలైనంతవరకు వీటికి దూరంగా ఉండడమే మంచిదంటున్నారు. అలాగే ప్రత్యేకించి మధుమేహ రోగులు కృత్రిమ తీపి పదార్థాలను వాడే విషయంలో సంబంధిత వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది.

## చలికి చురకపెట్టే..

శరీరానికి వెచ్చదనాన్ని ఇస్తుందీ ప్రాణాయామం. అందుకే చలికాలంలో చేయాలి. మ్యాట్‌పైన పద్మాసనంలోనో, వజ్రాసనంలోనో లేదంటే మామూలుగానో కూర్చోండి. నడుమును నిటారుగా ఉంచి ఫొటోలో చూపినట్లు ఎడమచేతి వేళ్లను చిన్ ముద్రలో ఉంచండి. ఇప్పుడు కుడిచేతి చూపుడు, మధ్య వేళ్లను మడిచి మిగిలిన వేళ్లను చాపి ఉంచండి... దీన్నే విష్ణు ముద్ర అంటారు. కుడి నాసికా రంధ్రాన్ని మూయడానికి బొటనవేలినీ, ఎడమ నాసికా రంధ్రాన్ని మూయడానికి ఉంగరం, చిటికెన వేళ్లనూ ఉపయోగిస్తాం. సూర్య భేదన ప్రాణాయామంలో ముందుగా ఎడమ నాసికా రంధ్రాన్ని మూసి ఉంచి కుడి వైపు నుంచి శ్వాస తీసుకోవాలి. ఇప్పుడు బొటనవేలితో కుడి నాసికా రంధ్రాన్ని కూడా మూసి ఉంచి ఉండగలిగనంతసేపు ఉండి, ఆపై ఎడమవైపు నుంచి ఉంగరం, చిటికెన వేళ్లను తీసి గాలిని పూర్తిగా వదిలేయండి. ఇలా చేస్తే ఒక రౌండ్ పూర్తి అయినట్లు. ఇలా ప్రతిసారీ గాలిని కుడివైపు నుంచి తీసుకొని, ఎడమవైపు నుంచి పూర్తిగా విడిచిపెట్టాలి. ఇలా కొన్నిసార్లు చేయాలి. బీపీ, గుండె జబ్బులు, మూర్ఛవ్యాధి, అలర్జీ, జ్వరంతో ఉన్నప్పుడు ఈ ప్రాణాయామం చేయరాదు. చలికాలంలో బద్ధకాన్ని వదిలిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. జలుబు, దగ్గు, కఫ దోషాలను అదుపు చేస్తుంది. జీర్ణశక్తినీ, చురుకుదనాన్నీ పెంచుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండే తులసి, అల్లం, పసుపు... వంటివి ఆహారంలో భాగం చేయాలి. గోరువెచ్చని నీరు తాగాలి. చల్లని పదార్థాలకు దూరంగా ఉండాలి.



## ఆహారం విషయంలో ఈ పొరపాట్లు వద్దు!

అసలే చలికాలం.. ఎండ తక్కువగా రావడంతో సరిపడా 'డి' విటమిన్ శరీరానికి అందదు. చల్లటి వాతావరణం కారణంగా వ్యాయామాలు చేయడానికి శరీరమూ సహకరించదు. వీటికి తోడు ఆకలేయదు.. దాహమూ కాదు. ఇవన్నీ రోగనిరోధక శక్తిపై ప్రతికూల ప్రభావం చూపుతాయంటున్నారు నిపుణులు. ఇవే కాదు.. ఈ కాలంలో తీసుకొనే ఆహారం విషయంలో తెలిసో తెలియకో చేసే కొన్ని పొరపాట్లు కూడా ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయని హెచ్చరిస్తున్నారు. ఇలా జరగకుండా ఉండాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ఇంతకీ ఏంటా పొరపాట్లు? వాటిని సరిదిద్దుకొనే మార్గాలేంటో తెలుసుకుందాం రండి.. ఆహారాన్ని వృథా చేయడం ఇష్టం లేక ఉదయం మిగిలినవి రాత్రికి, రాత్రి మిగిలినవి మరుసటి రోజు తినడం చాలామందికి అలవాటు. కొంతమంది చలికాలంలోనూ ఇలాగే చేస్తుంటారు. కానీ ఇది ఆరోగ్యకరం కాదంటున్నారు నిపుణులు. ఎందుకంటే ఈ కాలంలో జీర్ణశక్తి తక్కువగా ఉంటుంది. ఇలాంటి సమయంలో ఒక పూట మిగిలినవి మరో పూట తినడం వల్ల అరుగుదల శక్తి మరింతగా తగ్గిపోతుందట! తద్వారా అవి జీర్ణం కాక కడుపుబ్బరం, గ్యాస్ట్రిక్, వికారం, వాంతులు.. వంటి సమస్యలు తలెత్తే



ప్రమాదం ఉంటుందట! అందుకే ఈ కాలంలో ఏ పదార్థం తీసుకున్నా వేడివేడిగా తీసుకోవడమే శ్రేయస్కరం అంటున్నారు నిపుణులు. సాధారణంగానే చలికాలంలో జీర్ణశక్తి మందగిస్తుంటుంది. దీనికి తోడు ఈ చలికి ఉదయాన్నే నిద్ర లేచి వ్యాయామం చేయాలనిపించదు. తద్వారా బరువు తగ్గే ప్రక్రియకు ఆటంకం కలుగుతుంది. కాబట్టి ఇలాంటి సమయంలో నెయ్యిని రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల మరింత బరువు పెరుగుతాం అనుకుంటారు కొందరు. ఈ ఆలోచనతోనే దాన్ని పూర్తిగా పక్కన పెట్టేస్తుంటారు. కానీ ఇది పొరపాటు అంటున్నారు నిపుణులు. ఎందుకంటే మంచి కొవ్వులు అధికంగా ఉండే నెయ్యి కడుపు నిండిన భావనను కలిగిస్తుందట. తద్వారా చిరుతిండ్ల పైకి మనసు మళ్లకుండా జాగ్రత్తపడచ్చు. అలాగే ఇది ఆహారపు కోరికల్ని తగ్గించి శరీరంలో పేరుకుపోయిన కొవ్వుల్ని కరిగించేందుకు సహకరిస్తుంది. ఈ రెండు ప్రయోజనాలూ బరువు పెరగకుండా అదుపులో ఉంచుకునేందుకు దోహదం చేస్తాయంటున్నారు నిపుణులు. అందుకే ఏ కాలమైనా టీస్పూన్ నెయ్యిని తీసుకోవడం ఆరోగ్యకరం అని చెబుతున్నారు. శీతాకాలంలో వాతావరణం సహజంగానే పొడిగా ఉంటుంది. దీనికి తోడు దాహం వేయట్లేదని కొంతమంది నీళ్లూ సరిగ్గా తాగరు. ఫలితంగా శరీరం డీహైడ్రేట్ అవడం, చర్మం పొడిబారడం.. వంటి సమస్యలొస్తాయి. అయితే ఇలాంటి సమయంలో కొంతమంది అదే పనిగా స్నాక్స్, ప్రిజర్వేటివ్స్ కలిపిన పదార్థాలు.. వంటివి తీసుకుంటారు. వీటిలో కొన్నిటిని నీటి శాతం పూర్తిగా తొలగించి తయారుచేస్తుంటారు. ఇలాంటి పొడి పదార్థాలు ఈ కాలంలో తీసుకోవడం వల్ల శరీరం మరింత డీహైడ్రేట్ అవుతుంది.. చర్మం ఎక్కువగా పొడిబారుతుంది. అందుకే ఈ కాలంలో ఇలాంటి వాటికి దూరంగా ఉండాలంటున్నారు నిపుణులు. ఈ చల్లటి వాతావరణంలో వేడివేడిగా టీ, కాఫీ తాగితే ఆ హాయే వేరుగా ఉంటుంది కదూ! అయితే కొంతమంది వీటిని అమితంగా తీసుకుంటుంటారు. ఫలితంగా ఇందులోని కెఫీన్ శరీరాన్ని డీహైడ్రేట్ చేసి నిద్ర సమయాలకు అంతరాయం కలిగిస్తుందట. అలాగే ఇది శరీరంలో నీటిని నిలుపుకొనే సామర్థ్యాన్ని తగ్గించి మూత్రవిసర్జనను పెంచుతుందట. దీనివల్ల కూడా శరీరం డీహైడ్రేట్ అయి అలసట దరిచేరుతుంది. కాబట్టి ఈ సమస్యలేవీ ఎదురుకాకుండా జాగ్రత్తపడాలంటే.. టీ, కాఫీలు మితంగా తీసుకోవడంతో పాటు కావాలంటే మధ్యమధ్యలో తులసి, అల్లం, దాల్చినచెక్కతో తయారుచేసిన పానీయాలు తాగడం మేలంటున్నారు నిపుణులు. శీతాకాలం పండగల సీజన్ కూడా! క్రిస్మస్, సంక్రాంతి.. ఇలా పండగలన్నీ వరుస పెట్టి వస్తుంటాయి. ఇలాంటి ప్రత్యేక సందర్భాల్లో స్వీట్లు, కేక్స్, చాక్లెట్స్.. వంటివి తెగ లాగించేస్తుంటాం. ఇదీ సరికాదంటున్నారు నిపుణులు. చక్కెరలు అధికంగా ఉండే ఈ పదార్థాలు రోగనిరోధక శక్తిని తగ్గించడంతో పాటు అలసటగా అనిపించేలా చేస్తాయట. వివిధ వ్యాధులు, ఇన్ఫెక్షన్లతో పోరాడే తెల్లరక్తకణాలను నాశనం చేస్తాయట. అందుకే చలికాలంలో స్వీట్లు తీసుకునే విషయంలో జాగ్రత్తగా ఉండాలంటున్నారు నిపుణులు. అలాగే ఆయా తీపి పదార్థాల తయారీలో చక్కెరకు బదులుగా బెల్లం, ఖర్జూరాలు, తేనె.. వంటివి వాడడం ఉత్తమం అంటున్నారు.




# మహిళా సాధికారతకు ఆర్థిక ఊతం

- ఎస్‌బీఐ రూ.4,590 కోట్ల రుణాలు
- మహిళలకు ఉచిత లాకర్, ఆరోగ్య బీమా
- యెస్ బ్యాంక్ ప్రత్యేక వేతన ఖాతా
- అంతర్జాతీయ మహిళా దినోత్సవం
- ప్రత్యేక గృహ రుణం 'స్ఫూర్తి'



బ్యాంకుల ప్రత్యేక నజరానా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా యెస్ బ్యాంక్, ఎస్‌బీఐ మరియు ఎల్&టీ ఫైనాన్స్ కీలక ప్రకటనలు యెస్ బ్యాంక్: ప్రత్యేక వేతన ఖాతా 'యెస్ ఎసెన్స్'మహిళల ఆర్థిక భద్రత మరియు జీవనశైలి అవసరాల కోసం యెస్ బ్యాంక్ 'యెస్ ఎసెన్స్ ఉమెన్స్ శాలరీ అకౌంట్'ను ప్రవేశపెట్టింది. ఈ ఖాతా ద్వారా లభించే ప్రధాన ప్రయోజనాలు:ఉచిత లాకర్: మొదటి ఏడాది పాటు ఎటువంటి ఛార్జీలు లేని లాకర్ సౌకర్యం.ఆరోగ్య భీమా: రూ. 5 లక్షల విలువైన కాంప్లిమెంటరీ హెల్త్ కవర్ మరియు ఏడాదికి ఒకసారి ఉచిత ఆరోగ్య పరీక్షలు.క్యాష్‌బ్యాక్ ఆఫర్లు: 'ఎలిగెన్స్ డెబిట్ కార్డ్' ద్వారా ఎంపిక చేసిన విభాగాల్లో 5 శాతం క్యాష్‌బ్యాక్ (ఏడాదికి రూ. 6,000 వరకు).ఎస్‌బీఐ: రూ. 4,590 కోట్ల సామాజిక రుణం మహిళా ఆర్థిక సాధికారతను ప్రోత్సహించే లక్ష్యంతో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) 500 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 4,590 కోట్లు) భారీ సామాజిక రుణ సౌకర్యాన్ని ప్రకటించింది.లక్ష్యం: లింగ వివక్షను తగ్గించడం మరియు ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను సాధించడం.ప్రాధాన్యత: ప్రపంచవ్యాప్తంగా 'జెండర్-థీమ్' రుణంగా గుర్తింపు పొందిన ఈ పథకం ద్వారా సామాజిక మార్పును తీసుకురావడమే బ్యాంకు ప్రధాన ఉద్దేశమని ఛైర్మన్ చల్లా శ్రీనివాసులుశెట్టి తెలిపారు.ఎల్&టీ ఫైనాన్స్: మహిళా పారిశ్రామికవేత్తల కోసం 'స్ఫూర్తి'మహిళా వ్యాపారవేత్తలను ప్రోత్సహించేందుకు ఎల్&టీ ఫైనాన్స్ 'స్ఫూర్తి' పేరుతో ప్రత్యేక గృహ రుణ పథకాన్ని ప్రారంభించింది.అర్హతలు: వ్యాపారంలో కనీసం 50 శాతం వాటా ఉండి, ఏడాదికి రూ. 5 లక్షల లాభం ఆర్జించే మహిళలు ఈ రుణానికి అర్హులు.రుణ పరిమితి: తక్కువ వడ్డీ రేట్లతో రూ. 75 లక్షల వరకు రుణం పొందే అవకాశం.కాలపరిమితి: గృహ రుణాలకు 25 ఏళ్లు, పారిశ్రామిక ఆస్తుల హామీతో తీసుకునే రుణాలకు 12 ఏళ్ల వరకు గడువు ఉంటుంది.

# పశ్చిమాసియా సంక్షోభం

*రూ. 1 లక్ష కోట్లకు పైగా వ్యవసాయ ఎగుమతులపై నీలినీడలు!నౌకా రవాణా అంతరాయాలు, పెరిగిన బీమా వ్యయాలతో భారత ఎగుమతిదార్లలో ఆందోళనపశ్చిమాసియా ప్రాంతంలో పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు భారత వ్యవసాయ మరియు ఆహార ఉత్పత్తుల ఎగుమతులపై తీవ్ర ప్రభావం చూపనున్నాయి.*



: గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనీషియేటివ్ ) నివేదిక ప్రకారం, 2025లో భారత్ నుంచి ఈ ప్రాంతానికి జరిగిన ఎగుమతుల విలువ సుమారు 11.8 బిలియన్ డాలర్లు (రూ. 1 లక్ష కోట్లు). తాజా పరిణామాల వల్ల ఈ భారీ వాణిజ్యం ఇప్పుడు సంక్షోభంలో పడే అవకాశం ఉంది.రైతులపై నేరుగా ప్రభావం: ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో..భారతదేశం నుంచి పశ్చిమాసియాకు వెళ్లే బియ్యం ఎగుమతుల్లో 36.7 శాతం వాటా ఉంది. గతేడాది దాదాపు 4.43 బిలియన్ డాలర్ల విలువైన బియ్యం ఈ దేశాలకు ఎగుమతి అయ్యింది.ప్రభావితమయ్యే రాష్ట్రాలు: ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, పంజాబ్, హరియాణా మరియు ఉత్తరప్రదేశ్.కారణం: నౌకా రవాణా మార్గాల్లో ఆటంకాలు కలగడం వల్ల ఈ రాష్ట్రాల రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించడంలో ఇబ్బందులు ఎదురుకావచ్చు.

ఎగుమతి అవుతున్న ప్రధాన ఉత్పత్తులు - ఒక చూపుగత ఏడాది గణాంకాల ప్రకారం పశ్చిమాసియాకు వెళ్ళిన ప్రధాన ఉత్పత్తులు:తృణధాన్యాలు & సుగంధ ద్రవ్యాలు: 7.48 బిలియన్ డాలర్లు. ప్రాసెస్డ్ ఫుడ్ & పంచదార: 1.35 బిలియన్ డాలర్లు.చేపలు, మాంసం ఉత్పత్తులు: 1.81 బిలియన్ డాలర్లు.పండ్లు (అరటి, ఉల్లి, వెల్లుల్లి): సుమారు 500 మిలియన్ డాలర్లు.పాల ఉత్పత్తులు: 281.1 మిలియన్ డాలర్లు.ఎగుమతిదార్లకు ప్రభుత్వం వెసులుబాటుప్రస్తుత కష్టకాలాన్ని దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం ఎగుమతిదార్లకు ఊరటనిచ్చే నిర్ణయాలు తీసుకుంది:గడువు పొడిగింపు: 2026 మార్చి - మే మధ్య ముగిసే 'ఎక్స్‌పోర్ట్ ఆబ్లిగేషన్' (EO) గడువును 2026 ఆగస్టు 31 వరకు ఆటోమేటిక్‌గా పొడిగించారు.ఫీజు మినహాయింపు: ఈ పొడిగింపు కోసం ఎటువంటి అదనపు దరఖాస్తు లేదా రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు.పోర్ట్ ఛార్జీలు: నౌకాశ్రయాల్లో పలు రకాల రుసుములను తగ్గించాలని ప్రభుత్వం పోర్టులకు సూచించింది.కొత్త అవకాశాలు: ఈఎఫ్‌టీఏ ఒప్పందంఒకవైపు పశ్చిమాసియాలో ఇబ్బందులు ఉన్నప్పటికీ, యూరోపియన్ ఫ్రీ ట్రేడ్ అసోసియేషన్ ) ఒప్పందం ద్వారా ఐస్‌లాండ్ వంటి దేశాలు భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నాయి. ముఖ్యంగా ఫిషరీస్ మరియు పర్యావరణహిత ఇంధన రంగాల్లో కొత్త ఉపాధి మరియు వ్యాపార అవకాశాలు మెరుగుపడే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.పశ్చిమాసియా ప్రాంతంలోని ఉద్రిక్తతల వల్ల భారత వ్యవసాయ, ఆహార ఉత్పత్తుల ఎగుమతులపై గణనీయ ప్రభావం పడనుందని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ (జీటీఆర్ఐ) అభిప్రాయపడింది. 2025లో భారత్ నుంచి ఈ ప్రాంతానికి 11.8 బిలియన్ డాలర్ల విలువైన (సుమారు రూ.1 లక్ష కోట్లు) వ్యవసాయ, ఆహార ఉత్పత్తులు ఎగుమతి అయిన విషయాన్ని గుర్తు చేసింది. ఇప్పుడీ ఉద్రిక్తతలతో ఈ మేరకు విలువైన ఎగుమతులు ఇబ్బందుల్లో పడొచ్చని తెలిపింది. నౌకా రవాణా మార్గాల్లో అంతరాయాలు, బీమా వ్యయాలు పెరగడం, సరఫరాపరంగా అనిశ్చితులు నెలకొనడం ఇందుకు కారణాలుగా పేర్కొంది. 'భౌగోళికపరమైన సారూప్యత ఉండటం, భారతీయులు అక్కడ పెద్ద సంఖ్యలో నివసిస్తుండటంతో సహజంగానే భారత ఆహార ఉత్పత్తుల ఎగుమతులకు గల్ఫ్ ప్రాంతం కీలకంగా మారింది. కొన్ని దశాబ్దాలుగా గల్ఫ్ మార్కెట్లపై భారత వ్యవసాయ ఎగుమతులు ఆధారపడటం పెరుగుతూ వచ్చింది. తాజా పరిణామాలతో భారత్ నుంచి ఈ తరహా ఉత్పత్తుల ఎగుమతులకు సంక్షోభ పరిస్థితి ఏర్పడింద'ని జీటీఆర్ఐ వ్యవస్థాపకుడు అజయ్ శ్రీవాస్తవ తెలిపారుతెలంగాణ, ఏపీ రైతులపై ప్రభావం.. బియ్యం ఎగుమతులపై అధిక ప్రభావం పడొచ్చు. గతేడాది పశ్చిమాసియా ప్రాంతానికి భారత్ 4.43 బిలియన్ డాలర్ల విలువైన బియ్యాన్ని ఎగుమతి చేసింది. భారత్ మొత్తం బియ్యం ఎగుమతుల్లో పశ్చిమాసియా దేశాల వాటానే 36.7 శాతం. ముఖ్యంగా పంజాబ్, హరియాణా, ఉత్తర్‌ప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి గల్ఫ్ మార్కెట్లకు అధికంగా బియ్యం ఎగుమతి అవుతున్నాయి. తాజా పరిణామాలతో ఈ రాష్ట్రాల్లోని రైతులపై నేరుగా ప్రభావం పడనుందని శ్రీవాస్తవ తెలిపారు.పశ్చిమాసియాకు భారత్ 7.48 బిలియన్ డాలర్ల విలువైన తృణధాన్యాలు, కూరగాయలు, సుగంధ ద్రవ్యాలను ఎగుమతి చేసింది. ఈ విభాగంలో ప్రపంచవ్యాప్తంగా భారత్ మొత్తం ఎగుమతుల విలువలో పశ్చిమాసియా ప్రాంత వాటా 29.2 శాతంగా ఉంది.అరటి ఎగుమతులు 396.5 మిలియన్ డాలర్లు కాగా.. ఉల్లి, వెల్లుల్లి ఎగుమతులు 111 మిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఇవేకాకుండా జాజికాయ, జాపత్రి, యాలకులు (295.5 మిలియన్ డాలర్లు), జీలకర్ర, ధనియాలు (163 మిలియన్ డాలర్లు), అల్లం, పసుపు (173 మి.డాలర్లు), కాఫీ (240.70 మి.డాలర్లు), తేయాకు (410.10 మి.డాలర్లు), ప్రాసెస్డ్ ఫుడ్, పంచదార (1.35 బి.డాలర్లు), చేపలు, మాంసం, ఫ్రోజెన్, ప్రాసెస్డ్ ఉత్పత్తులు (1.81 బి.డాలర్లు) కూడా చెప్పుకోదగిన స్థాయిలో భారత్ నుంచి పశ్చిమాసియా దేశాలకు ఎగుమతి అయ్యాయి.

గతేడాది 281.1 మిలియన్ డాలర్ల విలువైన పాల ఉత్పత్తులను పశ్చిమాసియా ప్రాంతానికి భారత్ ఎగుమతి చేసింది. ఆల్కహాల్, ఆల్కహాలేతర పానీయాల ఎగుమతులు 197.5 మిలియన్ డాలర్లుగా ఉన్నాయి.

అయిదో వంతుకు పైగా ఇవే

జీటీఆర్ఐ గణాంకాల ప్రకారం.. గతేడాది భారత వ్యవసాయ, ఆహార ఉత్పత్తుల మొత్తం ఎగుమతుల్లో అయిదో వంతుకు పైగా (21.8%) పశ్చిమాసియా దేశాలకే వెళ్లాయి. వీటిల్లో బియ్యం, పండ్లు, కూరగాయలు, పాల ఉత్పత్తులు, తృణ ధాన్యాలు, సుగంధ ద్రవ్యాలు లాంటివి ఎక్కువగా ఉన్నాయి.ఎగుమతిదార్లకు కాస్త ఊరట పశ్చిమాసియా ప్రాంత సంక్షోభం వల్ల వస్తువుల రవాణా విషయంలో ఎగుమతిదార్లు ఇబ్బందులు ఎదుర్కొంటుండటంతో.. వాళ్లకు కొన్ని సడలింపులను ప్రభుత్వం ఇచ్చింది.'తాజా భౌగోళిక, రాజకీయ పరిణామాలతో అంతర్జాతీయంగా ఓడ రవాణా మార్గాలు, సరఫరా వ్యవస్థలపై ప్రభావం పడుతున్న విషయాన్ని దృష్టిలో ఉంచుకొని.. 2026 మార్చి 1 నుంచి మే 31 మధ్య గడువు తీరిపోయే ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కేపిటల్ గూడ్స్ (ఈపీసీజీ) అనుమతులు, ఇతరత్రా ముందస్తు అనుమతులకు సంబంధించి ఎక్స్‌పోర్ట్ ఆబ్లిగేషన్ (ఈఓ) సమయాన్ని ఆటోమేటిక్‌గా 2026 ఆగస్టు 31 వరకు పొడిగించాం. ఇందుకు ప్రత్యేకంగా దరఖాస్తును సమర్పించనక్కర్లేదు. రుసుమూ చెల్లించనవసరం లేద'ని డైరక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (డీజీఎఫ్‌టీ) తెలిపింది. ఈపీసీజీ పథకం కింద... దేశీయ సంస్థలు ఎటువంటి సుంకం లేకుండా యంత్ర సామగ్రిని దిగుమతి చేసుకునే వీలుంటుంది. అయితే అవి ఎగుమతులపరంగా కొన్ని లక్ష్యాలను పూర్తిచేయాల్సి ఉంటుంది.నౌకల ఛార్జీల్లో మార్పులు సహా పలు రుసుములను తగ్గించడం లేదా రద్దు చేయడం లాంటి వినతులను పరిశీలించాల్సిందిగా పోర్టులకు ప్రభుత్వం సూచించింది. పశ్చిమాసియా ప్రాంత ఉద్రిక్తతలతో ఏర్పడిన సమస్యల పరిష్కారానికి స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్ఓపీ)ను తీసుకొని రావాలని తెలిపింది. యూరోపియన్ ఫ్రీ ట్రేడ్ అసోసియేషన్ (ఈఎఫ్‌టీఏ), భారత్ మధ్య ఇటీవల అమల్లోకి వచ్చిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంతో ఏర్పడిన వ్యాపార అవకాశాలను అందిపుచ్చుకోవడంపై ఐస్‌ల్యాండ్ సంస్థలు దృష్టి సారించాయి. ఫిషరీస్, పర్యావరణహిత ఇంధనం, ఆవిష్కరణలు లాంటి రంగాల్లో భారత సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకోవడం, పెట్టుబడులు పెట్టడంపై అవి ఆసక్తిని కనబరుస్తున్నాయని ఐస్‌ల్యాండ్‌కు భారత రాయబారిగా ఉన్న ఆర్.రవీంద్ర తెలిపారు.

# సుందర్ పిచాయ్‌కు భారీ వేతన ప్యాకేజీ

## మూడేళ్లలో రూ. 6,350 కోట్లు!



*మార్కెట్ క్యాప్ 535 బిలియన్ డాలర్ల నుండి ఏకంగా 3.6 ట్రిలియన్ డాలర్లకు ఎగబాకింది. కీలక మైలురాయి: ఈ ఏడాది జనవరిలో సంస్థ మార్కెట్ విలువ ఏకంగా 4 ట్రిలియన్ డాలర్ల మార్కును తాకి టెక్ ప్రపంచంలో సరికొత్త చరిత్ర సృష్టించింది. సాధారణ ఉద్యోగి నుండి గూగుల్ బాస్ వరకు..*

**న్యూఢిల్లీ:,**

పనితీరు ఆధారిత లక్ష్యాలపైనే ఆదాయం.. ఆల్ఫాబెట్ కీలక నిర్ణయం ప్రపంచ టెక్ దిగ్గజం గూగుల్ (ఆల్ఫాబెట్) సీఈఓ సుందర్ పిచాయ్ వేతనాన్ని కంపెనీ భారీగా పెంచింది. అమెరికా సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ (SEC)కు ఆల్ఫాబెట్ సమర్పించిన తాజా నివేదిక ప్రకారం, వచ్చే మూడేళ్ల కాలానికి ఆయన గరిష్ఠంగా 692 మిలియన్ డాలర్లు (సుమారు రూ. 6,350 కోట్లు) అందుకునే అవకాశం ఉంది.ప్యాకేజీ ముఖ్యాంశాలు:వార్షిక మూల వేతనం: పిచాయ్ వార్షిక మూల వేతనాన్ని కంపెనీ 2 మిలియన్ డాలర్లుగా ఖరారు చేసింది.స్టాక్ ప్రోత్సాహకాలు: ప్యాకేజీలో అధిక భాగం స్టాక్ ఆధారిత ప్రోత్సాహకాలే ఉన్నాయి. వచ్చే మూడేళ్లకు రిస్ట్రిక్టెడ్ స్టాక్ కింద 84 మిలియన్ డాలర్లు లభిస్తాయి.పనితీరు ఆధారిత ఆదాయం: కంపెనీ నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేస్తే 126 మిలియన్ డాలర్లు, ఒకవేళ పోటీ సంస్థల కంటే ఆల్ఫాబెట్ మెరుగైన ఫలితాలు సాధిస్తే అది రెట్టింపు అంటే 252 మిలియన్ డాలర్ల వరకు పెరుగుతుంది.అదనపు బోనస్‌లు: ఆల్ఫాబెట్ అనుబంధ సంస్థలైన రెండు కీలక సాంకేతిక విభాగాల వృద్ధితో ముడిపడిన అదనపు స్టాక్ ప్రోత్సాహకాలను కూడా ఆయనకు అందించనున్నారు.లక్ష్యాలే ప్రాధాన్యం:

ఈ భారీ ప్యాకేజీ పూర్తిగా కంపెనీ పనితీరు మరియు వాటాదారుల ప్రతిఫలాలపై ఆధారపడి ఉంటుంది. కంపెనీ లాభాల్లో ఉండి, వ్యాపార వృద్ధి ఆశించిన స్థాయిలో ఉంటేనే పిచాయ్ ఈ పూర్తి స్థాయి ప్యాకేజీని పొందగలుగుతారు. గూగుల్ తన ఏఐ (AI) మరియు క్లౌడ్ విభాగాల్లో వేగంగా విస్తరిస్తున్న తరుణంలో ఈ నిర్ణయం తీసుకోవడం విశేషం.

# ఏఐ వైపు భారతీయ కంపెనీల అడుగులు



## 99 శాతం సంస్థల మొగ్గు!

హైదరాబాద్: ఆసియా పసిఫిక్ ప్రాంతంలో ఎంటర్‌ప్రైజ్ AI ప్రయోగాల నుండి అమలుదశకు వేగంగా మారుతోంది. వచ్చే 12 నెలల్లో 96 శాతం సంస్థలు AIలో పెట్టుబడులు పెంచాలని ప్రణాళికలు రూపొందిస్తున్నాయని లెనోవో CIO ప్లేబుక్ 2026 – ది రేస్ ఫర్ ఎంటర్‌ప్రైజ్ AI నాలుగో ఎడిషన్ వెల్లడించింది. ఈ నివేదికను లెనోవో, IDC నుండి పొందిన సమాచారంతో కమిషన్ చేసింది. సగటున సంస్థలు AIపై ఖర్చు 15 శాతం పెరుగుతుందని అంచనా వేస్తున్నాయి. ఇందులో జనరేటివ్ AI, ఏజెంటిక్ AI, పబ్లిక్ క్లౌడ్ AI సేవలు, ఆన్-ప్రైమ్ AI మౌలిక సదుపాయాలు, AI సెక్యూరిటీ టూల్స్ ఉన్నాయి.లెనోవో ISG ఆసియా పసిఫిక్ ప్రెసిడెంట్ సుమీర్ భాటియా ట్లాడుతూ,"ఏపీలో 96 శాతం సంస్థలు AI పెట్టుబడులను సగటున 15 శాతం పెంచాలని ప్రణాళిక చేస్తున్నాయి. ఇది AIకు సంబంధించిన నిర్ణయాలు ఇప్పుడు ఎంటర్‌ప్రైజ్ వ్యూహాల కేంద్రంలోకి వచ్చాయని సూచిస్తుంది. నిజమైన తేడా సంస్థలు AIని ఎంత ప్రభావవంతంగా సమగ్రపరుస్తాయన్న దానిపై ఆధారపడి ఉంటుంది. దీన్ని మౌలిక సదుపాయాలు, ఆపరేషన్స్, సెక్యూరిటీలో ఎంబెడ్ చేయడం ద్వారా కాలక్రమేణా విలువ పెరుగుతుంది" అని తెలిపారు.నోవో ఆసియా పసిఫిక్ సొల్యూషన్స్ అండ్ సర్వీసెస్ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్,జనరల్ మేనేజర్ ఫాన్ హో మాట్లాడుతూ, "ఏజెంటిక్ AI సంస్థల్లో ఇంటెలిజెన్స్‌ను ఎలా సమీకరించాలో ఒక పెద్ద మార్పును సూచిస్తుంది. సుమారు 60 శాతం సంస్థలు ఇప్పటికే ఏజెంటిక్ AIను పరిశీలిస్తున్నాయి. చాలా సంస్థలు దీన్ని విస్తరించేందుకు సమతుల్యమైన మార్గాన్ని ఎంచుకుంటున్నాయి. ఇది సంస్థలు తమ కోర్ వర్క్‌ఫ్లోలో పనిచేసే, భద్రత, గవర్నెన్స్ అవసరాలను తీర్చే, నిరంతర ఫలితాలను ఇచ్చే AIను కోరుకుంటున్నాయని చూపిస్తుంది"

అన్నారు.లెనోవో ఇండియా వైస్ ప్రెసిడెంట్, మేనేజింగ్ డైరెక్టర్ శైలేంద్ర కత్యాల్ మాట్లాడుతూ,"భారతదేశంలో AI ప్రయాణం ఒక 'బిల్డర్ మైండ్‌సెట్'ను ప్రతిబింబిస్తోంది. ప్రస్తుతం 59 శాతం సంస్థలు దీనిని చురుకుగా స్వీకరిస్తుండగా, ఈ రంగంలో బడ్జెట్లు అత్యంత వేగంగా పెరుగుతున్నాయి. సంస్థలు బాధ్యతాయుతంగా, పెద్ద స్థాయిలో AIను ఇండస్ట్రియలైజ్ చేయడానికి మౌలిక సదుపాయాలు, వర్క్‌ఫోర్స్ సిద్ధతకు ప్రాధాన్యత ఇస్తున్నాయి. ప్రతి డాలర్ పెట్టుబడికి సుమారు 3 డాలర్ల అంచనా రాబడితో, AI పైలట్ ప్రోగ్రామ్‌ల నుంచి కోర్ బిజినెస్ మౌలిక సదుపాయంగా మారుతోంది" అని చెప్పారు.ఆసియా పసిఫిక్ ప్రాంతంలో భారతదేశం ప్రత్యేకంగా నిలుస్తోంది. ఇక్కడ 99 శాతం సంస్థలు వచ్చే 12 నెలల్లో AI పెట్టుబడులు పెంచాలని ప్రణాళిక చేస్తున్నాయి. ఈ రంగంలో సంవత్సరానికొకసారి బడ్జెట్ వృద్ధి అత్యధికంగా 19 శాతం ఉంది. ఈ పెట్టుబడుల్లో AI మౌలిక సదుపాయాల అమలు, మద్దతు, నాన్-IT సిబ్బందితో సహా అంతర్గత AI శిక్షణ, జనరేటివ్ AI అభివృద్ధి మరియు అప్లికేషన్లకు ప్రాధాన్యం ఇవ్వబడుతోంది. తరువాత AI పరికరాలు మరియు AI భద్రత, నమ్మకం మరియు పారదర్శకత సాధనాలు వస్తాయి. ఇవి AIని ఎంటర్‌ప్రైజ్ సామర్థ్యం, స్థిరత్వం మరియు వృద్ధికి కీలక శక్తిగా చూపిస్తున్నాయి.AI ఎంటర్‌ప్రైజ్ వ్యూహాల్లో వేగంగా భాగమవుతున్న కొద్దీ, ఆదాయ వృద్ధిని పెంచడం, లాభదాయకతను మెరుగుపరచడం, వ్యాపారం, కస్టమర్ అనుభవాన్ని మెరుగుపరచడం ఆసియా పసిఫిక్ ప్రాంతంలోని CIOల కోసం టాప్ మూడు వ్యాపార ప్రాధాన్యతలుగా మారాయి.

# మీషోకు ఐటీ షాక్

## రూ. 1,500 కోట్లు చెల్లించాలని నోటీసులు!

**న్యూఢిల్లీ:**

ఆదాయ పన్ను శాఖ డిమాండ్‌పై న్యాయపోరాటానికి సిద్ధమైన ఈ-కామర్స్ దిగ్గజంప్రముఖ ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్ మీషోకు ఆదాయ పన్ను శాఖ నుండి భారీ నోటీసులు అందాయి. 2023-24 మదింపు సంవత్సరానికి సంబంధించి వడ్డీతో కలుపుకొని దాదాపు రూ. 1,500 కోట్లు పన్ను చెల్లించాలని ఐటీ శాఖ ఆదేశించింది.ఐటీ నోటీసు: నిబంధనల ప్రకారం పన్ను బకాయిలు ఉన్నాయంటూ ఆదాయ పన్ను శాఖ ఈ డిమాండ్ నోటీసును జారీ చేసింది.మీషో స్పందన: ఐటీ శాఖ వేసిన ఈ డిమాండ్లతో తాము ఏకీభవించడం లేదని మీషో స్పష్టం చేసింది. తమ వ్యాపార లావాదేవీలన్నీ పారదర్శకంగా, నిబంధనల మేరకే ఉన్నాయని వెల్లడించింది.న్యాయపోరాటం: ఈ నోటీసులను సవాలు చేస్తూ స్టాక్ ఎక్స్ఛేంజీలకు సమాచారం అందించింది. కంపెనీ ప్రయోజనాల కోసం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొంది.గతంలోనూ ఇదే పరిస్థితి:మీషోకు ఐటీ నోటీసులు రావడం ఇది మొదటిసారి కాదు.




గతంలో 2022-23 మదింపు సంవత్సరానికి సంబంధించి కూడా నోటీసులు వచ్చాయి. ఆ వ్యవహారం ప్రస్తుతం కర్ణాటక హైకోర్టులో పెండింగ్‌లో ఉంది. ఆ నోటీసులపై కోర్టు ఇప్పటికే మధ్యంతర స్టే విధించింది.ఆర్థిక పరిస్థితి:డిసెంబర్ త్రైమాసికానికి సంబంధించి మీషో ఆర్థిక ఫలితాలను గమనిస్తే:ఆదాయం: 32 శాతం వృద్ధి చెంది రూ. 3,517.6 కోట్లకు చేరింది.నష్టం: రూ. 491 కోట్ల నికర నష్టాన్ని నమోదు చేసింది (గతేడాది కంటే 12 శాతం పెరుగుదల).అయితే, ఈ ఐటీ నోటీసులు కంపెనీ రోజువారీ ఆర్థిక కార్యకలాపాలపై ఎటువంటి ప్రభావం చూపబోవని మీషో యాజమాన్యం ధీమా వ్యక్తం చేసింది.

# ఫార్మాకు రూ.5,000 కోట్ల నష్టం

## రవాణా, సరఫరా అడ్డంకులు ఫార్మెక్సిల్ అంచనా



న్యూఢిల్లీ: పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితుల్లో దేశీ ఫార్మా రంగం రూ.2,500 కోట్ల నుంచి రూ.5,000 కోట్ల వరకు నష్టపోయే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ యుద్ధంతో సరుకు రవాణా, సరఫరా వ్యవస్థల్లో ఏర్పడే ప్రతికూలతలు ఇందుకు దారితీయనున్నట్టు ఫార్మాస్యూటికల్స్ ఎగుమతుల ప్రోత్సాహక మండలి (ఫార్మెక్సిల్) పేర్కొంది. దేశ ఫార్మా ఎగుమతుల్లో గల్ఫ్ దేశాల (జీసీసీ) వాటా 5.58 శాతం ఉన్నట్టు తెలిపింది.2020–21లో పశ్చిమాసియాకు ఎగుమతులు 1,320 మిలియన్ డాలర్లుగా ఉంటే, 2024–25లో 1,749 మిలియన్ డాలర్లకు పెరిగినట్టు పేర్కొంది. అందుబాటు ధరలకే ఔషధాల కోసం యూఏఈ, సౌదీ అరేబియా, ఒమన్, కువైట్, యెమెన్ భారత్‌పై ఎక్కువగా ఆధారపడి ఉన్నట్టు తెలిపింది.

ఒక్కో షిప్‌మెంట్‌కు 4,000–8,000 డాలర్ల మేర సర్‌చార్జీతో భారత ఎగుమతులు, దిగుమతుల రవాణా చార్జీలు పెరిగిపోతాయని, భారత ఫార్మాస్యూటికల్ కంపెనీలపై భారం పడుతుందని ఫార్మెక్సిల్ పేర్కొంది. మార్బి సిరామిక్ పరిశ్రమపై పిడుగు గ్యాస్ సరఫరా నిలిచిపోవడంతో గుజరాత్‌లోని మార్బిలో 350 వరకు సిరామిక్ టైల్స్ తయారీ పరిశ్రమలు మూతపడే ప్రమాదం ఏర్పడింది. సహజవాయువు (ప్రొపేన్) కొరత ఇక్కడి పరిశ్రమను వేధిస్తోంది. మార్చి 15 నాటికి సరఫరా పునరుద్ధరించకపోతే మొత్తం పరిశ్రమ మూసివేసే ఆలోచనతో ఉన్నట్టు మార్బి సిరామిక్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు కేజీ కుందారియా తెలిపారు.

"మార్బిలో 750 వరకు పరిశ్రమలు ఉన్నాయి.

# వుదయం సినిమా



## సుందర్ దర్శకత్వంలో మొగుడు

విశాల్ హీరోగా , సుందర్. సి దర్శకత్వంలో 'మొగుడు' విశాల్, సుందర్. సి కాంబోలో ఇది వరకు వచ్చిన 'ఆంబళ', 'మద గద రాజా' చిత్రాలు బ్లాక్ బస్టర్‌గా నిలిచాయి. ఇక ఇప్పుడు హ్యాట్రిక్ కొట్టే క్రమంలో ఈ ఇద్దరూ కలిసి 'మొగుడు' అనే మూవీ చేస్తున్నారు. ఈ చిత్రంలో తమన్నా హీరోయిన్‌గా నటిస్తున్నారు. డా. ఎ.సి. షణ్ముఖం ఆశీస్సులతో అవని సినిమాస్ ప్రై.లి., బెంజ్ మీడియా ప్రై.లి. బ్యానర్లపై ఈ మూవీని అరుణ్ కుమార్, ఖుష్బూ సుందర్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో నవదీప్, సంపత్, అజయ్ ఘోష్, గరుడ రామ్, వీటీవీ గణేష్, యోగి బాబు ప్రధాన పాత్రల్ని పోషిస్తున్నారు.

'మొగుడు' సినిమాకి సంబంధించిన టైటిల్ ప్రోమోను ఇదివరకే రిలీజ్ చేసిన సంగతి తెలిసిందే. ఓ సాధారణ మొగుడిలా ఇంట్లో అన్ని పనులు చేస్తూనే.. అండర్ కవర్ పోలీస్‌లా రౌడీలను చితక్కొట్టేశాడు విశాల్. అన్ని రకాల అంశాల్ని జోడించిన ఈ మూవీని ఫుల్ మాస్ కమర్షియల్ యాంగిల్‌లో సుందర్. సి ఈ మూవీని తెరకెక్కిస్తున్నట్టుగా టైటిల్ ప్రోమోతో చెప్పకనే చెప్పేశారు. ఇక సుందర్. సి ఇప్పటి వరకు తీసిన 40కి పైగా చిత్రాలకు మాస్ ఆడియెన్స్‌లో ఉన్న క్రేజ్ గురించి అందరికీ తెలిసిందే. ఈ 'మొగుడు' మూవీని కూడా వాటికి ఏ మాత్రం తగ్గకుండా ఉండేట్టు ప్లాన్ చేసుకుంటున్నారు.

## రివ్యూ కమిటీకి జన నాయగన్



కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ నటించిన జన నాయగన్ సినిమా కోసం ఆయన ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. దర్శకుడు హెచ్.వినోద్ తెరకెక్కించిన ఈ చిత్రం సెన్సార్ వివాదంలో చిక్కుకుంది. ఈ ఏడాది సంక్రాంతికి విడుదల కావాల్సిన సినిమా వాయిదా పడుతూనే వస్తుంది. మద్రాసు హైకోర్టుతో పాటు సుప్రీంకోర్టు, సింగిల్ బెంచ్, డివిజన్ బెంచ్ అంటూ ఈ కేసు తిరుగుతూనే ఉంది. ఫైనల్‌గా కోర్టు ఆదేశాల మేరకు చిత్ర యూనిట్ 'జన నాయగన్'ను సెన్సార్ బోర్డు రివ్యూ కమిటీకి పంపింది. నేడు మార్చి 8న మధ్యాహ్నం తర్వాత ఈ చిత్రాన్ని ఈ కమిటీ మరోసారి చూడనుంది.

జన నాయగన్ సినిమా చూసిన తర్వాత రివ్యూ కమిటీ ఏమైనా అభ్యంతరాలు వ్యక్తం చేస్తే.. ఆ సీన్స్‌ను కట్ చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాతనే సెన్సార్ సర్టిఫికేట్ జారీ చేస్తారు. దీంతో జన నాయగన్ విడుదలకు లైన్ క్లియర్ అవుతుంది. అన్నీ అనకున్నట్లు జరిగితే ఉగాది కానుకగా మార్చి 19న ఈ చిత్రాన్ని విడుదల చేసే ఛాన్స్ ఎక్కువగా కనిపిస్తుంది. రంజాన్ కూడా కలిసి రావడంతో ఈ సెలవులు జన నాయగన్ కలెక్షన్స్‌కు బాగా ఉపయోగపడే అవకాశం ఉంది.



## నెగిటివిటీ నన్ను మరింత మెరుగుపరిచింది

కోలీవుడ్ యంగ్ హీరోయిన్ ప్రియాంక మోహన్ గత కొంత కాలంగా సోషల్ మీడియాలో తనపై జరుగుతున్న నెగిటివ్ ప్రచారంపై ఎట్టకేలకు నోరు విప్పారు. తనను టార్గెట్ చేస్తూ జరిగిన ఈ విద్వేషపూరిత ప్రచారం వెనుక ఉన్న అసలు కారణాలను ఆమె తనదైన శైలిలో బయటపెట్టారు. సినీ ఇండస్ట్రీలో వినిపిస్తున్న సమాచారం ప్రకారం.. సౌత్ ఇండియాలోని పలువురు స్టార్ హీరోహీరోయిన్లను డీల్ చేసే ఒక ప్రముఖ సెలబ్రిటీ మేనేజ్‌మెంట్ సంస్థ నుండి ప్రియాంక బయటకు రావడమే ఈ వివాదానికి కారణం అని టాక్. ఆ సంస్థతో ఆమె తెగదెంపులు చేసుకున్న వెంటనే, సోషల్ మీడియాలో ఆమెపై అకస్మాత్తుగా విమర్శలు, నెగిటివ్ పోస్ట్‌లు వెల్లువెత్తాయని తెలుస్తోంది. ఇదంతా ఎవరో కావాలని ప్లాన్ చేసి చేయిస్తున్న 'టార్గెటెడ్ క్యాంపెయిన్' అని అప్పట్లోనే ఆమె అభిమానులు అనుమానం వ్యక్తం చేశారు.

## లేచింది మహిళా లోకం ట్రైలర్ డేట్ ఫిక్స్!



టాలీవుడ్‌లో విలక్షణ నటనకు కేరాఫ్ అడ్రస్ మోహన్ బాబు తనయ, మల్టీ టాలెంటెడ్ మంచు లక్ష్మి ప్రధాన పాత్రలో నటిస్తున్న సరికొత్త చిత్రం 'లేచింది మహిళా లోకం'. పేరుకు తగ్గట్టుగానే ఈ సినిమాలో టాలీవుడ్‌లోని క్రేజీ లేడీ గ్యాంగ్ అంతా ఒక్కటై సత్తా చాటేందుకు సిద్ధమైంది. అనన్య నాగళ్ల , హరి తేజ, శ్రద్ధా దాస్, హేమ సోషల్ మీడియా సెన్సేషన్ సుప్రిత వంటి పవర్‌ఫుల్ యాక్టర్స్ ఈ మూవీలో భాగం కావడంతో సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ చిత్ర బృందం ప్రేక్షకులకు అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చింది. ఈ సినిమాకి సంబంధించిన అఫీషియల్ ట్రైలర్ విడుదల తేదీని అనౌన్స్ చేస్తూ ఒక స్పెషల్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు.

మార్చి 9న ఉదయం 11:07 గంటలకు ఈ ట్రైలర్‌ను విడుదల చేయబోతున్నట్లు తెలిపారు. ఈ పోస్టర్ చూస్తుంటే, సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, వారు తిరగబడితే ఎలా ఉంటుందనే ఇంట్రెస్టింగ్ పాయింట్‌తో దర్శకుడు అర్జున్ ఈ సినిమాను తెరకెక్కించినట్లు అర్థమవుతోంది. హిమ రాజశేఖర్, సీతమహి, నిరోషి నవీన్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రతిభావంతులైన నటీమణులు అందరూ కలిసి ఒకే స్క్రీన్‌పై కనిపిస్తుండటంతో, ఇది ఒక కంప్లీట్ ఉమెన్ ఎంపవర్‌మెంట్ యాక్షన్ డ్రామాగా ఉండబోతోందని నెటిజన్లు. ముఖ్యంగా మంచు లక్ష్మి మార్క్ పవర్‌ఫుల్ డైలాగ్స్ ఈ సినిమాకు హైలైట్ కానున్నాయని టాక్.



## రాకాస నుంచి రపప్పా.. రపప్పా

'కమిటీ కుర్రోళ్లు' చిత్రంతో ప్రముఖ నటి, నిర్మాత నిహారిక కొణిదెల ఎన్నో అవార్డుల్ని, రివార్డుల్ని అందుకున్నారు. అలాంటి ఓ అద్భుతమైన సినిమా తరువాత జీ స్టూడియోస్ సమర్పణలో నిహారిక తన పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై నిర్మాతగా ఉమేష్ కుమార్ బన్సాల్‌తో కలిసి 'రాకాస' మూవీని నిర్మించారు. మానస శర్మ తెరకెక్కించిన ఈ చిత్రంలో సంగీత్ శోభన్, నయన్ సారిక జంటగా నటించారు. ఈ సినిమాను ఏప్రిల్ 3న రిలీజ్ చేయబోతోన్నారు. ఈ క్రమంలో రిలీజ్ చేసిన 'రాకాస' గ్లింప్స్, టీజర్ అందరినీ ఆకట్టుకున్నాయి. ఇంత వరకు చేసిన ప్రమోషనల్ కార్యక్రమాలు ఆడియెన్స్‌ని ఆకట్టుకున్నాయి. ఇక ఈ టీం మ్యూజికల్ ప్రమోషన్స్‌ని స్టార్ట్ చేసింది. 'రపప్పా.. రపప్పా' అంటూ సాగే ఈ పాట ఎంతో చక్కగా ఉంది. హీరోయిన్ పట్ల హీరోకి ఉన్న ప్రేమ, తనకి బదులుగా వేరే వాడ్ని పెళ్లి చేసుకుంటోన్న తరుణంలో హీరోయిన్ గురించి హీరో చెప్పడం, తన బాధను వివరించడం ఈ పాటలో కనిపిస్తోంది. ఆ బాధని కూడా ట్రెండీ పదాలతో, చాలా ఫన్నీగా చెప్పే ప్రయత్నం చేశారు. అనుదీప్ దేవ్ అందించిన బాణీ, రఘురాం సాహిత్యం, రామ్ మిర్యాల గాత్రం ఈ పాటను మరింత స్పెషల్‌గా మార్చేశాయి. ప్రస్తుతం ఈ పాట మ్యూజికల్ లవర్స్‌ని ఆకట్టుకునేలా ఉన్నాయి. ఈ చిత్రానికి రాజు ఎదురోలు సినిమాటోగ్రఫర్‌గా, ఎడిటర్‌గా అన్వర్ అలీ పని చేశారు. ఈ మూవీ ఆడియో హక్కుల్ని సరిగమ సంస్థ సొంతం చేసుకుంది. ఈ సినిమాని ఓవర్సీస్‌లో అథర్వణ భద్రకాళి పిక్చర్స్, కెనడాలో ప్రత్యంగిరా సినిమాస్ భారీ ఎత్తున రిలీజ్ చేయబోతోన్నారు.

## మైరా ఎస్థటిక్ క్లినిక్ ను ప్రారంభించిన పాయల్ రాజ్ పుత్ !



కర్నూలు లో హీరోయిన్ పాయల్ రాజ్ పుత్ సందడి చేశారు. కర్నూలు నగరంలో నూతనంగా ఏర్పాటు చేసిన మైరా ఎస్థటిక్ సెంటర్ ను పాయల్ రాజ్ పుత్ ప్రారంభించారు. ఆదునాతనమైన ఏఐ బేస్డ్ ఇస్తాటెక్ కేంద్రాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందని రాజ్ పుత్ తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున కర్నూలు కు రావడం ఎంతో సంతోషంగా ఉందని ఇక్కడి ప్రజలు తనకు ఘనస్వాగతం ఇచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఎంఏసి చైర్ పర్సన్ అండ్ ఫౌండర్ శ్రీవల్లి కొర్రపాటి మాట్లాడుతూ... ''ఏ ఐ టెక్నాలజీ ద్వారా మైరా ఎస్తేటిక్ క్లినిక్ ను కర్నూల్ లో ప్రారంభించడం సంతోషంగా ఉంది, అందరికి అందుబాటు ధరల్లో మేము స్కిన్ మరియు హెయిర్ సమస్యలకు పరిస్కారం చూపిస్తామని, మా సర్వీసులను అందరూ ఉపయోగించుకోవాలని అన్నారు



## ప్రియురాలితో ఎంగేజ్‌మెంట్

తెలుగు యంగ్ హీరో బెల్లంకొండ శ్రీనివాస్ నిశ్చితార్థం చేసుకున్నాడు. గత కొన్నేళ్లుగా ప్రేమలో ఉన్న కావ్యరెడ్డితో కొత్త జీవితం ప్రారంభించేందుకు సిద్ధమయ్యాడు. ఆదివారం ఉదయం హైదరాబాద్‌లో ఈ శుభకార్యం జరగ్గా.. టాలీవుడ్ హీరోయిన్ సంయుక్త, దర్శకుడు బోయపాటి శీను తదితరులు ఈ వేడుకకు హాజరయ్యారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## గద్దర్ అవార్డులో సత్తా చాటిన దండోరా



తెలంగాణ ప్రభుత్వం ఏటా ఇస్తున్న ప్రతిష్టాత్మక గద్దర్ అవార్డుల్ని తాజాగా ప్రకటించింది. 2025 సంవత్సరానికి గానూ తెలంగాణ ప్రభుత్వం అత్యుత్తమ చిత్రాల్ని, ఉత్తమ ప్రదర్శనలు ఇచ్చిన నటీనటులకు, సాంకేతిక నిపుణలకు అవార్డుల్ని ప్రకటించింది. ఈ క్రమంలో శివాజీ ప్రధాన పాత్రలో తెరకెక్కించిన 'దండోరా'కి అవార్డు వచ్చింది. సెకండ్ బెస్ట్ ఫీచర్ ఫిల్మ్‌గా 'దండోరా' చిత్రాన్ని ప్రభుత్వం ఎంపిక చేసింది. వైవిధ్యమైన చిత్రాలను నిర్మించి లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత రవీంద్ర బెనర్జీ ముప్పానేని మంచి పేరు సంపాదిచుకున్న సంగతి తెలిసిందే. ఆయన నిర్మాణంలో రూపొందించిన 'దండోరా' చిత్రానికి తాజాగా గద్దర్ అవార్డులు వచ్చాయి. ఈ చిత్రంలో శివాజీ, నవదీప్, నందు, రవికృష్ణ, మనికా చిక్కాల, మౌనికా రెడ్డి, బిందు మాధవి, రాధ్య, అదితి భావరాజు తదితరులు పోషించిన పాత్రలకు మంచి స్పందన వచ్చిన సంగతి తెలిసిందే. ఈ సినిమాకు మురళీకాంత్ రాసుకున్న కథ, చెప్పిన సందేశం ఆడియెన్స్‌ని కదిలించింది. ఇక ఇప్పుడు ప్రభుత్వం ఈ చిత్రానికి పలు కాటగిరీల్లో గద్దర్ అవార్డుల్ని ప్రకటించింది.



## జీవితానికి అది చాలు

సెలబ్రిటీలు జనాల అభిమానాన్ని, కోపాన్ని అస్సలు తట్టుకోలేరు. వారి ప్రేమాభిమానాలు చూసి ఆనందభాష్పాలు రాలుస్తారు. కోపంతో దారుణంగా విమర్శించినప్పుడు ఎందుకిలా చేస్తున్నారని బాధతో కన్నీళ్లు పెట్టుకుంటారు. నటి, తెలుగు బిగ్‌బాస్ 9వ సీజన్ రన్నరప్ తనూజ పుట్టస్వామి కూడా ఇప్పుడు సంతోషంతో ఏడ్చేసింది.

**నేనెంత అదృష్టవంతురాలినో..**

ఆ విషయాన్ని తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో రాసుకొచ్చింది. తనను ఎంతగానో ఇష్టపడే ఓ మహిళా అభిమాని తనకోసం డైరీ రాసిందని, దాన్ని చదువుతున్నానని పేర్కొంది. నేనెంత అదృష్టవంతురాలినో కదా.. నాకు పుస్తకాలు చదవడమంటే ఇష్టం. ఈసారి ఎంతో ప్రత్యేకమైన పుస్తకాన్ని చదువుతున్నాను. నా యోగక్షేమాలు కోరుకునే వ్యక్తి నాకోసం స్పెషల్‌గా రాసిన డైరీ చదువుతున్నాను. నాకు మాటలు రావడం లేదు.

**నన్ను అర్థం చేసుకున్నారు**

నమ్ముతారో, లేదో.. ఇది చదువుతూ ఉంటే కన్నీళ్లు ఆగడం లేదు. మనల్ని లోతుగా అర్థం చేసుకునేది మన కుటుంబసభ్యులు మాత్రమే.. కానీ, నా విషయంలో.. ఎంతోమంది జనం నన్ను అర్థం చేసుకున్నారు, అక్కున చేర్చుకున్నారు.. నా మంచి కోసం ప్రార్థిస్తున్నారు. నా జీవితానికి ఇది చాలు అని తనూజ ఆనందం వ్యక్తం చేసింది. తనకోసం డైరీ రాసిన వందన అనే అమ్మాయికి ఐ లవ్యూ చెప్పింది.

## 13న ఓటీటీలోకి ఫంకీ



ఓటీటీ వేదికగా వినోదం పంచేందుకు 'ఫంకీ' సినిమా సిద్ధమైంది. ఈ నెల 13 నుంచి 'నెట్‌ఫ్లిక్స్' లో స్ట్రీమింగ్ కానుంది. ఈ వినోదాత్మక చిత్రం ఫిబ్రవరిలో థియేటర్లలో విడుదలైన సంగతి తెలిసిందే. విశ్వక్‌సేన్ హీరోగా దర్శకుడు అనుదీప్ కేవీ తెరకెక్కించారు. కయాదు లోహర్ హీరోయిన్. ఈ సినిమాలో నటించిన నరేశ్, వీటీవీ గణేశ్ తదితరులు సైతం నవ్వులు పూయించారు. పలువురు నిర్మాతలు, దర్శకులు అతిథి పాత్రల్లో సందడి చేశారు.

ఈ సినిమా కథేంటంటే?: కోమల్ (విశ్వక్‌సేన్) ఓ కొత్త దర్శకుడు. 'మంచి ప్రొడక్షన్స్' అనే నిర్మాణ సంస్థలో అవకాశం అందుకుని రూ.4 కోట్లలో పూర్తి చేస్తానని చెప్పి 'ఫంకీ' అనే సినిమాని మొదలు పెడతాడు. ఆ బడ్జెట్ కాస్తా రూ.40 కోట్లకు చేరినా సినిమా పూర్తి కాదు. దాంతో 'మంచి' నిర్మాత (నరేశ్) ఒత్తిడికి గురై ఆస్పత్రిలో చేరాల్సి వస్తుంది. అది తెలుసుకున్న నిర్మాత కుమార్తె చిత్ర (కయాదు లోహర్) సినిమా బాధ్యతల్ని తీసుకుంటుంది. బడ్జెట్ పెరగకుండా దర్శకుడితో మూవీ చేయిస్తానని రంగంలోకి దిగుతుంది. మరి అనుకున్న బడ్జెట్‌లోనే కోమల్‌తో సినిమాని పూర్తి చేయించిందా?అది పూర్తయ్యేలోపు ఆ ఇద్దరి మధ్య ఏం జరిగింది? తదితర అంశాలతో ఈ సినిమా రూపొందింది.

Printed, Published & Owned by Sirikonda Maria, Ashish Publications H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-3-95,Padmashali Street, Karimnagar-505001 Telangana. Editor : Sirikonda Maria, RNI No. TELTEL/2013/65079, E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.